ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
13-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 313, పేజీలు : 10+4 వెల : 6.50


శబరిమలకు పోటెత్తిన భక్తులు 5లో

రూ. 2వేల కరెన్సీ నోట్లు దశలవారీగా రద్దు చేయాలి



## చంద్రబాబు పేరు చెప్తే గుర్తొచ్చే పథకం ఉందా?

### అవసాన దశలో టిడిపి : మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, డిసెంబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు నాయుడు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఏ ఒక్కటైనా చేశారా అని రాష్ట్ర మంత్రి, రీజనల్ కోఆర్టినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని సోమవారం నగరంలోని విద్యుత్ కళాభారతిలో నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. కార్య ≫2

# 'హోదా' లేదు..



### పోలవరం గడువులోగా పూర్తి కాదు..
### పార్లమెంటులో స్పష్టంచేసిన కేంద్రం
### పన్నుల వాటా 42 శాతానికి పెంచినట్లు వెల్లడించిన కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అందని ద్రాక్షగానే మిగిలింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని మరో పర్యాయం పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం ప్రత్యేక హోదా అంశం ఉనికిలోనే లేదని స్పష్టం చేసింది. రాజ్యసభలో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

పోలవరం ప్రాజెక్టును గడువులోపుగా పూర్తి కావడం కష్టమేనని కుడా కేంద్రం వెల్లడించింది. వివిధ కారణాలు, ప్రత్యేక పరిస్థితులు రీత్యా గతంలో జాతీయ అభివృద్ధి మండలి కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించింది. జనరల్ కేటగిరి రాష్ట్రాలు, ప్రత్యేక హోదా రాష్ట్రాల మధ్య పన్నుల పంపిణీకి సంబంధించి 14వ ఆర్థిక సంఘం ఎలాంటి వ్యత్యాసం చూపలేదు. ప్రణాళిక, ప్రణాళికేతర కింద రాష్ట్రాల అవసరాల మేరకు నిధులు బదలాయించేందుకు 14వ ఆర్థిక సంఘం అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్రమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ తన లిఖిత పూర్వక సమాధానంలో వివరించారు. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే 2015-20 మధ్య రాష్ట్రాలకు పంచే పన్నుల వాటాను 32శాతం నుంచి 42శాతానికి కేంద్రం పెంచింది. దీనికి కొనసాగింపుగా 15వ ఆర్థిక సంఘం కుడా 41శాతం పన్నుల వాటాగా సిఫార్సు చేసింది. నిధుల పంపిణీ ద్వారా వీలైనంత మేరకు ప్రతి రాష్ట్రానికి వనరులు అందించేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందన్నారు. నిధుల పంపిణీ తరువాత కుడా వనరుల లోటు ఉండే రాష్ట్రాలకు, రెవెన్యూలోటు పూడ్చేందుకు గ్రాంట్స్ అందిస్తోందని తన లిఖిత పూర్వక జవాబులో రావు ఇంద్రజిత్ సింగ్ వివరించారు.

నిర్ణీత గడువులోపుగా పోలవరం పూర్తి కావడం కష్టమేనని పిల్లి సుభాష్ చంద్రబోస్ అడిగిన మరో ప్రశ్నకు బదులుగా కేంద్ర జల్‌శక్తిశాఖ సహాయమంత్రి బిశ్వేశ్వర్‌టుడు సమాధానం ఇచ్చారు. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2024 మార్చి నాటికి ప్రాజెక్ట్ పూర్తి కావాల్సి వుందన్నారు. వివిధ కారణాల దృష్ట్యా ఈ గడువులో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయడం కష్టమని తెలిపారు.

# రూ. 29,985 కోట్లతో భారీ ప్రాజెక్టులు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చర్యలు: సీఎం జగన్
### కడప స్టీల్ ప్లాంట్‌కు రూ. 8,800 కోట్లు
### 6,300 కోట్ల పెట్టుబడితో అదాని గ్రీన్ ఎనర్జీ ప్లాంట్
### ఎర్రవరం, సోమశిల వద్ద రూ. 8,855 కోట్ల పెట్టుబడితో హైడ్రో స్టోరేజీ ప్లాంటు



**విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్త ప్రతినిధి:** కడపలో రూ.29,985 కోట్లు స్టీల్ నిర్మాణంతో సహా రాష్ట్రంలో పలు భారీసంస్థల నిర్మాణం చేపట్టనున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దీంతో రాయలసీమ ముఖచిత్రం మారుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయన్నారు. తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సిఎం జగన్ అధ్యక్షతన సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రూ.8,800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేసిన ప్రతిపాదనకు, అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో తొలుత సిఎం జగన్ మాట్లాడుతూ మొత్తంగా రాష్ట్రంలో రూ.23,985 కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు చేసారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ముందుకు నడిపించేందుకు అత్యంత ఆసక్తిని పలు రాష్ట్రాలకు చెందిన సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. సమావేశంలో కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది. రెండు విడుతల్లో మొత్తంగా రూ.8.800కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది.

మొదటి విడుతలో రూ.3,300కోట్లు పెట్టుబడిని ఈ ప్లాంట్‌కు పెడతారు. మొదటి దశలో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, రెండో విడుతలో ఏడాదికి రెండు మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, మొత్తంగా ఏడాదికి మూడు మిలియన్ టన్నులు ఉత్పత్తులు జరుగుతాయి. ఈ ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని సమావేశంలో సీఎం జగన్ తెలిపారు. ఈ పనులను ప్రారంభించి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. వెనుకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేప్రక్రియలో ఇదొక గొప్పప్రయత్నం అన్నారు. ప్రత్యక్షంగా. పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. జెఎస్‌డబ్ల్యూ ≫2

# తుఫాన్ బాధితులకు చేయూత

### రంగుమారిన, తడిసిన ధాన్యమైనా కొనుగోలు చేయండి
### పంటలు దెబ్బతిన్న చోట మళ్లీ పంటలు వేసుకోవడానికి 80శాతం రాయితీపై విత్తనాలు అందించాలి: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** వరద సహాయక చర్యల్లో రైతులు నిరాశకు గురి కాకూడదని, రంగుమారిన ధాన్యమైన, తడిసిన ధాన్యమైనా కొనుగోలు చేయలేదన్న మాట రాకూడదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. తుఫాను బాధితులను ఆదుకునే విషయంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు అత్యంత మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. బాధితుల విషయంలో అసహనం, అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేసారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని ప్రజల నమ్మకం అన్నారు. అందుకు తగ్గట్లుగా ఈ విపత్కర పరిస్థితుల్లో వారికి అండగా ఉండాలనా న్నరు. భయంకరమైన తుఫాను బీభత్సాన్ని చవిచూసిన వారికి ప్రభుత్వం తక్షణం సహాయం అందించాలన్నారు. వారి పట్ల అత్యంత సానుకూలత్తో అధికారులు వ్యవహరించాలన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు ఎంత సమన్వయంతో, ఉదారత్తో వ్యవహరిస్తే ప్రజల్లో అంత చిరస్థాయిలో గుర్తుంటారన్నారు. ఆయా గ్రామాల్లో, పట్టణాలో దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఎక్కడా రాకపోకలకు ఇబ్బంది ఉండకూడదన్నారు.

తుఫాను, భారీ వర్షాలపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో తుఫాను, భారీ వర్షాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అనేక కీలకాదేశాలు జారీ చేస్తూ పంట నష్ట పరిహారం, ఆస్తి నష్టం అంచనాలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలన్నారు. పంటల నష్టపరిహారానికి ఎన్యూమరేషన్ నిర్వహించే విషయంలో అధికారుల నిర్ణయాలు రైతులను నిరాశ, నిస్పృహాలకు గురిచేయవద్దన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో తక్కువ ధర ఇస్తున్నారనే మాట రాకూడదన్నారు. ఒక వేళ రైతులు తాము బయట అమ్ముకుంటున్నామన్నా సరే, వారికి రావాల్సి న రేటు ధాన్యానికివ్వాలన్నారు. ఆ రేటు వచ్చేలా చూడాల్సి న బాధ్యత కుడా అధికారులదేనన్నారు. తుఫాను, దాని ప్రభావం వల్ల వర్షాలు కురిసిన జిల్లాల్లో కలెక్టర్లు అందరు దీని కోసం చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు దెబ్బతిన్న చోట మళ్లీ పంటలు వేసుకోవడానికి 80శాతం రాయితీపై విత్తనాలు అందించాలన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు ఇవి అందించాలన్నారు. వారికి అంచనా వేసి పంటనష్టాన్ని చెల్లించాలన్నారు. ఎక్కడైనా ఇళ్లు ముంపుకు గురైతే, ఆ కుటుంబానికి రూ. రెండువేలతో పాటు, రేషన్ అందించాలన్నారు. ఇంట్లోకి నీళ్లు వచ్చినా సరే, ప్రభుత్వం పట్టించుకోలేదనే మాట రాకూడదన్నారు. నీళ్లు ఇంటిలోకి వచ్చి ఉంటే, కచ్చితంగా వారికి సహాయాన్ని అందించాల్సి ందేనన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్లు అంతా దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

పట్టణాలు, పల్లెలతో సంబంధం లేకుండా ఈ సహాయాన్ని బాధితులందరికి అందించాలన్నారు. గోడ కూలి ఒకరు మరణించారన్న ఘటన జరిగినట్లు సమాచారం వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని అందుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వారికి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. వారం రోజుల లోపుగా ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా సహాయం అందాలన్నారు. వ్యవసాయం, మార్కెటింగ్ శాఖా మంత్రి కాకాని గోవర్దన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్‌జవహార్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమీషనర్ వై. శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ (ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి,సాయి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కెసిఆర్ అడిగితే బిఆర్ఎస్‌పై ఆలోచిస్తాం

### ఎన్నికల్లో ఒంటరి పోటీయే
### ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ రాజకీయ పార్టీలతో వైకాంగ్రెస్‌పార్టీ పొత్తు పెట్టుకోదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెల్చిచెప్పారు. భారతీయ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ అని, ఆ పార్టీకి ఎక్కడ నుంచైనా పోటీ చేసే హక్కు ఉంటుందన్నారు. ఎపిలో ఆ పార్టీ పోటీ చేస్తే తమకు ఎలాంటి నష్టం లేదన్నారు. ఎన్ని పార్టీలు వచ్చినా రాష్ట్రంలో తమ పార్టీ గతంలో కన్నా అత్యధిక సీట్లుతో అధికారంలోకి వస్తోందన్నారు. పార్ల ≫2

## పవన్‌కల్యాణ్ 'వారాహి'కి లైన్ క్లియర్

### వాహన వివాదంపై స్పందించిన మంత్రి పువ్వాడ
### తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్న మంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచార వాహనం వారాహి వివాదంపై తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పందించారు. డిసెంబర్ 9వ తేదీన హైదరాబాద్‌లోని టోలిచౌకిలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారాహి వాహనానికి టీఎస్ 13 ఈఎక్స్ 8384 నంబర్ కేటాయించినట్లు మంత్రి తెలిపారు. వారాహి వాహనానికి రవాణాశాఖకు సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. వారం రోజుల క్రితమే వారాహి వాహనం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకునేందుకు తెలిపారు.

వాహనం బాడీకి సంబంధించిన సర్టిఫికెట్‌ను పరిశీలించామని పేర్కొన్నారు. అలాగే వారాహి వాహనం రంగు ఎమరాల్డ్ గ్రీన్‌గా నిర్ధారించామని, ఈ మేరకు వాహనం ఆర్‌సీ మీద దీని వివరాలు ముద్రించినట్లు మంత్రి పువ్వాడ ప్రకటించారు. వాహనానికి వాహనాల రంగులకు ≫2

## 'బ్రేక్' మార్పుతో మెరుగైన సాధారణ దర్శనం

### టిటిడిలో తాజా సంస్కరణలు



**తిరుమల, డిసెంబరు 12 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు ఉదయం వేళ సకాలంలో, సంతృప్తికరంగా దర్శించుకుంటున్న వాళ్లు పరవశం చెందుతున్నారు. ఉదయం వేళ 5.15గంటల నుంచి 8.30 గంటల వరకు గతంలో అమలయ్యే విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ఏకంగా ఉదయం 8గంటలకు మార్పు చేయడంతో ఆ సమయంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రంతా వేచిఉండే సామాన్యభక్తులు 15వేలమంది వరకు సకాలంలో ఇష్టదైవాన్ని దర్శించుకునే భాగ్యం కలిగింది. పేద ధనిక తేడా లేకుండా ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి లక్షమంది వరకు భక్తులు శ్రీనివాసుడి దివ్యమంగళరూపాన్ని మళ్లీ మళ్లీ దర్శించుకోవాలని సుముఖత వ్యక్తం చేస్తుంటారు. అలాంటిది సామాన్యభక్తుల సాధారణ సర్వదర్శనంలో మార్పుచేయడంతో ఉదయం వేళ ఏడుకొండలవాడిని దర్శించుకున్న భక్తులు ఆనందం చెందుతున్నారు. ఈవిధానం పట్ల సామాన్య భక్తులేగాక ప్రముఖులు, విఐపిలు, ప్రజాప్రతినిధులు కూడా టిటిడినిర్ణయంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే తిరుమలకు పెద్ద సంఖ్యలో వస్తున్న సామాన్యభక్తులే విఐపిలని పలువురు రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు, టిటిడి పాలకమండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. గతంలో సామాన్యభక్తులు రాత్రివేళ సూమారు పదిగంటలపైగానే క్యూకాంప్లెక్స్‌లో నిరీక్షించేవారు. అయితే తాజాగా గత పదిరోజులుగా తిరుమలలో టిటిడి అమలు చేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు మాత్రం అందరికీ ఆనందం కలిగిస్తోంది. గతంలో పలు రకాలుగా అమలైన విఐపి బ్రేక్ దర్శనాలను కూడా ప్రస్తుత పాలకమండలి, టిటిడి అధికారులు రద్దుచేశారు. అందరికీ ఒకే దర్శనం పేరుతో కులశేఖరపడి వరకు అనుమతించి గోవిందుడిని సంతృప్తికరంగా దర్శించుకునే భాగ్యం కల్పించింది. ఇప్పుడు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుచేయడం టిటిడి చరిత్రలో రికార్డే. పెరుగుతున్న సామాన్య భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుమలలో ≫2



రెండు జాతీయ స్థాయి అవార్డులను వారణాసియూనివర్సల్ హెల్త్ కవరేజీ డే వేడుకల్లో అందుకుంటున్న విడదల రజని

## వైద్యంలో రెండు అవార్డులు

### రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు జాతీయ గుర్తింపు
### వైద్య, ఆరోగ్య మంత్రి విడదల రజని

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగం అద్భుత ప్రగతి సాధించిందని ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గ దర్శకం, సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. వర్తమానంలోను, భవిష్యత్‌లోను సాధ్యం కాదనేలా వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆయన ఉన్నతలక్ష్యాలు పేదలకు ఎంతో మేలుచేస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కవరేజీ డే వేడుకలను వారణాసిలో నిర్వహిస్తుంది. ఈ వేడుకల్లో వైద్య రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు ప్రతిష్టాత్మక అవార్డుల్లో రెండు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయి. టెలీ కన్సల్టేషన్, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అంశాల్లో ఏపీకి అవార్డులు దక్కాయి. కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చేతుల మీదుగా టెలీ కన్సల్టేషన్ విభాగంలో వచ్చిన పురస్కారాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అందుకున్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల అంశానికి వచ్చిన మరో అవార్డును ఏపీ ప్రభుత్వం ఆదివారం అందుకోనుంది. కేంద్ర, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, పలు రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు అంశాల్లో రాష్ట్రాలకు కేంద్రం అవార్డులు ప్రకటించగా రెండింటిని ఎపి సాధించింది. వేడుకల్లో భాగంగా ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్టక్చర్ మిషన్-15వ ఆర్థిక సంఘ నిధులు అంశంపై జరిగిన మంత్రుల చర్చా గోష్టిలో విడదల రజిని ప్రసంగించారు ,ఏపీలో వైద్య, ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం మూడు విభాగాల్లో అవార్డులను రెండింటిని ఎపి సాధించడం సిఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఎపి ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఎంతో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణం, కేన్సర్, కిడ్నీ వ్యాధికి చికిత్స అందించే విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవచూపాలని ఆకాంక్షించారు. ముఖ్య ≫2



దెబ్బతిన్న పంటచేలు పరిశీలిస్తున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ

## తుఫాన్ బాధితులను తక్షణమే ఆదుకోండి

### పిసిసి చీఫ్ రుద్రరాజు

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** మాండోస్ తుఫాను రైతులకు తీరని విషాదం మిగిల్చిందని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో వానకు తడిసిన ధాన్యం. దెబ్బతిన్న పత్తి, మిర్చి చేలు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. రైతులను పరామర్శించారు. వారి ఆవేదన చూసి గిడుగు చలించారు. రైతన్నలు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరుగడంతో వారి బాధ వర్ణనాతీతమని ఈ సందర్భంగా గిడుగు ఆవేదన వ్యక్తం చేసారు. కూచిపూడి. మొవ్వ. గన్నవరం, రేపల్లె, బాపట్ల ప్రాంతాల్లో బొబ్బర్లు, మినుము, పొగాకు చేలు వాన నీటిలో మునిగి ఉండటాన్ని గమనించారు. అరటి, టామాటో, ఉల్లి సాగు ≫2

## గోవాకు చెందిన ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లపై పిడి అమలు 2లో



సోమవారం న్యూఢిల్లీలో దివ్యాంగ పరికాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

# బిఆర్ఎస్‌పై ఆలోచిస్తాం

≫మెంటు ఎన్నికల్లోగాని, రాష్ట్రంలోగాని తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల దృష్ట్యా కేంద్రంతో స్నేహపూర్వకంగానే ఉంటుందన్నారు. సోమవారం ఆయన వైకాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ భారతీయ రాష్ట్ర సమితికి జాతీయ రాజకీయాల్లో మద్దతు అంశం గురించి ఎలాంటి ఆలోచన లేదన్నారు. కెసిఆర్ అడిగితే ముఖ్యమంత్రి జగన్‌తో చర్చిస్తామన్నారు. ఈ విషయంపై ఆలోచన చేస్తామన్నారు. సిఎం జగన్ ఈ విషయాన్ని పార్టీలో అంతర్గతంగాను చర్చిస్తారన్నారు. ఏదీ ఎమైనప్పటికి తమ పార్టీకి పొత్తులపై ఎలాంటి ఆసక్తి లేదన్నారు. సిఎం జగన్ అధికార కార్యక్రమాల సందర్భంలో ట్రాఫిక్‌కు ఎలాంటి నష్టం జరుగకుండా నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో బెంజీ సర్కిల్‌ను బ్లాక్ చేసేవారన్నారు. ఇప్పటికి చంద్రబాబు, పవన్ రోడ్‌షోలు చేస్తునే ఉన్నారు. చంద్రబాబు ఉద్దేశపూర్వకంగా ట్రాఫిక్ రద్దీగా ఉండే చోట కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్నారు. భూ సర్వేతో రెవెన్యూశాఖలో సిఎం జగన్ సంస్కరణలు చేస్తున్నారన్నారు. భూముల రీసర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు సరికావన్నారు. చంద్రబాబు సైకో అని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఆర్థిక పరిస్థితిని సిఎం జగన్ బ్యాలెన్సింగ్ చేస్తున్నారన్నారు. సమైక్యం కోసం నిలబడ్డ ఏకైక పార్టీ వైఎస్సార్సీ అన్నారు. 8 ఏళ్లయిన విభజనపై విచారణ జరుగుతునే ఉంది, తన వ్యాఖ్యలను రాజకీయం చేయాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పోటీ చేసే ఆలోచనలో లేదన్నారు. ఎపి సంక్షేమం, అభివృద్ధి తప్ప, సిఎం జగన్‌కు వేరే ఆలోచన లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అత్యంత మద్దతును ఇస్తున్నారన్నారు.

## గోవాకు చెందిన ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లపై పిడి అమలు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** గోవాకుచెందిన ఇద్దరు బడా డ్రగ్స్ స్మగ్లర్లపై ఎట్టకేలకు పిడి అమలు చేశారు. ఇటీవలే అరెస్టయి షరతులతో కూడిన బెయి లుపై వున్న వీరిపై పిడి అమలు చేయడంతో పాటు ఏడాది పాటు చంచల్‌గూడ జైల్లో నిర్బంధంలో వుండేలా చేస్తూ కొత్వాల్ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో మొదటి వాడు ఎడ్విన్ న్యూన్స్ (45). గోవాలోని అంజునా బీచ్ వద్ద రెస్టారెంట్లతో పాటు హోటళ్లు కలిగిన ఎడ్విన్ చాలా కాలంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో ఆరితే రాడు. దేశ, విదేశాల నుంచి గంజాయితో పాటు సింథటిక్ డ్రగ్స్‌ను, ఇతర మాదకదద్రవ్యాలను తక్కువ ధరకు పెద్ద మొత్తంలో ఖరీదు చేసి వాటిని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేయడంలో ఇతనిది అందెవేసిన చెయ్యి. రాష్ర్రంలో ఇతనికి వందల సంఖ్యలో కస్టమర్లు వుండగా దేశ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగివున్నాడు. కాగా రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై కఠిన చర్యలకు సర్కారు శ్రీకారం చుట్టడంతో ఎడ్విన్ లాంటి బడా స్మగర్ల ఆటలు సాగడం లేదు. ఈ క్రమంలో ఎడ్విన్ అనుచరులు కొందరు హైదరాబాద్‌లో దొరికిపోవడంతో ఎడ్విన్ కోసం పోలీసులు గోవాలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి ఇటీవలే అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఎడ్విన్ అరెస్టు తరువాత గోవాలో అతను అక్రమంగా నిర్మించిన హోటళ్లు, రెస్టారెంట్లను అక్కడి సర్కారు కూల్చి వేసింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 687794
2nd Prize Rs.7000/- 42646
3rd Prize Rs.3500/-
03018 03989 04059 14593 25204
27501 28845 79973 81631 99951
4th Prize Rs.200/-
1921 2538 3459 4563 4586 4928 5582
6199 6533 7981
5th Prize Rs.100/-
0381 0970 3135 5213 6453 6705 6884
7375 9527 9676
6th Prize Rs.50/-
0031 1606 3192 4382 6590 7586 9117
0109 1625 3241 4493 6708 7628 9124
0227 1696 3349 4536 6735 7750 9237
0314 1799 3386 5051 6840 7788 9252
0394 1886 3409 5111 6993 7872 9277
0581 2003 3442 5124 7156 8198 9314
0649 2102 3483 5233 7200 8222 9383
0704 2121 3521 5479 7243 8225 9587
0927 2211 3571 5623 7260 8356 9800
0955 2580 3854 5636 7330 8394 9834
1246 2680 3889 5682 7412 8578
1447 2714 4042 5945 7419 8654
1496 2759 4068 5992 7436 8685
1535 3058 4296 6145 7455 8813
1591 3160 4371 6306 7545 8931

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 959279
2nd Prize Rs.7000/- 74219
3rd Prize Rs.3500/-
11849 15772 35521 55264 59250
64724 77899 86174 92465 93682
4th Prize Rs.200/-
0071 1052 4066 4767 4877 5727 5850
6382 7480 9101
5th Prize Rs.100/-
0341 0919 1364 1619 2704 4973 6111
6879 7111 7669
6th Prize Rs.50/-
0072 1824 3036 4719 6366 7535 9045
0155 1836 3091 4783 6422 7540 9128
0195 1872 3146 4905 6532 7556 9272
0538 1932 3333 5057 6585 7649 9499
0573 2077 3640 5227 6851 7668 9539
0768 2111 3675 5304 6914 7844 9620
0992 2242 3742 5320 6971 7865 9772
1055 2315 3893 5398 7049 7892 9805
1093 2344 3912 5430 7134 8377 9877
1115 2463 4059 5462 7300 8453 9936
1356 2535 4205 5532 7306 8584
1366 2570 4250 5579 7314 8656
1406 2685 4456 6002 7330 8721
1656 2898 4486 6009 7354 8775
1716 2956 4518 6346 7492 8929

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:12/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 127985
2nd Prize Rs.7000/- 54780
3rd Prize Rs.3500/-
14146 44935 47439 55874 58939
70052 72571 90765 91277 92274
4th Prize Rs.200/-
0366 0814 2489 2911 3662 4116 4692
5970 6946 9272
5th Prize Rs.100/-
0250 3252 4134 4778 4922 5069 6324
6346 6605 9413
6th Prize Rs.50/-
0120 1913 3140 4228 6272 7893 9099
0161 2111 3301 4256 6302 7967 9141
0582 2129 3317 4314 6323 8114 9170
0609 2195 3370 4402 6595 8167 9173
0651 2213 3560 4413 6607 8228 9229
0962 2301 3592 4489 6718 8320 9288
1015 2384 3711 4533 6758 8446 9370
1078 2438 3861 4550 6784 8603 9451
1118 2539 3953 4860 6796 8612 9606
1352 2630 3957 4933 7124 8674 9832
1392 2655 4068 5089 7290 8719
1557 2700 4110 5188 7320 8741
1590 2723 4139 5259 7521 8944
1837 2746 4167 5691 7813 8969
1900 3005 4195 5947 7826 9004

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 784726
2nd Prize Rs.7000/- 32380
3rd Prize Rs.3500/-
03961 07345 40495 40767 43352
56195 56618 80913 82425 86406
4th Prize Rs.200/-
0086 2030 2361 3772 8096 8802 9228
9442 9667 9771
5th Prize Rs.100/-
0285 0646 1584 2754 3271 4701 5314
5341 5997 8104
6th Prize Rs.50/-
0223 1702 3482 4970 6587 7660 9286
0254 1758 3600 5205 6684 7931 9418
0316 1790 3970 5235 6781 8012 9452
0665 1931 4155 5406 6901 8059 9478
0748 2031 4287 5494 7031 8136 9479
0788 2071 4319 5654 7077 8325 9598
0824 2093 4472 5671 7129 8405 9658
0863 2265 4483 5809 7132 8414 9670
0871 2593 4506 5983 7156 8583 9780
0872 2622 4592 6245 7259 8670 9959
1014 2682 4634 6360 7276 8671
1067 2786 4654 6461 7484 8744
1240 2993 4819 6488 7507 8809
1348 3311 4930 6492 7540 8855
1504 3448 4948 6578 7559 9234

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 516842
2nd Prize Rs.7000/- 49267
3rd Prize Rs.3500/-
07004 26864 33275 33347 34919
49727 65062 71792 73480 77070
4th Prize Rs.200/-
0779 1122 1298 1575 4565 5588 7145
8332 8667 9882
5th Prize Rs.100/-
1083 1846 3033 3839 4219 5256 6168
6570 6731 9837
6th Prize Rs.50/-
0032 1124 2411 3581 6123 7552 8688
0049 1247 2500 3614 6476 7616 8791
0139 1254 2523 3672 6516 7659 8919
0184 1401 2751 3841 6531 7665 9074
0403 1544 2969 3989 6567 7670 9231
0609 1577 3142 4101 6642 7704 9351
0648 1720 3150 4541 6697 7832 9353
0754 1820 3159 5108 6761 8008 9398
0793 1895 3237 5206 6790 8207 9857
0812 1919 3242 5281 6843 8269 9900
0832 1931 3267 5322 6861 8338
0834 2021 3330 5794 6938 8401
0869 2059 3369 5812 7268 8545
1004 2116 3444 5835 7412 8604
1041 2262 3469 5850 7491 8682

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 475938
2nd Prize Rs.7000/- 28376
3rd Prize Rs.3500/-
08384 18917 37645 51990 52299
74531 74752 85821 97248 98610
4th Prize Rs.200/-
0485 4101 4216 4449 6772 6935 7433
7567 9657 9888
5th Prize Rs.100/-
1451 2169 3693 3837 4974 5893 6614
7193 8381 9557
6th Prize Rs.50/-
0066 1598 2653 4173 5675 7959 8927
0102 1626 2703 4189 5968 7960 8933
0220 1627 2704 4243 5994 8074 9127
0686 1669 2732 4263 6577 8092 9145
0900 1821 3246 4283 6670 8114 9204
1012 1924 3257 4369 6807 8246 9450
1013 2046 3296 4502 6832 8286 9455
1082 2073 3365 4513 6851 8414 9662
1170 2217 3381 4615 6890 8419 9855
1180 2233 3390 4663 7028 8420 9988
1189 2254 3548 4744 7226 8549
1269 2359 3893 5286 7441 8592
1296 2462 3946 5323 7522 8680
1340 2558 4047 5345 7641 8728
1580 2649 4075 5386 7674 8882

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 381975
2nd Prize Rs.7000/- 21514
3rd Prize Rs.3500/-
32715 37454 38603 45219 52719
69365 73406 94713 95874 99055
4th Prize Rs.200/-
0281 0877 1448 1510 2046 3233 5364
5972 7062 9859
5th Prize Rs.100/-
0333 1284 2398 3643 4366 4527 7606
8800 8863 9850
6th Prize Rs.50/-
0078 1383 3489 4961 6323 7965 9056
0138 1533 3636 4993 6356 7968 9057
0459 1660 3667 5155 6398 8088 9119
0546 1668 3698 5162 6586 8152 9262
0577 1877 3954 5245 7036 8155 9288
0584 2153 3988 5268 7053 8237 9296
0610 2193 4050 5503 7057 8329 9413
0756 2250 4214 5536 7088 8366 9484
0858 2809 4390 5704 7203 8375 9590
0921 2941 4430 5777 7245 8619 9740
0974 2955 4632 5817 7285 8633
1031 3173 4700 5982 7563 8659
1041 3174 4708 6061 7655 8747
1138 3195 4732 6118 7716 8904
1300 3482 4911 6279 7777 8921

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 768971
2nd Prize Rs.7000/- 79121
3rd Prize Rs.3500/-
03703 05449 08217 09123 35332
40721 50571 61481 81544 93560
4th Prize Rs.200/-
1090 5071 5193 5306 5915 6961 7305
7784 9129 9891
5th Prize Rs.100/-
2090 3457 3547 3720 3978 4448 6093
7289 8381 8714
6th Prize Rs.50/-
0041 1545 3187 5152 6585 8286 9043
0080 1552 3199 5293 6697 8455 9064
0274 1921 3272 5422 6709 8458 9176
0310 1975 3428 5586 6773 8543 9256
0312 2295 3574 5597 6778 8589 9391
0335 2379 3921 5694 6923 8621 9399
0783 2420 4405 5696 7174 8689 9482
0790 2583 4547 5887 7296 8699 9553
1117 2665 4586 5957 7372 8753 9689
1148 2666 4592 6042 7452 8773 9744
1164 2793 4624 6107 7490 8779
1168 2858 4687 6159 7629 8795
1396 2959 4794 6319 7638 8896
1414 3057 5051 6462 7962 8912
1541 3136 5083 6484 8137 8969

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 452844
2nd Prize Rs.7000/- 34121
3rd Prize Rs.3500/-
02278 04633 12312 16896 39883
59302 76066 83742 95170 97490
4th Prize Rs.200/-
0688 1888 2895 3216 4250 5052 5128
5320 8871 9563
5th Prize Rs.100/-
1088 1096 1320 1623 3347 4315 4793
5024 5805 9257
6th Prize Rs.50/-
0012 1515 2792 4001 5572 7113 8727
0140 1708 2816 4095 5638 7120 8860
0265 1726 3069 4134 5809 7215 9048
0288 1864 3247 4264 6074 7266 9389
0418 1955 3568 4436 6091 7495 9444
0593 2034 3596 4531 6485 7509 9550
0597 2110 3599 4537 6501 7894 9630
0758 2170 3617 4590 6566 7967 9655
0765 2194 3801 4615 6679 8048 9728
0898 2266 3820 4654 6793 8125 9803
0935 2279 3838 4763 6824 8127
1127 2366 3887 5151 6919 8198
1251 2446 3929 5157 6957 8218
1390 2466 3936 5412 6992 8262
1491 2489 3964 5464 7067 8353

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 135957
2nd Prize Rs.7000/- 42246
3rd Prize Rs.3500/-
28130 30835 41709 42767 57571
73436 73677 88889 91152 98957
4th Prize Rs.200/-
1857 1997 2231 2628 2976 3247 3585
5151 9343 9624
5th Prize Rs.100/-
0038 0168 3235 3409 3587 3649 4167
4814 7255 7472
6th Prize Rs.50/-
0072 1262 2301 4348 5566 7067 9193
0202 1457 2627 4385 5638 7127 9218
0274 1559 2651 4428 5733 7312 9222
0290 1590 2658 4436 5777 7476 9346
0316 1613 2739 4475 5883 7886 9490
0360 1726 2784 4496 5978 7899 9649
0447 1813 2845 4606 6117 8179 9742
0483 1831 3039 4696 6205 8188 9745
0491 1842 3255 4697 6449 8246 9865
0660 1871 3539 4834 6499 8411 9945
0699 1972 3689 5064 6745 8416
0798 2001 3929 5307 6774 8583
0931 2071 4070 5350 6797 8763
1172 2201 4248 5488 6887 9059
1209 2275 4332 5545 7015 9168

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/12/22

DAY - SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 527716
2nd Prize Rs.7000/- 62142
3rd Prize Rs.3500/-
16145 27247 38308 49548 51362
62623 73420 73922 84326 95717
4th Prize Rs.200/-
0345 0449 4486 4496 5260 5674 7363
7368 8538 9291
5th Prize Rs.100/-
1169 2029 3846 4606 6603 8442 9035
9714 9806 9923
6th Prize Rs.50/-
0051 1312 3270 4614 6291 7539 9171
0054 1495 3280 4751 6296 7565 9342
0071 1858 3286 4841 6300 7583 9431
0082 2065 3290 4910 6305 7708 9440
0099 2100 3309 5182 6513 7709 9459
0229 2207 3361 5278 6692 7771 9463
0268 2304 3510 5358 6714 8459 9574
0335 2424 3650 5475 6731 8463 9607
0521 2591 3731 5566 6741 8622 9675
0535 2599 3827 5587 7047 8672 9774
0755 2725 3923 5765 7059 8712
0815 2935 3997 5781 7143 8730
0959 2968 4137 5830 7176 8910
1003 3007 4352 5917 7371 8923
1105 3164 4547 6187 7423 9076

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 315974
2nd Prize Rs.7000/- 48743
3rd Prize Rs.3500/-
15430 26651 37457 48236 59680
61952 72918 83437 83948 94477
4th Prize Rs.200/-
0224 0721 1359 1383 2334 3659 4897
5223 5795 8720
5th Prize Rs.100/-
2304 2488 3408 4281 4471 4956 6244
6953 7220 7332
6th Prize Rs.50/-
0233 1806 3646 5041 6449 7375 8892
0277 1988 3727 5165 6491 7437 9017
0381 2182 3990 5273 6565 7570 9041
0455 2235 3999 5274 6634 7692 9208
0508 2409 4049 5440 6652 7700 9234
0624 2559 4073 5474 6705 7765 9379
0850 2612 4127 5483 6749 7781 9380
0966 2721 4225 5626 6760 7944 9586
1023 2803 4252 5763 6769 7998 9629
1368 2946 4395 5847 6826 8033 9651
1429 2990 4416 5997 6844 8373
1441 3349 4755 6049 7095 8676
1687 3521 4889 6219 7113 8758
1691 3570 4983 6279 7195 8848
1804 3640 5002 6371 7329 8888

# అవార్డులు

≫ మంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో ఎపి వైద్య, ఆరోగ్య రంగం అభివృద్ధికి రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి 5 వేల మందికి ఒక సబ్ సెంటర్ ఉండాలని చెబితే, ఏపీలో ప్రతి 2 వేల మంది జనాభాకు ఒక హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ వైద్య విభాగం బలోపేతానికి 10,132 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు, 67 రకాల మందులను ప్రభుత్వమే గ్రామీణులకు ఉచితంగా అందిస్తోందన్నారు. టెలీ మెడిసిన్ ద్వారా పేదలకు ఉచితంగా స్పెషలిస్టు వైద్య సేవలను అందిస్తోందని, రోజు 60 వేల కాల్స్ వస్తున్నాయని తెలిపారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని రాష్ట్రంలో తెచ్చామన్నారు. దీని ద్వారా గ్రామీణులకు స్థానికంగానే ఉచితంగా ఓపీ సేవలు, వైద్య పరీక్షలు, మందులు అందుతున్నాయన్నాని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ.2,750 కోట్లు, సెకండరీ వైద్య విభాగానికి రూ.1,223 కోట్లు, టెర్షియరీ వైద్య విభాగం మురుగుకు రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. 2007లోనే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చారన్నారు. సిఎం వైఎస్ జగన్ ఈ పథకాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు.

ఈ పథకం ద్వారా నిజమైన హెల్త్ కవరేజిని ఏపీ సాధించిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 చికిత్సలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏపీనే అని చెప్పారు. నేడు అదే పథకాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడ ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనపేరుతో అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య ఆసరా పథకం ద్వారా ఆరోగ్య శ్రీలో వైద్యం చేయించుకున్న రోగులు కోలుకునే సమయంలో రోజుకు రూ.225 నుండి నెలకు రూ.5వేల వరకు సి వైఎస్ జగన్ ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వరంగం లోనే క్యాన్సర్‌కు ఆధునిక వైద్యం అందించేందుకు రూ. 400 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.

# పథకం ఉందా?

≫ క్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, రెడ్డెప్ప, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ మహ్మద్ వసీం, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్య వంతం మంజుళ, రాష్ట్ర ఉర్దు అకాడమి, నాటక అకాడమి రజకాభివృద్ధి చైర్మన్లు నదీమ్ అహ్మద్, హరిత, మీసాల రంగన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. చంద్ర బాబు హయాంలో 14 ఏళ్లు పని చేశానని చెప్పు కుంటున్న చంద్రబాబు చేశాడని చెప్పుకునేందుకు ఏ ఒక్క శాశ్విత పథకం కూడా లేక పోవడం సిగ్గు చేటు అన్నారు. చంద్రబాబు హయాంలో అప్పులు చేశారు కానీ శాశ్విత పనులను చేపట్టలేక పోయార న్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి మూడున్నరేళ్ల పాలనలోనే కరోనా వంటి విపత్తు ఎదురైనా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్లలో అమలుచేస్తూ ప్రజా మన్ననలు చూరగొం టున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో నేడు రాష్ట్రమంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంట నడుస్తుండటం వల్ల తెలుగు దేశం పార్టీ అవసాన దశకు చేరుకుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్సీ అభ్యర్థులను గెలిపించుకుందా మని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికూడా ఆ దిశగా ఆలోచిస్తున్నారన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రా రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లా డుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్‌గా గుర్తింపు పొందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలతోపాటు పార్లమెంట్ స్థానాలను 2024 ఎన్నికల్లో గెలిపించుకుని మరోమారు వైసీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. వైకాపా బలోపేతంలో కార్యకర్తల కృషి మరువలేనిదన్నారు. మిగతా నియోజకవర్గాలతో పోల్చుకుంటే అర్బన్ నియోజకవర్గంలో స్థానికసంస్థలు తక్కువగా ఉన్నం దున నామినేటెడ్ పదవుల్లో అర్బన్ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తుండటం వల్లే నేడు ధైర్యంగా ప్రజల వద్దకువెళ్తున్నామన్నారు. జగన్ అంటే ఒక నమ్మకం.. విశ్వాసమన్న భావన ప్రజల్లో నాటుకు పోయిందని కొనియాడారు. తెలుగు దేశం పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మూలంగా వెంటిలేటర్‌పైకి చేరుకుందని, ఆ పార్టీకి ఆక్సీజన్ అందించేందుకు జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రయత్నిస్తున్నాడని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా వైసీపీ ప్రభంజనాన్ని 2024 ఎన్నికల్లో ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ సహకారంతోనే అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలను వివరించారు.

ఈ సందర్భంగా వైసీపీ నాయకులు బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. సమీక్ష సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సోమవారం న్యూఢిల్లీలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌పై మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

## అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** హైదరా బాద్‌లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. పెళ్లి బృందం ముసుగులో డ్రగ్స్ రవాణా చేస్తున్న ముఠా రాచకొండ పోలీసులకు చిక్కింది. చెన్నైకి చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుంచి 8.5 కిలోల మత్తుమందైన సుడోఎఫిడ్రిన్ స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నుంచి హైదరాబాద్ పెళ్లి వస్త్రాలు తెస్తున్నట్లుగా డ్రామాడుతూ పెళ్లి వస్త్రాల మాటున డ్రగ్స్‌ను కొరియర్ ద్వారా నగరానికి తీసు కొస్తుంది ఈ ముఠా. ఇది పసిగట్టిన నాచారం పోలీ సులు, ఎస్‌ఓటీ పోలీసులు గుట్టుగా సాగుతున్న ఈ దందాను రట్టు చేశారు. ఈ మేరకు సోమవారం రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ఈ కేసుకు సంభందించి వివరాలను వెల్లడించారు. చెన్నై ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖాసీం, రసూలుద్దీన్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. మాదకద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో మధురై చెన్నై ప్రాంతాలకు డ్రగ్స్‌ను తరలించిన ఈముఠా చెన్నైలో డీఆర్ఐ అధికారుల పటిష్ట చర్యలతో కొత్తమార్గా లను ఎంచుకున్నారు.

హైదరాబాద్, పుణేకు బస్సుల్లోవెళ్లి అక్కడి నుంచి విమానాశ్రయాలకు తరలిస్తారు. అక్కడినుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు ఎగుమతి చేస్తు న్నారు. విమానాశ్రయాల్లో తనిఖీ కేంద్రంవద్ద పొడిపదార్థాలు గుర్తించే అవ కాశం లేకపోవటంతో దీనిని ఆసరగా చేసుకొని వస్త్రాలపెట్టెలో డ్రగ్స్‌ను తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఖాసీం, రసూలుద్దీన్ చెన్నై నుంచి బస్సులో వచ్చి హైదరాబాద్ నాచారంలో ఉన్నట్లు వచ్చిన సమా చారంతో పోలీసులు వారిని పట్టుకున్నారు.

**నూతన సంవత్సర వేడుకల కోసం సరఫరా...**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ సారి డ్రగ్స్ పంపేందుకు ప్రణాళికను రచించినట్లు ముఠాలోని మహ్మమద్ ఖాసీం వెల్లడించినట్లు పోలీసులు చెప్పారు. ఈ తరహాలో హైదరాబాద్ నుంచి 8 సార్లు పుణే నుంచి 7 సార్లు విదేశాలకు డ్రగ్స్ తరలించినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో మధురైలో వీరు పోలీసులకు పట్టు బడటంతో హైదరాబాద్ నుంచి నకిలీ గుర్తింపు కార్డులతో దందాను సాగిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అధికారి సుధీర్ బాబు, మల్కాజిగిరి డీసీపీ రక్షితా కె. మూర్తి, ఎస్‌ఓటీ డీసీపీ కె.మురళీధర్, ఏసీపీ నరేష్‌రెడ్డి, నాచారం ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు ఎస్‌ఓటీ పోలీసులు పాల్గొన్నారు.

## లైన్ క్లియర్

≫ కోడ్స్ ఉంటాయని అని భారత ఆర్మీ సంస్థ ఉపయోగించే కలర్ కోడ్ అంటే ఆర్మీ కలర్ : 7బీ8165 కాగా, ఇప్పుడు జనసేన అధినేత ఎన్నిక వాహనం వారాహి కలర్ కోడ్ : 445సీ44 అని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో వారాహి వాహనం రంగుపై ఎటువంటి అభ్యంతరం లేదని తెలంగాణ రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. జనసేన వాహనం రంగు ఆలీవ్ గ్రీన్‌కాదని, ఎమరాల్డ్ గ్రీన్ అని రవాణాశాఖా మంత్రి స్పష్టం చేశారు. ఇది నిబంధనలకు లోబడే ఉందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు.

## తక్షణమే ఆదుకోండి

≫ దెబ్బతిన్నదన్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లింపు పేరిట అంచనాలను నిర్వహించ కుండా బాధిత రైతాంగానికి నూటికి నూరుశాతం పరిహారం అందించాలన్నారు. పిసిసి వర్కింగ్ పెసిడెంట్ సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

13-12-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె జ్యేష్ఠ
పంచమి సా.05-27; ఆశ్లేష రా.11-38
వర్జ్యం ఉ.11-15 ల 01-01
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అన్ని విషయాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. ధన యోగం.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కన్య:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వ్యాపారులకు యథాతథం.

**తుల:** సోదరుల మధ్య మనస్పర్థలకు ఆస్కారం. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆలోచనలు ఫలిస్తాయి. ఖర్చులధికం.

**ధనుస్సు:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. శత్రువులు మిత్రులవుతారు. వాహన ప్రాప్తి.

**మకరం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరవుతాయి. ఖర్చులధికం.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది. గృహ యోగం.

**మీనం:** వివాదాలు తీరుతాయి. వ్యవసాయం భూమి కొనుగోలు చేసే సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సాధారణ దర్శనం

≫దర్శనాల సమయం మార్పు చేయడం మాత్రం సామాన్యభక్తుల్లో ఆనందం కలిగించింది. ఈ విధానాన్ని డిసెంబర్ 1 నుంచి నెలరోజులు అమలుచేసి ఆ తరువాత 2023 జనవరి 12 నుంచి పూర్తిస్థాయిలో అమలుచేయడానికి చూస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31 అర్ధరాత్రి, 2023 జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం, 2వతేదీ నుంచి వైకుంఠ ద్వారాలు తెరవనుండటంతో పదిరోజులు దర్శనం కల్పిస్తారు. ఈ ప్రత్యేక పర్వదినాల్లో విఐపి బ్రేక్ దర్శనాలు కూడా మహాలఘులోనే అమలుచేస్తారు. 2023 జనవరి 12తరువాత విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పూర్తిస్థాయిలో ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు అమలు కానుంది. ఈ సమయంలో కేవలం నాలుగువేలమంది వరకు మాత్రమే విఐపి బ్రేక్ దర్శనం భక్తులకు వెంకన్న దర్శనం చేయించగలుగుతున్నారు. సామాన్యభక్తులను 15వేలమందికి మహాలఘులో జయవిజయుల వరకే అనుమతించి గోవిందుని దర్శనం చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నారు.

**ఆన్‌లైన్‌లో లడ్డూలు అసత్యప్రచారం:**

తిరుమల శ్రీవారిలడ్డూలను భక్తులు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవచ్చని, కొన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం నమ్మవద్దని, అవాస్తవమని టిటిడి వెల్లడించింది. నకిలీ వెబ్‌సైట్లను, నకిలీ సమాచారం భక్తులు నమ్మవద్దని తెలిపింది. దర్శనంతో సంబంధం లేకుండా భక్తులు లడ్డూలు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

# భారీ ప్రాజెక్టులు

≫గ్రూప్ మొత్తంగా 22 బిలియన్ డాలర్ల కంపెనీ అన్నారు. స్టీల్, ఎనర్జీ తయారీ, సిమెంట్, పెయింటింగ్ రంగాల్లో గుర్తింపు ఉన్న కంపెనీ అన్నారు. ఈ కంపెనీ ఏడాది 27 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు సాధించే దిశలో స్టీల్ ప్లాంట్‌ల్లో పెట్టుబడులు పెడుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌గడ్, ఒడిశాల్లో జెఎస్‌డబ్ల్యూకి కర్మాగారాలు ఉన్నాయన్నారు. 160 మెగా వాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్‌కు సమావేశం ఆమోదం తెలిపింది, ఈ ప్రాజెక్టుకు 6,300కోట్లు పెట్టుబడిని అదాని గ్రీన్ ఎనర్జీలిమిటెడ్ కంపెనీ పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 4వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పరిధిలో రైనాడ వద్ద 600 మెగావాట్ల ప్రాజెక్ట్ 2024లో ప్రారంభించి, నాలుగేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించారు. దీని ద్వారా 4,196 మిలియన్ యూనిట్‌ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు. హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుకు రూ.8,855 కోట్ల పెట్టుబడికి సమావేశంలో ఆమోదం లభించింది. ఎర్రవరం, సోమశిల వద్ద రెండు ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. తద్వారా ఎర్రవం వద్ద 1200 మెగా వాట్ల ఉత్పత్తి, సోమశిల వద్ద 900 మెగావాట్ల ఉత్పతికి ప్రాజెక్ట్‌లను నిర్దేశించి నిర్మిస్తారు. 2023 జూలైలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాణాన్ని ప్రారంభించి విడతల వారిగా డిసెంబరు 2028 నాటికి పూర్తి చేస్తారు. ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు, ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ఎస్‌సీఎస్ కరికాలవలవెన్, రెవెన్యూశాఖ(వాణిజ్య పన్నులు)ఎస్‌సీఎస్ రజత్ భార్గవ్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పరిశ్రమల శాఖ సంచాలకురాలు జి.సృజన, ఎపిపిసిబి సభ్యకార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏపీ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ ఎండీ షన్‌మోహన్, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమీషనర్ వై.శ్రీలక్ష్మి, రెవెనూ్యశాఖ(ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్. జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.39 కోట్లు
మరణాలు-66.59 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 159
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 2
మృతులు -0

# అప్రమత్తత లేకపోతే ముప్పుతప్పదు

## పూర్తిస్థాయిలో నిండిన చెరువులు

## కాళంగి గేట్లు ఎత్తివేత



**శ్రీకాళహస్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మాండూస్ తుఫాను ప్రభావంతో ఇప్పటికే చెరువులన్నీ నిండిన విషయం విదితమే. ఈ నేపద్యంలో తాజాగా సోమవారం కూడా మాండూస్ తుఫాపు ప్రభావం చూపుతోంది. తుపాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి ఇరిగేషన్ పరిధిలో తీవ్రనష్టాలను మిగిల్చిందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మల్లిమడుగు, కళ్యాణి నుంచి స్వర్ణముఖి నదిలోకి నీరు వస్తుంది. కాగా కాళంగి గేట్లు తెరచుకున్నాయి. శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పరిధిలో 13చెరువులు దెబ్బతిన్నాయని వీటికి ఇప్పటి వరకు రూ.50లక్షలతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. అంతేకాకుండా శాశ్వత పనులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు ఇఇ మదనగోపాల్ వివరించారు.. సత్యవేడు సబ్‌డివిజన్ పరిధిలో 8చెరువులు దెబ్బతిన్నాయని వీటికి రూ.14 లక్షలతో తాత్కాలిక మరమ్మత్తులుచేపట్టామని శాశ్వత పనులకు ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి ఇరిగేషన్ పరిధిలో మొత్తం 911 చెరువులు పూర్తిస్థాయిలో నీటితో నిండాయన్నారు. ఇక అరణియార్ ప్రాజెక్టునుంచి నాలుగుగేట్లు ఎత్తివేసి 3వేల క్యూసెక్కుల నీటిని విడుదలచేయగా, కాళంగి రిజర్వాయర్ నుంచి 3గేట్లును ఎత్తివేసి 910క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నట్లు తెలిపారు. ఇక స్వర్ణముఖినదిలో 35క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు వివరించారు. తుఫాన్ ప్రభావం ఉంటోందని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**ఛిద్రమైన రోడ్లు: రాకపోకలకు అంతరాయం**

తూర్పు మండలాల్లో మాండూస్ తుఫాన్ భయభ్రాంతుల్ని చేస్తుంది. ఒక్కరోజులో వెళుతుందను కున్న తుఫాను ఐదు రోజులుగా ఎడతెరపిలేని వర్షాల్ని కురిసిస్తూ జన జీవనాన్ని స్థంభింపజేస్తుంది. ఒక నిముషం ఎండ మరో నిముషంలోనే కుండపోత వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఉదయం శ్రీకాళహస్తిలో 56.4మి.మీలు, తొట్టంబేడులో 66.4 మి.మీల వర్షపాతం నమోదైంది. మూడు రోజుల్లోనే 350 మి.మీల వర్షపాతం పైగా నమోదైంది. ఇక్కడి సాధారణ సగటు డిసెంబర్ వర్షపాతం 174 మి.మీలు కాగా ఇప్పటికే 350 మి.మీలు నమోదైంది.

సోమవారం ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తూనే ఉంది. ఇప్పటికే వర్షంతో జన జీవనం స్థంభించింది. ముఖ్యంగా పట్టణ పరిధిలోనూ, పరిసరాల్లో తారు రోడ్లు, కచ్చా రోడ్లు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా పట్టణ పరిధిలోని తేరువీధి చివర ఆలయానికి వచ్చే ప్రారంభంలో దేవస్థానం సమాచార కేంద్రం వద్ద రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. ఇక స్వర్ణముఖి వంతెన నుంచి దిగువ సన్నిధివీధి సన్నిధివీధికి వెళ్ళు దారి చిద్రమైంది. ఇక కొత్త రామసేతు వంతెన, జలవినాయక ఆలయం వద్ద సిమెంటు రోడ్డు ఛిన్నాభిన్నమైంది. రివర్‌విఫ్యూ నుంచి పొన్నాలమ్మ గుడి వరకు సిమెంటు రోడ్డు పరిస్థితి రాళ్లు తేలి ఏ వాహనం ఎప్పుడు పంక్చర్ అవుతుందో తెలియని స్థితి చోటు చేసు కుంది. దాంతో వాహనదారులు భయభ్రాంతు లౌతున్నారు. ఎక్కడి కాలువలు అక్కడ నిండి ప్రవహిస్తున్నాయి. మున్సిపల్ కాలువల్లో సిల్టు నిండింది. ఇక కన్నలి కాలువ పరిస్థితి ఓటేరు కాల్వ నుంచి ముందుకు సాగటం లేదు. దక్షిణ కైలాస్‌నగర్ సగానికి సిమెంటు రోడ్డు వేశారు. ఆరోడ్డు పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా మారింది. దక్షిణ కైలాస్ నగర్ నుంచి బైపాస్ రోడ్డు వరకు పయనం ప్రశ్నార్థకంగా ఉంది.



విజయేంద్రసరస్వతీ స్వామి



గజల్ శ్రీనివాస్

# తెలుగువారి జ్ఞానసంపద ఆంధ్రమహాభారతం

## జగద్గురు శంకర విజయేంద్రసరస్వతీస్వామి

## భారతం పద్యాలను గానంచేసి ఆడియోగా సమర్పించిన గజల్ శ్రీనివాస్

## 20న కొవ్వూరులో పద్యాల సామూహిక గానం

**విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారి సుసంపన్న జ్ఞాన సంపద కవిత్రయం రచించిన ఆంధ్రమహాభారతమని పూజ్యశ్రీ జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య మహాస్వామి అభిభాషించారు. ఆంధ్ర మహాభారతం లోని 108 పద్యాలను ప్రఖ్యాత గజల్ గాయకుడు కేశిరాజు శ్రీనివాస్ ఆలపించారు. వాటిని ఒక ఆడియోగా రూపొందించి తూర్పుగోదావరి జిల్లా పేరూరు గ్రామంలో వేలాది మంది భక్తజనం నడుమ స్వామివారికి శ్రీనివాస్ అందజేసారు. ఈ ఆడియోను విజయేంద్ర సరస్వతి శంకరాచార్య మహాస్వామి ఆవిష్కరించారు. కవిత్రయం రచించిన ఆంధ్ర మహాభారతంలోని పద్యాలు బాల బాలికలు, యువతీ, యువకులు పఠించడం ఎంతో అవసరమన్నారు. దీని వలన తెలుగు భాషా వైభవం, భక్తి తత్వం తద్వారా లౌకికంశాలపట్ల అవగాహన కలుగుతుందన్నారు. పద్యాలను ఆలపించడం ద్వారా భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఇవన్నీ పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయన్నారు. శ్రీకంచి పరమాచార్య శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారి జన్మదినం ఈ నెల20 జరుగుతుంది. ఆ సందర్భంగా అదే రోజు కొవ్వూరు సంస్కృత విద్యా పీఠం వేదికా వేలాది మంది భక్తులు ఆంధ్రభారతంలోని 108 పద్యాలను ఏక కాలంలో సామూహికంగా గానం చేయించే ప్రయత్నం కంచి కామాక్షి పీఠం చేపట్టనున్నదని నిర్వాహకులు తెలిపారు. అందరు సులభంగా పద్య సారాంశాన్ని గ్రహించి, సునాయాసంగా పాడుకునే విధంగా ధ్వని ముద్రితం చేసిన సేవ్ టెంపుల్స్ భారత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్‌ను స్వామివారు అభినందించి, బ్రహ్మాశీసులు అందించారు.



# శ్రీవారిని దర్శించుకున్న విశ్వవల్లభతీర్థస్వామి

**తిరుమల, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉడిపి సోదే వదిరాజమఠాధిపతి విశ్వవల్లభతీర్థ స్వామి శిష్యులతో సోమవారంఉదయం తిరుమలకు చేరుకుని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ సమ యంలో ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి డిప్యూటీ ఇఓ పి.హారీంధ్రనాథ్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దర్శనం ఏర్పాట్లుచేయించి వెంకన్న ఆశీస్సు లందజేశారు. రంగనాయకులమండపంలో శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు.

# సప్తగిరుల్లో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తుఫాన్ తీరందాటినా జోరువాన ఏడుకొండలను వీడలేదు. సోమవారం ఉదయం నుంచి బలమైన వాన కురుస్తోంది. మాండూస్ తుఫాన్ ప్రభావంతో తిరుమలలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదైంది. తిరుమలలో సగటువర్షపాతం 1360 మిల్లీమీటర్లు కాగా మాండూస్ తుఫాన్ కారణంగా గత నాలుగురోజులుగా భారీ వర్షాలు పడ్డాయి. దీంతో ఈ ఏడాది తిరుమలలో ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భండ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తినీటిసామర్థ్యంతో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాల్లో నీరు మరో ఏడాది పాటు అవసరాలకు సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది 1500 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. జలాశయాలన్నీ నిండుకున్నాయి. మాండూస్ తుఫాన్ తరువాత మళ్ళీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించడంతో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిస్తేగానీ జలాశయాలు గేట్లు తెరవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. సోమవారం ఉదయం నుంచి కూడా సాయంత్రం వరకు భారీగానే వర్షంకురిసింది. దీంతో టిటిడి ఇప్పటికే అప్రమత్తమైంది.

ఆలయ నాలుగు మాఢవీధుల్లో వర్షపు నీరునిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. రెండోఘాట్‌లో ఇప్పటికే అక్కడక్కడా మట్టి, చిన్నచిన్న రాళ్ళు జారిపడుతున్నాయి. అయితే ఎలాంటి అవాంతరాలు ఎదురు కాలేదు. సోమవారం ఉదయం కూడా తిరుమలలో జోరు వాన కురవడంతో భక్తులు చాలావరకు ఇబ్బందులు పడ్డారు.

కొండపై వాతావరణం బాగా మారింది. పొంగమంచుకు తోడు విపరీతమైన చలినెలకొంది. భక్తులు గదులు నుంచి వెలుపలకు రావడానికి వణుకుతున్నారు. మొత్తంమీద మాండూస్ తుఫాన్ తీరందాటి మూడురోజులు కావస్తున్నా జోరువాన తిరుమలను వీడటం లేదు. శేషాచలం కొండల్లో భారీగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు పరవళ్ళు సవ్వడులతో ప్రవహిస్తున్నాయి. మొదటిఘాట్‌లో అక్కగార్లగుడి వద్ద కొండల్లోంచి జాలువారుతున్న వరదనీటి ప్రవాహంతో భక్తులు అద్భుతదృశ్యానికి మంత్రముగ్ధులవుతున్నారు. అలాగే ఘాట్‌లో మాల్వాడిగుండం, కపిలతీర్థం జలాశయాలు హోరుగా పరవళ్ళుతో ప్రవహిస్తున్నాయి.



సోమవారం తిరుపతిలోని పోలీసు కార్యాలయంలో గతంలో ఎర్రచందనం నిందితులుగా ఉండి బెయిల్‌పై బయట వున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

# జీవన విధానంలో మార్పు తెచ్చుకోండి

## స్మగ్లింగ్‌లో పట్టుబడితే రూ.లక్ష జరిమానా

**తిరుపతి, డిసెంబరు 12 ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాలకారణాలతో గతంలో ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పాల్పడి నిందితులుగా ఉన్న మీరంతా జీవన విధానంలో మార్పు తెచ్చుకోవాలని, మీమీ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా ఉండేలా చూడాలని టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి హితవు చేశారు. తప్పుచేసి జైలు కెళితే మీ కుటుంబాలు ఇబ్బందుల్లో పడుతాయని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడితే లక్ష రూపాయలవరకు జరి మానా, జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. మళ్లీ ఈ నేరాలకు పాల్పడవద్దని తెలిపారు. తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్‌పిగా బాధ్యతలుచేపట్టిన చక్రవర్తి వినూత్న రీతిలో సోమవారం తిరుపతిలోని కపిలతీర్థం టాస్క్‌ఫోర్స్ పోలీసు కార్యాలయంలో గతంలో ఎర్రచందనం నిందితులుగాఉండి బెయిల్‌పై బయట వున్న వారిని పిలచి కౌన్సెలింగ్ నిర్వహించారు. స్మగ్లింగ్‌కు దూరంగా ఉండాలని, గతంలో చేసిన పొరబాట్లను మళ్లీ చేయకుండా జీవించాలని సూచించారు. ఎర్రచందనం కోసం సంప్రదించిన వారి వివరాలు అందజేయాలని, అటువంటివారికి ప్రోత్సహకాలు అందజేస్తామని తెలిపారు. నేరాలు చేసి జీవనం సాగించవద్దని, ఏదైనా చిన్న వ్యాపారాలు చేసుకుని ,కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని సూచించారు.

ఎర్రచందనం వృక్షాలు నరికి దుంగ లను తరలిస్తే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో నిందితులుగా ఉన్న మీరంతా మంచి వాతావరణంలోకి వచ్చి విధానం మార్చుకోవాలన్నారు. అనం తరం నిందితులను వారిపూర్తి సమాచారం తీసుకునిపంపారు. టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి చక్రవర్తి బాధ్యతలు చేపట్టాక వినూత్నరీతిలో స్మగ్లర్లకు హెచ్చ రికలు చేయడం కొంతవరకు సత్ఫలితాలు రాబట్టే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు.



# లోన్ యాప్‌ల అరాచకాలను అణచి వేయండి

## రాజ్యసభ జీరో అవర్‌లో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తక్షణ రుణం పేరుతో ఇన్‌స్టాంట్ లోన్ యాప్‌లు సాగిస్తున్న అరాచకాలు, వేధింపులు, బలవంతపు వసూళ్లను అణిచి వేయాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ జీరో అవర్‌లో సోమవారం ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ఆర్థిక అవసరాలతో ఇబ్బందులు పడే అమాయకులకు తక్షణమే రుణం ఇస్తామంటూ లోన్ యాప్‌లు ఆకర్షిస్తాయి. లోన్‌కోసం ఈయాప్ ద్వారా రిక్వెస్ట్ చేసిన వారి ఫోన్ నుంచి సున్నితమైన మెసేజ్‌లు, కాంటాక్ట్స్, ఫోటోలు, వీడియోలను సేకరించి వారికి రుణం మంజూరు చేస్తారు. రుణం మొత్తం చెల్లించిన తర్వాత కూడా అధిక మొత్తంలో వడ్డీ, ఇతర చార్జీలు బకాయిపడినట్టుగా చూపిస్తారు. బకాయిలు చెల్లించడానికి నిరాకరించే రుణగ్రహీతలను బ్లాక్ మెయిల్ చేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడటం ఈ లోన్‌యాప్‌లు అవలంభించే విధానమని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ లోన్‌యాప్‌లు అత్యధికంగా చైనా నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆమోదం లేకుండానే ఈలోన్ యాప్‌లు యథేచ్ఛగా తమ అక్రమ ఫైనాన్స్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఇలాంటి లోన్ యాప్‌ల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్, నిర్భంద వసూళ్ళ కారణంగా రుణ గ్రహీతలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు వెలుగు చూడటంతో ప్రభుత్వం వెంటనే లోన్ యాప్ ఏజెంట్లను అరెస్ట్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంది. ఇలాంటి సైబర్ నేరాల విషయంలో తక్షణమే స్పందించేందుకు వీలుగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించింది. ఇన్‌స్టాంట్‌లోన్ యాప్‌లను అణచివేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు సెంట్రల్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌తో కలిసి పని చేస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు.

అమాయక ప్రజల జీవితాలతో అవి చెలగాటం ఆడుతున్నాయి. వేధింపులు, బెది రింపులతో రుణగ్రహీతలను తీవ్రమైన మనోవ్యధకు గురిచేస్తూ అనేక సందర్భాలలో వారు ఆత్మహత్య లకు పాల్పడేలా పురిగొల్పుతున్నాయి. కావున ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ మంత్రి జోక్యం చేసుకుని గూగుల్ ప్లేస్టోర్, యాప్‌స్టోర్‌లో వాటిని నిషేధించాలని కోరారు.

# కార్మికోద్యమవృద్ధికై రాజీలేని పోరాటాలు చేపట్టాలి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు పిలుపు




సిఐటియు జిల్లా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు.

**తిరుపతి ప్రెస్‌క్లబ్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో కార్మికోద్యమవృద్ధికై రాజీలేని పోరాటాలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యశోదనగర్‌లోని ఎంబి.భవన్ నందు రెండవ రోజు జరిగిన సిఐటియు జిల్లా ప్రతినిధుల సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో కార్మిక సమస్యలు తీవ్రతరం అయ్యాయని, ప్రశ్నించే వారిని వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. టిటిడి, రైల్వే, విద్యుత్, భారీ పరిశ్రమలలో కార్మికుల హక్కులు హారించబడుతున్నాయని వాపోయారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అణచివేత ధోరణి మరింత ఎక్కువయిందన్నారు. 15 ఏళ్ల కిందట కనీస వేతనాల నిర్ణయం జరిగిందని, అయితే నేటికీ 70 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల పెంపుదల జరగలేదని అన్నారు. ఆఖరికి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల్లో సైతం కార్మికులకు న్యాయం జరగకపోవడం, వేతనాలు పెరగకపోవడం కడు శోచనీయమన్నారు. కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి దుర్మార్గంగా ఉందన్నారు. దేశంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్‌రెడ్డి ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేక వైఖరిని అవలంభించడం చూస్తుంటే..2 లక్షల 40 వేలమంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను తొలగించాలన్న ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒకే గూడు కింద పనిచేస్తున్న టిటిడి అటవీ కార్మికులు 362 మందిలో 162 మందిని పర్మినెంట్ చేసి మిగిలిన 200 మందిని పక్కన పెట్టడం వారి హక్కులను కాలరాయడమేనని, ఒక ధార్మిక సంస్థ చేయాల్సిన పనేనా అని ప్రశ్నించారు. తిరుపతి జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో లక్షలాది మంది వలస కూలీలు పని చేస్తున్నారని, వీరికి ఎవరికీ చట్టాలు వర్తించడం లేదని, శ్రమ దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు.

అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి గత మహాసభ నుండి నేటి వరకు నిర్వహించిన కార్యక్రమాల సమీక్షను, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో నేతలు కెఎన్‌ఎన్.ప్రసాదరావు, మల్లారపు నాగార్జున, పద్మలీల, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్‌కుమార్, కోశాధికారి జి.బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పౌరసత్వం వైపు ఆసక్తి చూపిస్తున్న భారతీయులు

**విజయవాడ, డిసెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయులు విదేశీపౌరులుగా స్థిరపడేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు. అమెరికా, లండన్ వంటి దేశాలకు వెళ్లిన భారతీయులు ఆయా దేశాల పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ దేశాల్లో ఇప్పటికే భారతీయ మూలాలున్న వారి సంఖ్య పెరుగుతుండగా, సమకాలీన పరిణామాల్లో కొత్తగాకుడా ఆ దేశాల పౌరసత్వం వైపే ఇండియన్స్ మొగ్గు చూపుతున్నారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుత శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం పలువివరాలు తెలిపింది. భారత పౌరసత్వాన్ని వదులుకున్న వారి సంఖ్యను చెప్పింది. ఇదే సమయంలో భారత పౌరసత్వాన్ని పొందిన విదేశీ పౌరుల సంఖ్యను కూడా తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ వరకు ఎంత మంది భారతీయులు దేశ పౌరసత్వాన్ని వదులుకున్నారనే సమాచారాన్ని వివరించింది. అంతే కాకుండా గత కొన్నేళ్లుగా అక్టోబరు 31 నాటికి దేశ పౌరసత్వం వుదులుకున్న భారత పౌరుల సంఖ్యను వెల్లడించారు. గడచిన సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబరు నాటికి అత్యధికంగా 1.83 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు స్పష్టం చేశారు.

2015లో 1.31 లక్షలమంది, 2016లో 1.41 లక్షల మంది, 2017లో 1.33 లక్షల మంది, 2018లో 1.34 లక్షల మంది, 2019లో 1.44 లక్షల మంది, 2020లో 85వేల మంది, 2021లో 1.63 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు సభకు వివరించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆప్ఘనిస్తాన్ దేశాలకు చెందిన వందలాది మంది పౌరులు భారత పౌరసత్వాన్ని పొందినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు భారత విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధనర్ రాత పూర్వక సమాధానం ఇచ్చారు.

# రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీల్లో జగ్గయ్యపేట భవ్యశ్రీ ప్రతిభ

**జగ్గయ్యపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఘట్టమనేని భవ్యశ్రీ ప్రతిభ ప్రదర్శించి బహుమతి సాధించింది. స్ఫూర్తి కల్చరల్ అకాడమి వారు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీల్లో పాల్గొన్న భవ్యశ్రీ తృతీయ బహుమతి సొంతం చేసుకుంది. ఈసందర్భంగా నిర్వాహకులు జ్ఞాపిక, నగదు బహుమతితోపాటు ప్రశంశా ప్రతాన్ని బహూకరించారు.

రాంకో సిమెంట్స్ వారి ఎస్‌ఎస్‌ఆర్‌విఎంలో 8 స్టాండర్డ్ చదువుతున్న భవ్యశ్రీ నందిగామకు చెందిన నాట్యాచారిణి తోట వెంకట నిర్మల వద్ద నృత్య శిక్షణ పొందింది.

# పూర్తి కాని పనులు, పొంచి ఉన్న ప్రమాదం

## స్వర్ణముఖి ఆధునీకరణలో జాప్యం: వరదలతో సతమతం



శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి నది కరకట్ట వర్షానికి కోతకు గురైన దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. ఇక్కడ జీవనదిగా స్వర్ణముఖి నది ఉత్తర వాహినిగా ప్రవహిస్తుంది. అందుకే ఈ దివ్యక్షేత్రం దక్షిణ కైలాసంగా మారింది. 2019లో జరిగిన ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో గెలిచిన ఆయన శ్రీకాళహస్తి కి అందం కల్పిస్తున్న స్వర్ణముఖిని ఆధునీకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపధ్యంలో ఆయన తుడా పాలకులను ఒప్పించి మొదటిదశలో రూ.7.5కోట్లు వెచ్చించి ఓ వైపు ఆధునీకరించుటకు చర్యలు తీసుకున్నారు. పనులు చేపట్టారు. తుడా ఇంజనీరింగ్ విభాగాలతో ఆధునీకరణ పనులు చేపట్టారు. అయితే పనుల నిర్వహణలో జాప్యం నేడు శాపంగా మారింది. నవంబర్ వరకు వర్షాభావంతో తల్లడిల్లిన ప్రజలకు డిసెంబర్ నెలలో చోటు చేసుకున్న మాండడూస్ తుఫానుతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్వర్ణముఖి నదికి వరద వచ్చింది. మూడు రోజులుగా ఎడతెరపి లేని వానలతో నదదిలోకి వరద వస్తుంది. మొదటి రెండు రోజులు పరిమితంగా నీరు వచ్చింది. కానీ సోమవారం నీటి మట్టం పెరిగింది. దాంతో కరకట్టకు నిర్మించిన గోడపైకి నీరుచేరేప్రమాదం చోటు చేసుకుంది.

శ్రీకాళహస్తిస్వర్ణముఖి నది ఆదునీకరణ పనుల్లో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి పనులు నత్తనడకన నడుస్తున్నాయి. పురాతన కాలం నాటి కరకట్టను తవ్వేసారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో లేక అధికారుల ఉదాసీన వైఖరో పనులుజరగలేదు. వర్షాలకు మట్టి కట్ట కరిగిపోతుంది. ఈ కట్ట కరిగిపోతే పక్కనే ఉన్న సుమారు 200 ఇళ్ళ దర్గాకాలనీకి ముప్పు పొంచి ఉంది, అయితే అధికారులు ఎందుకో పట్టించుకోవటం లేదు. పనుల నిర్వహణ సమయంలో అధికారుల నిర్లక్ష్యం నేడు శాపంగా మారింది. ఆధధునీకరణ మాట దేవుడెరుగు ఏదైనాజరిగితే 200ఇళ్ల నీటిలో తేలియాడే పరిస్థితి చోటు చేసుకుంది. పాలకులు ఈ ప్రమాదాన్ని గుర్తించాలి. ఇప్పటికైనా కరకట్ట పనులపై దృష్టి సారించాలి.

# ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్న సిఎం



**వేంపల్లె, డిసెంబరు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లూటీ చేస్తున్నారని పిసిసి మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి సోమవారం మండిపడ్డారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వట్లేదుకానీ రోజుకో సలహాదారుడిని నియమించి ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి దాదాపు రూ.100కోట్లు ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్నారని పేర్కొన్నారు. అత్త సొత్తు అల్లుడికి దానం చేసినట్లు ఉందని ముఖ్యమంత్రి జగన్ వైఖరి అని తులసిరెడ్డి విమర్శించారు. కడప జిల్లా వేంపల్లెలో తులసిరెడ్డి మీడియాతో మాట్లాడారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు జీతాలు ఇచ్చేందుకు దిక్కులేదు కానీ.. ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారన్నారు. రోజుకో సలహాదారుడికి నెలకు సుమారు రూ.5లక్షల ఖర్చు, సొంతపత్రిక సాక్షి టీవీలో ప్రకటనల కోసం ఏడాదికి దాదాపు రూ.100కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్నారన్నారు. మరోవైపు సంవత్సరానికి రూ.100కోట్లతో గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి సాక్షిపత్రిక పంపిణీ చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టని ఎద్దేవా చేశారు.

వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలు లక్షలు, కోట్లమంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# తుఫాన్ పరిజ్ఞానం ఇంకెప్పుడు?

మానవుడు సాంకేతికంగా ఎంతో పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. ప్రస్తుతం తమిళనాడు, తెలుగు రాష్ట్రాలతో సహాజనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నమాండౌస్ తుఫాన్ భారీ నష్టాన్ని చేకూర్చింది. పెనుతుఫాన్ రూపంలో వచ్చిన మాండౌస్ పెనుముప్పు కేవలం ప్రకృతి కొంతమేరకు కరుణించడంతో తన ఉధృతిని తగ్గించుకొని తుఫాన్‌గామారి తీరాన్ని దాటిపోయింది. ప్రకృతి ఏ మాత్రం కన్నెర్ర చేసినా కోలుకోలేని దెబ్బతగిలి ఉండేది. వేలాది కోట్ల రూపాయల విలువైన పంటలు, ఆస్తులతో పాటు అనేకమంది ప్రాణాలునీటిలో కలిసిపోయి ఉండేవి. అయినా కొంత బలహీనపడిన తర్వాత కూడా అది కలిగించిన నష్టం అంతాఇంతా కాదు. అరడజన్ మంది ప్రాణాలతోపాటు లక్షలాది ఎకరాల్లో పంటలకు అపార నష్టం చేకూర్చింది. అసలు ఈ సీజన్‌లో వర్షాలు ఊహించని విధంగా కురిశాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి మొదలైన వర్షాలు ఎడతెరపిలేకుండా కురవడంతో వాగులు, వంకలు, నదులు పొంగి ప్రాజెక్టులన్నీ కళకళలాడుతున్నాయి. మొన్నటివరకు వర్షాలు కావాలని వరుణదేవుడికి ప్రార్థనలు చేసిన రైతులే వర్షాలు వద్దు అంటూ పూజలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఈ మాండౌస్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలతో ముఖ్యంగా పంటలకు భారీ నష్టం జరిగింది. పెట్టుబడులు అన్నీ పెట్టి, నోటికి అందుతున్న దశలో పంటలు నీటిపాలు కావడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. మోకాలు లోతు నీటిలో మునిగిన పంటలను కాపాడుకోవడానికి వారు చేస్తున్న ప్రయత్నాలు చూస్తే ఆవేదన కలగకతప్పదు. అయితే అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు తప్ప ఈ మాండౌస్ తుఫాన్ బారినపడకుండా ప్రజలను కాపాడేందుకు నష్టాలను సాధ్యమయ్యేంతవరకు తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చేసిన కృషిని తక్కువ చేయలేం. ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఎవరు అధికారంలో ఉన్నా బాధితులందరిని అన్ని విధాలుగా ఆదుకోవడం అనేది మానవ మాత్రులకు సాధ్యమయ్యే పనికాదు. అయితే రాజకీయాల ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమైపోయాయి. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి విమర్శించడమే కర్తవ్యంగా భావించి ఆరోపణలు గుప్పించవచ్చు. అదే అధికారంలో ఉన్నాం గనుక ప్రభుత్వం చేసే అన్ని పనులను సమర్థించుకోవచ్చు. కానీ వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలియకుండాపోవు. ఎందుకోఏమోకానీ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించడం కొందరికి రివాజుగా మారిపోయింది. దోమకుట్టినా ప్రభుత్వ బాధ్యత చేస్తూ ఇష్టానుసారంగా విమర్శించడం అలవాటుగా మారిపోతున్నది. అపరిశుభ్రత వల్ల ఇబ్బందులు ఏర్పడితే పాలకులపై విమర్శలు ఎక్కుపెట్టడం ఎంతవరకు సమంజసమో బాధ్యతకలిగిన పౌరులు ఆలోచించాలి. ప్రభుత్వానికి బాధ్యత లేదని చెప్పడం లేదు. కానీ ఎంతవరకు ఎన్నిపనులు చేయగలుగుతుందో ఆలోచించగలగాలి. గతంలో తోటి ప్రజలు కష్టాల్లో ఉంటే వారిని ఆదుకునేందుకు ప్రజలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, మరెన్నో సంఘాలు తమకుతాముగా ముందుకు వచ్చిన చేతనైనంత సహాయం అందించేవారు. మేము ఉన్నాం, అధైర్యపడకండి అని వచనాలు పలికేవారు. ఇప్పుడులేరని కాదు. రానురాను తగ్గిపోతున్నారు. రికార్డుల్లో మాత్రం స్వచ్ఛంద సేవాసంస్థలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. పత్రికా ప్రకటనలకే పరిమితమవు తున్నాయి. తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులు వీయడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో కోతకువచ్చిన వరిపంట నేలకు వాలి నీటిలో నానుతుంది. కొన్ని ప్రాంతాల్లో మొలకలు వస్తున్నాయి. కోత కోయించి ఆరబెట్టిన ధాన్యం అక్కడక్కడ తడిసింది. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, అన్నమయ్య, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో తుఫాన్ ప్రభావం తీవ్రంగానేఉంది. దాదాపు రెండు లక్షల ఎకరాలకుపైగాపంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. అరటి, బొప్పాయి లాంటి పంటలకుకూడా భారీగా నష్టం వాటిల్లింది. మొత్తంపెట్టుబడి అంతా నీటి పాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలతో భారీగానే నష్టంజరిగింది. ఇక ఈ తుఫాన్‌ప్రభావంతో మరో రెండు రోజులపాటు వర్షాలు ఉన్నాయనే వాతావరణశాఖ హెచ్చరికలతోరైతులు ఆందోళన చెందుతున్నారు. కోస్తాతీరానికే తుఫాన్‌ల తాకిడి ఎక్కువగా ఉంటున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. కారణాల గూర్చి శాస్త్రజ్ఞులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. బంగాళాఖాతంలో తుఫాన్‌ల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నాయి. అరేబియా సముద్రంలో ఒక్క తుఫాన్‌వస్తే బంగాళాఖాతంలో నాలుగుకుపైగా తుఫాన్‌లు వస్తున్నాయి. ఈ తుఫాన్‌లలో కొన్ని పెను తుఫాన్‌లుగా మారి ధనధాన్యాలతో తులతూగే పల్లెసీమలను మరుభూములుగా మారుస్తున్నాయి. అన్నింటికంటే మించి 1977నవంబరు 19న సంభవించిన తుఫాన్ ధాన్యాగారమైన దివిసీమను దిక్కులేని శవాల సీమగా మార్చింది. వేలాదిమంది ప్రాణాలను నీటిలో కలిపింది. ఇప్పటికీ ఆ బీభత్సం మరిచిపోలేకపోతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అంతటి పెనుతుఫాన్‌అంతకు ముందుకానీ, ఆ తర్వాతకానీ రాలేదని చెప్పొచ్చు. గంటకు రికార్డుస్థాయిలో 260కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఆనాటి నుంచి కోస్తాప్రాంతంలో తుఫాన్ వస్తుందంటేనే గడగడలాడిపోతున్నారు. ఏదిఏమైనా ఈతుఫాన్‌ల ఉధృతిని, కదలికలను నియంత్రించే మరింతశాస్త్ర పరిజ్ఞానం లభించేవరకు ఈ కష్టనష్టాలు తప్పవేమో.

> శారీరక అనారోగ్యం ఔషధం వలన ఉపశమిస్తే, మానసిక అనారోగ్యం పెద్దలను సేవించడం వలన ఉపశమిస్తుంది.



ఎక్కిరాల కృష్ణమాచార్య

> నిజాయితీగల రాజకీయవేత్త అమ్ముడుపోయినప్పటికీ, అమ్ముడుపోనట్లుగానే కన్పిస్తాడు.



సైమన్ హేమరన్

# మూడు రకాల ఫలితాలిచ్చిన మూడు ఎన్నికలు

**ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో కంటే తెలంగాణలో బిజెపి రాజకీయంగా సానుకూలమైన వాతావరణం కనిపిస్తుందనేది మునుగోడు ఉప ఎన్నిక రుజువు చేసింది. కాబట్టి బిజెపి తెలంగాణలో గెలవడం ద్వారా దక్షిణాదిలో విస్తరణకు జాతీయ స్థాయిలో కెసిఆర్ ద్వారా జాతీయ ప్రత్యామ్నాయ ప్రయత్నాలకు ఏకకాలంలో అడ్డుకట్ట వేయొచ్చనే లక్ష్యంతో బిజెపి ముందుకెళుతుంది. హిమాచల్‌ప్రదేశ్ విజయం కాంగ్రెస్‌పార్టీకి కూడా గెలుపుపై నమ్మకం కలిగించవచ్చు. కాబట్టి టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌గా మారిన అధికారపార్టీ అటు బిజెపిని ఇటు కాంగ్రెస్‌ని ఎలాఅడ్డుకొని మూడోసారి అధికారంలోకివస్తుందో 2023 రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి.**

డాక్టర్ తిరునహరి శేషు

గుజరాత్ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు వెలువడిన దరిమెల మూడు ఎన్నికలు మూడు ఫలితాలు మూడు పార్టీలు విజేతలు అన్న చందంగా కనిపిస్తున్నాయి. మూడు చోట్ల మూడు రకాలైన ఫలితాలు వెలువడటం ఒకింత ఆశ్చర్యమే. గుజరాత్‌లో బిజెపి, హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఢిల్లీ మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీలు విజయ ఢంకా మోగించాయి. ఈ మూడు ఎన్నికల ఫలితాలు మూడు పార్టీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు. మూడు పార్టీలు భవిష్యత్తు ఎన్నికలకు తమ వ్యూహాలను రూపొందించుకోవడానికి, మార్చుకోవడానికి ఈ ఎన్నికలు దోహదపడతాయి. బిజెపి కీలకమైన గుజరాత్‌నీ మరొకసారి నిలబెట్టుకున్నా, హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ చేజిక్కింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొదటిసారి ఆమ్ ఆద్మీ పార్టీ పాగా వేయడంతో ఈ మూడు ఎన్నికలు మూడు పార్టీలతో ఒకవైపు ఆశలు రేకెత్తిస్తే మరొకవైపు ఒకింత నిరాశన మిగిల్చాయనే చెప్పాలి. ఈ ఎన్నికలు దేశ రాజకీయాలను పెద్దగా ప్రభావితం చేసేవి కాకపోయినా బిజెపి అగ్ర నాయకులు నరేంద్రమోడీ, అమిత్‌షా, జెపి నడ్డాలు ప్రాతినిధ్య వహించే రాష్ట్రాలు కావడం, అదే విధంగా 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీలు తమ బలాన్ని అంచనా వేసుకోవడానికి ఉపయోగపడతాయనడంలో సందేహం లేదు. గుజరాత్ శాసనసభ ఎన్నికలలో బిజెపి వసరుగా ఏడోసారి విజయం సాధించి పశ్చిమ బెంగాల్‌లో ఏడు పర్యాయాలు విజయం సాధించిన సిపిఎం పార్టీ రికార్డుని సమం చేసింది. గుజరాత్ చరిత్రలో 156 శాసనసభ స్థానాలలో గెలిచిసరికొత్త రికార్డు సృష్టించిందనే చెప్పాలి. 2002లో బిజెపి 127 స్థానాలలో జయకేతన ఎగురవేసింది. కానీ ప్రస్తుతం జరిగిన ఎన్నికల ఫలితాలలో తన రికార్డును తానే అధిగమించి 1985లో మాధవ్‌సింగ్ సోలంకి నాయకత్వంలో కాంగ్రెస్ గెలిచిన 149 స్థానాల రికార్డును బిజెపి అధిగమించి తన సత్తాచాటిందనే చెప్పాలి. ఎన్నికలకు ముందే గుజరాత్‌లో బిజెపి విజయం ఖరారైంది. గుజరాత్‌లో బిజెపికి ఓట్ల వర్షం కురిసింది అని చెప్పాలి. కాంగ్రెస్ కేవలం 17స్థానాలకి, ఆమ్ ఆద్మీ పార్టీ ఐదు స్థానాలకే పరిమితమై ప్రధాన ప్రతిపక్షహోదాను కూడా పొందలేకపోయాయి. 27 సంవత్సరాలుగా గుజరాత్‌ను పాలిస్తున్న బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని రికార్డుస్థాయి విజయం సాధించిందనే చెప్పాలి. డబుల్ ఇంజన్ సర్కార్‌ని గెలిపించాలని మోడీ విజ్ఞప్తికి ప్రజలు సానుకూలంగా స్పందించినట్లే కనపడుతుంది. ఆమ్ ఆద్మీ పార్టీ, ఎంఐఎం పార్టీలు కాంగ్రెస్ ఓట్లని చీల్చడం, కాంగ్రెస్ పార్టీ నుండి పటీదార్ ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్ గిరిజన నాయకులు మోహన్‌సింగ్‌రిద్వానా ఆశ్విన్ కొత్వాలు లాంటి బలమైన గిరిజన నేతలు బిజెపిలోకి ఎన్నికలముందు ఫిరాయించడంబిజెపిని విజయతీరాలకు చేర్చిందనే చెప్పాలి. గ్రామీణ, పట్టణ ఓటర్లు ఆదివాసీలు, దళితులు, పటిదారులు గంపగుత్తుగా బిజెపివైపునకు మళ్లడంతో గుజరాత్‌లో బిజెపి తిరుగులేని విజయం సాధించింది. యువత మధ్యతరగతి వర్గాలు మహిళలు బిజెపికి ఓటు వేయడం వలన గుజరాత్‌లో బిజెపి రికార్డుస్థాయి విజయాన్ని దక్కించుకున్నది. గుజరాత్‌లో బిజెపి విజయం, హిమాచల్ ఓటమిని మరిపించిందనే చెప్పాలి. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో గెలవలేదు. బీహార్, పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా మణిపూర్, పంజాబ్, గుజరాత్ లాంటి తొమ్మిది రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికలు జరిగితే ఏఒక్క రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ గెలవలేదు. కానీ ఎడారిలో




ఎండమావిలాగా హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెస్‌కి విజయం దక్కింది. వెంటిలేటర్‌పై ఉన్న కాంగ్రెస్‌కు హిమాచల్ విజయం ఆక్సిజన్ లాగా పనిచేయబోతుంది. 1993 నుండి ఏ పార్టీ హిమాచల్‌ప్రదేశ్‌లో వరుసగా అధికారంలోకి రాలేదు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపిని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. మార్చాల్సింది ప్రభుత్వాన్ని కాదు సంప్రదాయాన్ని అనే బిజెపి నినాదం భారతీయ జనతాపార్టీకి హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలలో పెద్దగా కలిసి రాలేదు. వీరభద్రసింగ్ లాంటి బలమైన నాయకుడు లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ, సచిన్ పైలెట్‌ల ప్రచారంతో హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపిని ఓడించగలిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో మాత్రమే అధికారంలో ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ ఖాతాలోకి మరొక రాష్ట్రం చేరబోతుంది. హిమాచల్‌ప్రదేశ్ విజయం ఒకరకంగా కాంగ్రెస్ పార్టీలో బిజెపిని ఓడించి మేము కూడా గెలవగలుగుతామనే నమ్మకాన్ని కలిగించే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఇక్కడ కాంగ్రెస్‌కి బిజెపికి ఓట్ల వ్యత్యాసం కేవలం ఒక శాతం కంటే తక్కువే. కాంగ్రెస్ దురదృష్టం ఏంటంటే గుజరాత్‌లో బిజెపి విజయం ముందు హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం వెలవెలపోయింది. అలాగే 70లక్షల ఓటర్లు రెండు కోట్ల జనాభా ఉన్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌పై మొదటిసారి ఆమ్ ఆద్మీ పార్టీ జెండా ఎగరవేసింది. గత 15 సంవత్సరాలుగా బిజెపి ఆధీనంలో ఉన్న ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్‌ని ఆప్ ఎగరేసుకుపోవడం బిజెపిని నిరాశపరిస్తే ఆమ్‌ఆద్మీపార్టీ ఢిల్లీ రాజకీయాలలో తన స్థానాన్ని పదిలపరచుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ గెలిచినా లోక్‌సభ ఎన్నికలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తూవచ్చింది. కానీ ఢిల్లీ కార్పొరేషన్‌లో 15 సంవత్సరాల బిజెపి పాలనకు తెరదించుతూ ఆమ్ ఆద్మీ పార్టీ గెలవటం రాజకీయంగా కలిసివచ్చే అంశమే. ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి ఓడిపోయినా గతంలో కంటే బిజెపికి మూడు శాతం ఓట్లు అదనంగా వచ్చాయి. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలలో మూడవ పక్షంగా ఎదగాలనే ఆప్ లక్ష్యం నెరవేరకపోయినా ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ నాలుగు రాష్ట్రాలలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆరు శాతంకంటే ఎక్కువ సీట్లు సాధించడం వలన ఆప్ జాతీయ పార్టీగా గుర్తింపు దక్కించుకోవడం ఆ పార్టీ రాజకీయంగా మరొక మైలురాయిని అధిగమించిందనే చెప్పాలి. పంజాబ్‌లో విజయం సాధించినట్లుగానే గుజరాత్‌లో కూడా ఆమ్ ఆద్మీపార్టీ విజయం సాధించిఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ దేశంలో ఒక బలమైన రాజకీయ పార్టీగా ఎదిగే అవకాశం ఉండేది. కానీ గుజరాత్ ఎన్నికలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలపై నీళ్లు చల్లినట్లుగానే భావించాలి. గుజరాత్‌లో బిజెపి సాధించిన అప్రతిహత విజయం తెలంగాణలోని బిజెపి పార్టీ శ్రేణులకు కచ్చితంగా ఉత్సాహాన్ని ఇస్తుందని చెప్పాలి. గెలుపుకోసం గుజరాత్‌లో అనుసరించిన వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేసే అవకాశం లేకపోలేదు. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికే అధికారంలో ఉన్న కర్ణాటకతోపాటు తెలంగాణలో కూడా పాగా వేయాలని బిజెపి వ్యూహాలను రూపొందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో కంటే తెలంగాణలో బిజెపి రాజకీయంగా సానుకూలమైన వాతావరణం కనిపిస్తుందనేది మునుగోడు ఉప ఎన్నిక రుజువు చేసింది. కాబట్టి బిజెపి తెలంగాణలో గెలవడం ద్వారా దక్షిణాదిలో విస్తరణకు జాతీయ స్థాయిలో కెసిఆర్ ద్వారా జాతీయ ప్రత్యామ్నాయ ప్రయత్నాలకు ఏకకాలంలో అడ్డుకట్ట వేయొచ్చనే లక్ష్యంతో బిజెపి ముందుకెళుతుంది. హిమాచల్‌ప్రదేశ్ విజయం కాంగ్రెస్‌పార్టీకి కూడా గెలుపుపై నమ్మకం కలిగించవచ్చు. కాబట్టి టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌గా మారిన అధికారపార్టీ అటు బిజెపిని ఇటు కాంగ్రెస్‌ని ఎలాఅడ్డుకొని మూడోసారి అధికారంలోకివస్తుందో 2023 రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి. గుజరాత్‌లో బిజెపి గెలుపు, మోడీ గెలుపుగా మోడీ ప్రభను మరింత పెంచితే హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఓటమి మోడీపై గాని, బిజెపిపై గాని పడకుండా చూడటంలో బిజెపి వ్యూహకర్తలు విజయం సాధించారనే చెప్పాలి. అదే సమయంలో హిమాచల్‌ప్రదేశ్ గెలుపు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గెలుపు కాంగ్రెస్ ఆమ్ ఆద్మీపార్టీలకు రాజకీయ మైలేజీని తీసుకురాలేకపోయాయి అనే చెప్పాలి. ●

# దళితబంధులో దళారుల పాత్ర అధికం!

ఈదునూరి మహేష్

దళితుల జీవితాల్లో వెలుగులు నింపి, ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'దళితబంధు' పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి, ప్రయోగాత్మకంగా మొదటి దఫాలో 100 యూనిట్లను ప్రతి నియోజకవర్గానికి అందించి విజయవంతం సాధించింది. ఇటీవలె సిఎం కెసిఆర్ రెండవ దఫాకు సంబంధించిన ప్రణాళికలు డిసెంబరులోనే రూపొందించాలని సూచించారు. ఇదే అదునుగా భావిస్తున్న పలువురు దళారులు దళిత బంధు పేరుతో అక్రమ వసూళ్లు చేస్తూ, ప్రతీ యూనిట్‌కు లక్షల్లో బేరసారాలు చేస్తున్నారు. అమాయక ప్రజలను అత్యాశలకు ఉసిగొల్పుతూ, తాము చెప్పిందే వేదంగా దళితబంధు ఎంపికలు కొనసాగుతాయని, తామే నిర్ణయవిధేయులంటూ నమ్మిస్తుండటంతో చేసేదేమీ లేక అమాయక ప్రజలు నష్టపోతున్నారు. ప్రతి యూనిట్‌కు 50వేల నుండి సుమారు మూడు లక్షల వరకు బేరాలు కుదిర్చి ముందస్తుగా చేతి ఖర్చులకంటూ 20వేల నుండి 30వేల వరకు గుంజుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో వేచి చూస్తున్న లబ్ధిదారులను దళారీల బెడద తీవ్రంగా వేధిస్తుంది. యూనిట్ ఎంపిక కోసం అవసరమైన అర్హతలు ఉన్నా, మధ్య దళారుల మాయమాటలతో బేజారవుతూ, అయోమయస్థితిలో లబ్ధిదారులు ఆగమవుతున్నారు. దళితబంధు పథకంలో లబ్ధిని చేజిక్కించుకునేందుకుగాను ముందుగా తమకు డబ్బులు చెల్లిస్తేనే యూనిట్ అందుతుందని దళారులు లబ్ధిదారులను హెచ్చరిస్తున్నారు. దీంతో ఖంగుతింటున్న లబ్ధిదారులు దళారులకు డబ్బులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక దిగాలు చెందుతూ, దళారీల మాయమాటలకు ఆకర్షితులై, బంధువులు, స్నేహితుల వద్ద వడ్డీలకు తీసుకుని మరీ దళారీల ఉచ్చుకు బలైపోతున్నారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ ఆదేశానుసారం అర్హులైన లబ్ధిదారులకే యూనిట్ అందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పక్కా ప్రణాళికల అమలుతో పైరవీలకు చెక్‌పెట్టాలి. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రత్యేక బృందం ఆయా యూనిట్‌లకు లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి, అర్హులైన అభ్యర్థులనే లబ్ధిదారులుగా గుర్తించి, పథకం సద్వినియోగం అయ్యేలా కృషి చేయాలి. దళితబంధులో లబ్ధిదారుల దరఖాస్తు చేసుకున్న ఆయా యూనిట్లలో గల సంబంధిత అనుభవం, శిక్షణలేని లబ్ధిదారులు అవగాహనలేమితో నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ లక్ష్యం నీరుగారే అవకాశం ఉంది. కనుక లబ్ధిపొందే లబ్ధిదారులు ఆయా యూనిట్‌కు సంబంధించిన తగిన అనుభవం, వివిధ అర్హతలతో ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ శిబిరాలు అందించే సంబంధిత అర్హత పత్రాలను తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా సంబంధిత బోర్డు నుండి గుర్తించబడిన కార్మికులకు కొంత శాతం రిజర్వుడిగా గుర్తించి, యూనిట్ లబ్ధిదారుడిగా ఎంపిక చేస్తే తనకున్న అనుభవంతో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకుని, పథకం ముఖ్య ఉద్దేశాన్ని చేరుకుంటారు. లబ్ధిదారుల ఎంపికలో నియమ నిబంధనలను అనుసరిస్తూ, లబ్ధిదారుల ఎంపికలో వివిధ దళారులకు అవకాశం కల్పించకుండా అర్హత, అనుభవం, కలిగిన వ్యక్తులకే దళితబంధులో అవకాశం కల్పించాలి. ●

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలం

డా.యం. సురేష్‌బాబు

ఏపిలో ఆర్థిక కష్టాలు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు, తీసుకున్న రుణాలకు వడ్డీల చెల్లింపులకు నిధులకోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది. అయితే బిల్లుల చెల్లింపులను పూర్తిగా పక్కన పెట్టేసింది. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఎప్పటి నుంచో బిల్లులు నిలిపివేసింది. పెద్ద కాంట్రాక్టర్లకు మూడు నెలల నుంచి చిల్లి గవ్వకూడా ఇవ్వలేదు. బిల్లులు రాక చిన్న కాంట్రాక్టర్లు ఇప్పటికే పనులు నిలిపివేశారు. పెద్ద కాంట్రాక్టర్లు కూడా కొన్ని ప్రాజెక్టులదగ్గర వారం రోజుల నుంచి పనుల్లో స్పీడ్ తగ్గించారు. మరికొన్ని ప్రాజెక్టుల దగ్గర పనులను పూర్తిగా నిలిపివేశారు. గోదావరి, పెన్నా నదుల అనుసంధానానికి సంబంధించి దాదాపు నాలుగువేల కోట్ల రూపాయల విలువ చేసే ఈ పనులకు సంబంధించి మూడు సంస్థలు పనులు ప్రారంభించారు. చేసిన పనులకు కూడా బిల్లులు రాకపోవడంతో ఈ మూడు సంస్థలు పనులను నిలిపివేశాయి. వేదాద్రి ఎత్తిపోతల పథకం పనులను మెగా ఇంజినీరింగ్ దక్కించుకుంది. టిడిపిప్రభుత్వ హయాంలో రూపొందించిన ఈ పథకానికి రివర్స్ టెండరింగ్ పేరుతో 489కోట్ల రూపాయల వ్యయంతో మళ్లీ అదే కాంట్రాక్టర్‌కి పనులు అప్పగించారు. ఈ పథకం నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి పనులు జరగలేదు. కాంట్రాక్టు సంస్థ అక్కడ ఉన్న మిషనరీని కూడా తీసుకెళ్లిపోయింది. స్థలం సేకరించి ఇవ్వాల్సిన ప్రభుత్వం సహాయ నిరాకరణ చేయడంతో నిర్మాణ సంస్థే స్థానిక రైతుల నుంచి ఐదు ఎకరాల కొనుగోలు చేసింది. నిర్మాణపనులు చేపట్టేందుకు రంగం సిద్ధంచేసింది. అయితే బిల్లులు ఏమీ రాకపోవడంతో పనులను నిర్మాణసంస్థ దాదాపు నిలిపివేసింది. ప్రస్తుతం అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఏపి ప్రభుత్వం ఉంది. బిల్లుల కోసం కాంట్రాక్టర్లు అడిగినా అధికారుల నుంచి సరైన స్పందన లేదు. ఇంతవరకు ముఖ్యమంత్రితో సన్నిహితంగా ఉండే కాంట్రాక్టు సంస్థలు కూడా కొన్నిప్రాజెక్టుల పనుల్లో వేగంతగ్గించాయి. మొత్తం ఏపిలో దాదాపు 25వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టు పనులు స్తంభించాయి. ప్రభుత్వం ఎవరికీ భయపడే పరిస్థితి కనిపించడం లేదు. భయం అనేది ఉంటే ఆ పరిస్థితి రాదు. ఆర్థిక పరిస్థితిని పరిశీలించాలి. సంక్షేమ పథకాలు పరిశీలన చేయాలి. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చుఉండాలి. ఖర్చు తగ్గట్టుగా ఆదాయం ఉండాలి. అన్నీ ఉచితం అనే ఆలోచనపై పరిశీలన చేయాలి. సంక్షేమం పేరుతో ఇవి ఓట్లు కొనే పథకాలే. వీటివల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి వృద్ధి చెందదు. ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి. అంటే పారిశ్రామిక అభివృద్ధికి తద్వారా ఉపాధి అభివృద్ధికి కృషి చేయాలి. డబ్బులు పంచుతున్నాం. ఎన్నికల్లో గెలుస్తున్నాం అనుకోవచ్చు. డబ్బులు అందని కుటుంబాలు అసంతృప్తి చెందుతాయి. డబ్బులు అందుకున్న కుటుంబాలలో కూడా ఇవిచాలవని అసంతృప్తి బయలుదేరవచ్చు. అప్పుడు మొదటికే మోసం. నిజానికి కొన్ని సంక్షేమ పథకాలు మాత్రమే అవసరం. వృద్ధాప్యపింఛను, పేదపిల్లలకు ఫీజులు, రైతులకు సాయం, వైద్య పథకాలు మొదలైనవి. మిగిలిన ఆర్థికపరిస్థితిని బట్టి పరిశీలన చేయాలి. పరిపాలన బాగుండి, రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఉపాధిఅవకాశాలు బాగుంటే, డబ్బులు పంచకపోయినా ప్రజలు గెలిపిస్తారని ప్రభుత్వం గమనించాలి. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పర్యటనలు, పరిశీలనలు చేసిన పాపాన పోలేదు. రాష్ట్ర పర్యటన కోట్లకు పడగలెత్తిన ప్రజాప్రతినిధులు, సలహాదారులు, కన్సల్టెన్సీల వేతనాలు ఠంచనుగా ఒకటో తేదీ బ్యాంకు అకౌంట్లో చేరిపోతున్నాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు బటన్ నొక్కగానే నగదు అందుతోంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని స్థాయికి చేరడం ఒక దురదృష్టకర సంఘటన. కొన్ని శాఖల ఉద్యోగులపై ఒకటో తేదీ అభిమానం చిలకరించారు. అంటే రాష్ట్రమంతా ఒక యూనిట్‌గా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల మధ్య కనిపించని విభజన రేఖను గీశారు. చెప్పకనే సగటు ఉపాధ్యాయులపై అవిశ్వాసం ప్రకటించింది. విచిత్రంగా ఉపాధ్యాయులకు నవంబర్ జీతాలు ఇప్పటికీ కొన్ని జిల్లాల్లో జమకానీ పరిస్థితి ఏర్పడింది. దీంతో వేలాది కుటుంబాల్లో ఆర్థిక దిగ్బంధనం ఏర్పడింది. కేవలం జీతాలపైనే జీవితాలను వెళ్లదీస్తున్న కుటుంబాల్లోని పొయ్యిలో నుండి పిల్లి బయటకు లేవనిస్థితి కూడా ఉంది. ఇటీవలి కాలంలో ఒకటో తేదీ అంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. కారణం కూటికి, గుడ్డకు సంబంధించిన అంశమే కాదు. గతకాలపు అప్పులు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీ. సకాలంలో చెల్లించకపోతే పరువునష్టం సమస్య. ఇల్లు గడవాలంటే జీతమే ఆధారం కావడం. ఆయా ఉద్యోగులపై ఒకరికి నలుగురు ఆధారపడి ఉండటం. ప్రభుత్వఉద్యోగి అంటే ఒకప్పుడు సమాజంలో మర్యాద, మన్నన ఉండేది. ఇప్పుడా పరిస్థితి తలకిందులైంది. ప్రభుత్వ ఉద్యోగులకు అప్పు పుట్టనిస్థాయికి చేరింది. ఒక చులకన భావం ఆయా వ్యక్తుల చుట్టూ ఆవర్తనంలా ఆవరించింది. కొన్ని సందర్భాల్లో కుటుంబ అవసరాలు తీరక ఆయా కుటుంబాలు నవ్వుల పాలవుతున్నాయి కూడా. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితి ఎన్నడూ తటస్థించలేదు. ముందస్తు ఆడిట్ ఉన్న మునిసిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మాత్రమే వేతనాల చెల్లింపులో కొద్దిగా జాప్యం జరిగేది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు చివరి పనిదినం రోజున వారికి రావలసిన సమస్త ప్రయోజనాలను అందచేసి, చివరకు పెన్షన్ పేపర్లు సైతం చేతిలో పెట్టి సాదరంగా ఇంటికి పంపే ఆనవాయితీ ఉండేది. అదొక మర్యాద. అది ఆనాడున్న రాజనీతి. ఆనాడు పాలకులకు ఉద్యోగులపై ఉన్న గౌరవం. ఉద్యోగులను అంతగా ఆదరించేవారు. 1956 నుండి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఉద్యోగస్వామ్యానికి పాలకులు అగ్రాసనం వేశారు. తదనుగుణంగానే ఉద్యోగులు స్వేచ్ఛగా స్వామిభక్తితో పనిచేశారు. ప్రజలకు సేవలను కొనసాగించాలి. వృత్తిరీత్యా సమస్యలుంటే చెప్పుకోవడానికి సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి నేరుగా చొరవ చూపేవారు. సంఘాల నాయకులకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రజలనాడిని, ప్రజాసమస్యలను పత్రికల్లో వచ్చే వార్తల ద్వారా కూడా స్వీకరించేవారు. అందుకోసం సమాచార, పౌర సంబంధాల శాఖ ఉండేది. పత్రికలలో మూడు సెంటీమీటర్ల సింగిల్ కాలమ్ వార్త వచ్చినా విచారణ జరిపించే సంస్కృతి ఉండేది. బాధ్యులపై తక్షణ చర్యలుండేవి. బాధితులకు సత్వర న్యాయం జరిపించేవారు. మధ్యవర్తులు, సలహాదారుల పెత్తనం అసలు ఉండేది కాదు. సంఘాల నేతలు అనుసంధానకర్తగా ఉండి స్తబ్దతను తొలగించేవారు. పీఆర్సీ చర్చలకు సైతం కాలయాపన ఉండేది కాదు. పాతికో పరకో ఎంతో కొంత తేల్చి ఉత్తర్వులను ఒకేసారి జారీ చేసేవారు. కానీ ఇప్పుడు కాలం తలకిందులైంది. ప్రతి విషయాన్ని సమస్యగా చూపుతున్నారు. సున్నితమైన అంశాలు కూడా వివాదాస్పదంగా చేస్తున్నారు. అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలు వాయిదాల పర్వం కొనసాగుతున్న అవాంఛనీయ పరిస్థితి ఏర్పడింది. చివరకు బాండ్లు ఇచ్చే సంస్కృతి ఆరంభమైంది. పదవీకాలం పూర్తయిన వారి చెల్లింపులకు నిధులు లేక ఉద్యోగ విరమణ వయసును సైతం పెంచుకుంటూపోవడం ఇటీవల కాలపు పాలకులకు ఆనవాయితీఅయింది. తమ సమస్యలను ప్రస్తావించడానికి కూడా అవకాశంలేదు. ఆందోళనలు చేస్తే ఇంటిదగ్గరే అరెస్టు చేస్తారు. పనిచేస్తున్న చోటనే అదుపులోకి తీసుకొంటున్నారు. ఒకధర్నా చేసే వీలులేని పాశవిక విధానాలకు పాలకులు అంకురార్పణ చేశారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థ నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించాల్సిన అవసరంఉంది. ●

# ప్రజావాక్కు

## రహస్యం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్టీ ఇతర రూపాల్లో వచ్చిన రూ.982 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకోలేదని మంత్రి బుగ్గన వివరణ ఇచ్చారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు సాంకేతిక సమస్యల వలన వారం, పది రోజులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. పనిలో పనిగా గత ప్రభుత్వంపై బురద జల్లి, తాను తక్కువ వడ్డీకి అప్పు తీసుకువస్తున్నట్లు సమర్థించుకున్నారు. అయితే తీసుకువస్తున్న అప్పుల నుండి, విడుదల చేస్తున్న జి.ఓల వరకు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు. కాగ్ అడిగినసమాచారాన్ని కూడా ఇవ్వకపోవడం నిజంకాదా? గతప్రభుత్వంలోని రాని సాంకేతిక సమస్య ఇప్పుడు ప్రతినెలా ఎందుకు వస్తుంది? ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులకోసం ప్రతిఒక్కరూ న్యాయస్థానాలశ్రయించడం సిగ్గుచేటు కాదా? కోర్టు ఉత్తర్వులిచ్చినా చెల్లింపులు చేయడం లేదే? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, చెల్లించవలసిన బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సెల్‌ఫోన్‌తో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడంప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడ, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమాన విధించకపోవడం అలాగే రోడ్లమీద నడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూకూడా ప్రమాదాలకు గురిఅవుతూ ఉన్నారు. ఆర్టీసీ బస్సుడ్రైవర్లు కూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

## లోపభూయిష్టంగా ప్లాట్ ఫారాలు

పలు రైల్వేస్టేషన్లలో ప్లాట్ ఫారాలుట్రైన్ కోచ్‌లకు అనుగుణంగా ఉండకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం లింక్‌హోఫ్ మన్ బుష్క్ కోచ్‌లతో రైళ్లు నడుస్తున్నాయి. ప్లాట్ ఫారాలు మునుపటి ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ కోచ్‌లకు అనుగుణంగా నిర్మించి ఉన్నారు. దీంతో ప్లాట్ ఫారాలకు కోచ్‌లకు మధ్య ఖాళీ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా పలువురు ప్రయాణీకులు అదుపుతప్పి సులువుగా రైలుపట్టాలపై పడిపోతున్నారు. ఇటీవల దువ్వాడ రైల్వేస్టేషన్‌లో విద్యార్థిని ఇలానే మరణించిన ఘటన మరువకముందే వరంగల్ స్టేషన్‌లో కూడా రైలుదిగే క్రమంలో ప్రయాణికుల ఒత్తిడికారణంగా ప్రమాదవశాత్తు మహిళ మృతిచెందడం బాధాకరం. కోచ్‌తలుపులు కూడా నెమ్మదిగా మూసుకునే విధంగా డిజైన్‌చేయాలి. ప్లాట్ ఫారాలు కూడా ప్రస్తుత కోచ్‌లకు అనుగుణంగా పునర్నిర్మాణం చేయాలి.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## భారీ ప్రకటనలు అవసరమా?

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం దినపత్రికల్లో ఓ భారీ ప్రకటన ఇచ్చారు. ఇందుకో కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చుఅవుతుంది. ఇలా అనవసర ప్రకటనలకు గత మూడు సంవత్సరాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు! అదే విషయం సమాచార శాఖ ద్వారా ప్రసార మాధ్యమాల తెలియపరిస్తే వాళ్లే వార్త రూపంలో ప్రచురిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ నిత్య ప్రక్రియ. అందుకు ప్రత్యేకంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదు. వైద్యఆరోగ్యశాఖల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఆ వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతారు? మరి ఆ కుటుంబాలు ఎలాబతకాలి? ప్రాధాన్యతలు మరచిచౌకబారు ప్రచారం కోసం ఇలా ప్రజాధనం దుర్వినియోగం చేయడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు

## టిఆర్టీకి ఆర్థికశాఖ మోక్షమెప్పుడు?

పన్నెండువేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని పదేపదే ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం టెట్ ముగిసి ఐదు నెలలు పూర్తి అయినా టిఆర్టీ నోటిఫికేషన్‌కి ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం. నాలుగు లక్షల మంది అభ్యర్థులు టిఆర్టీ నోటిఫికేషన్ కొరకు ఎదురు చూస్తున్నారు. 80వేల ఉద్యోగాలను భర్తీచేస్తామని పేర్కొన్న ప్రభుత్వం అందులోని 12వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాలి.

-ఆర్. రామ్మోహన్ రెడ్డి, జనగాం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఒక్కరోజులో కరోనా కేసులు 159, మృతులు 0
### దేశంలో మొత్తంబాధితులు 4,46,74,981

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితులసంఖ్య 4,46,74,981కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,417 మంది కోలుకోగా 3906 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,188కి చేరగా,79,87,575 మంది వరకు కోలుకున్నారు.1,48,408మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 68,27,188కి చేరింది.అందులో 67,54,249మంది కోలుకున్నారు.71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,546కి చేరింది.అందులో 40,29,813మంది కోలుకున్నారు.40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,262కి చేరింది.అందులో 35,56.146 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రి సింధియా తనిఖీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీపెరిగిపోవడంతో కేంద్ర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా హుటాహుటిన వెళ్లారు. అక్కడ నెలకొన్న పరిస్థితులపై ఆరాతీసారు. ప్రయాణీకుల సమస్యలపై ఎయిర్‌పోర్టు సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఎయిర్‌పోర్టు విస్తరణ పనులను తనిఖీచేసారు. ఎయిర్‌పోర్టులో కొన్ని రోజులుగా తీవ్రమైన రద్దీ నెలకొంటుంది. ప్రయాణీకులు అన్నిరకాల చెకింగ్‌లు పూర్తిచేసుకుని విమానం ఎక్కేందుకు కొన్ని గంటల సమయం పడుతోంది. దీనితో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పైగా ఆదివారం విమానాశ్రయంలో ప్రయాణీకులు తమ అవస్థలపై సోషల్‌మీడియా ద్వారా మంత్రి సింధియా దృష్టికితెచ్చారు. పలువురుప్రముఖులు సైతం అక్కడ పరిస్థితి గురించి మంత్రికి ట్యాగ్ చేసారు. దీంతో సమస్యలపై స్పందించిన మంత్రి జ్యోతి రాదిత్య సింధియా ఎయిర్‌పోర్టును సందర్శించారు. మూడో టెర్మినల్‌లో నెలకొన్న సమస్యలనుకూడా తెలుసుకున్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విస్తరణపనులు జరుగుతుండటంతో ప్రయాణీకులు టి3వైపు మళ్లించడం కూడా ఇబ్బందులకు కారణం అవుతున్నది.

## రాజ్యాంగపరిరక్షణకు మోడీని చంపాల్సిందే
### వివాదాలు రేకెత్తించిన కాంగ్రెస్‌నేత పటేరా వ్యాఖ్యలు

**భోపాల్, డిసెంబరు 12:** మధ్యప్రదేశ్‌లోని ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఇపుడు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించడంతోపాటు రాజకీయపార్టీల్లో వివాదాలను పెంచాయి. రాజా పటేరియా అనే నాయకుడు ఒక సభలో తన ప్రసంగంలో ప్రజలు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలనుకుంటే ప్రధానమంత్రి నరేంద్రమోడీని చంపాలని పిలుపునిచ్చారు. చంపడం అంటే ఎన్నికల్లో ఓడించడమని మళ్లీ సమర్థించి నవరణ ఇచ్చారు. అయితే ఈ ప్రకటన సోషల్‌మీడియాలో సంచలనం రేకెత్తించింది. కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర మధ్యలో ఈ ప్రకటనలు తీవ్రదుమారం రేపడంతోపాటు రాహుల్‌కు సైతం సమస్యలు తెస్తున్నాయి. అనేకమంది బిజెపి నాయకులు పటేరియాను అరెస్టుచేయాలనిడిమాండ్‌చేస్తున్నారు. ఎంపి ప్రభుత్వం ఇప్పటికే పటేరియాపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. పటేరియా కూడా కాంగ్రెస్ హయాంలో రాష్ట్రమంత్రిగాపనిచేసారు. ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఏకంగా రాహుల్ గాంధీనే లక్ష్యంగాపెట్టుకుని వ్యాఖ్యలుచేసారు. భారత్‌జోడోయాత్రకు సంబంధించిన అసలు ముఖం ఇపుడిపుడే బయటకు వస్తోందని ఆయన ఎద్దేవాచేసారు. పార్టీ కార్యకర్తలతో మోడీ మతం ఆధారంగా దేశాన్ని విభజిస్తున్నాడని, కులం, భాష,ప్రాతిపదికన విభజిస్తున్నాడని ఆరోపించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు ఇపుడుప్రమాదంలో పడ్డారన్నారు. రాజ్యాంగపరిరక్షణ జరగాలంటే మోడీని చంపేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయనభాషలో చంపడం అంటే ఎన్నికల్లో ఓడించడమని మళ్లీ సర్దుకున్నారు. తాను మహాత్మాగాంధీ సూచించిన అహింసావాదంతోనే వెళతాను, అందువల్లనే మైనార్టీలపరిరక్షణకు ఎన్నికల్లో మోడీని ఓడించాల్సిందిగా చెప్పానని అన్నారు. ఎంపిలోని పన్నా జిల్లాలోని పవాయి పట్టణంనుంచి ఈ వీడియో బయటకువచ్చింది. సిఎం శివరాజ్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని, ప్రధానిమోడీప్రజల హృదయాల్లో నిలిచారని, దేశప్రజల విశ్వాసంలోమోడీ భాగమని అన్నారు. హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదుచేయాలనిఆదేశించారు. నేటి కాంగ్రెస్ ఆనాటి మహాత్మాగాంధీ కాంగ్రెస్ కాదని, ఈ కాంగ్రెస్ ఇటలీ కాంగ్రెస్ అని ముస్సోలిని భావజాలంతో వచ్చిన కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. పటేరా క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి పేర్కొన్నారు. ఒకవేళ మానసికదౌర్బల్యం ఉన్నట్లు చెప్పి తప్పించుకోవాలనుకున్నా ఆయన నేరం నుంచి భైటపడలేరన్నారు. ఎంపి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.



## 18యేళ్ల తర్వాత..ముంబై అల్లర్ల కేసు నిందితుడి అరెస్టు

**ముంబై, డిసెంబరు 12:** ముంబై అల్లర్ల కేసులో తప్పించుకు తిరుగుతున్న నింది తుడు ఒకరిని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం సా యంతో వల పన్ని మలాడ్‌లోని ఓ బస్టాప్‌లో అదుపులోకి తీసుకున్నారు. నింది తుడితోపాటు పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం ఇంకా గాలిస్తున్నట్లు పోలీ సులు చెప్పారు. 1992-93 మధ్యలో ముంబైలో అల్లర్లు చెలరేగి సుమారు 900 మందికిపైగా చనిపోయిన విషయం విదితమే. ఈ అల్లర్లకు సంబంధించి ముంబైలోని పలు పోలీసుస్టేషన్‌లలో చాలా మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ అల్లర్లకు సంబంధించి దిండోషి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో తొమ్మిది మంది నిందితులపై పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. అందులో ఇద్దరినినిరపరాధులుగా అప్పుడే ప్రకటించగా, మరొకనిందితుడు చనిపోయాడు. మిగతా ఆరుగురు అప్పటి నుంచి కోర్టుకు హాజరుకాకుండా పరారీలో ఉన్నారు. 2004లో ఆరుగురు నిందితులు పరారీలో ఉన్నట్లుగా కోర్టుకు తెలిపిన పోలీసులు,వారిపై అరెస్టు వారెంట్‌ను తీసుకున్నారు. ఇందులో ఒకరిని తాజాగా మలాడ్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇంతకాలం ముంబై చుట్టుపక్కల ప్రాంతాల్లోనే రకరకల మారుపేర్లతో నివసిస్తూ ఉన్నాడని పోలీసులు వివరించారు. టెక్నాలజీ సాయంతో వల పన్ని 47యేళ్ల నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. మిగతా ఐదుగురి కోసం గాలింపు కొనసాగిస్తామని వివరించారు.

## తవాంగ్‌సెక్టార్‌లో చైనా సైనికుల చొరబాటు
### తీవ్రంగాప్రతిఘటించిన భారత భద్రతా దళాలు

**తవాంగ్(అరుణాచల్‌ప్రదేశ్),డిసెంబరు 12:** భారత్‌చైనా సరిహద్దుల్లో మరోసారి డ్రాగన్ హద్దుమీరింది. ఆదేశ సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకు రావడంతో భారతసేనలు వారిని అడ్డుకున్నారని ఘర్షణకు దిగారు. పలువురు సైనికులకు గాయాలయ్యాయి. ఈనెల 9వ తేదీ ఈసంఘటన జరిగింది. భారత్ చైనా సరిహద్దుల్లో ఈఘటనతో మరోసారి తీవ్ర ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌వద్ద ఈ ఘటన జరిగింది. ఎల్ఏసి సమీపంలోకి చైనా సైనికులు చొచ్చుకొచ్చిన నేపథ్యంలో ఈ ఘర్షణ జరిగిందని తెలిపారు. భారత సైనికులకు రెట్టింపు సంఖ్యలో చైనా జవాన్లు గాయపడినట్లు తెలుస్తోంది.

# శబరిమలకు పోటెత్తిన భక్తులు



## రోజుకు లక్షమందికిపైగా దర్శనం

**తిరువనంతపురం, డిసెంబరు 12:** కేరళలోని శబరిమలై అయ్యప్ప దర్శనానికి గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులు తరలివస్తున్నారు. దీనితో శబరిగిరులు భక్తులతో కిక్కిరిసాయి. దిగువ పంబనుంచి సన్నిదానం వరకూ ఆరుకిలోమీటర్లమేర క్యూలైన్‌లో నిండిపోయారు. అయ్యప్ప దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గడచిన కొద్దిరోజులనుంచి రోజుకు లక్షమందికి తగ్గకుండా అయ్యప్ప దర్శనంకోసం వస్తున్నారు. శనివారం లక్ష, ఆదివారం 1.10 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అనూహ్యంగా భక్తులరద్దీపెరగడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. క్యూలైన్‌లో చిక్కుకున్న చిన్నారులను పోలీసులు సురక్షితప్రదేశాలకు చేరుస్తున్నారు. శబరిమలలో భక్తుల తాకిడి విపరీతంగా పెరగడంతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం అత్యవసరంగా అత్యున్నతస్థాయి సమావేశానికి ఆదేశించారు. రద్దీ నియంత్రణ భక్తులకోసం చేసిన ఏర్పాట్లు తదితర అంవాలను ఈసమావేశంలో చర్చించనున్నారు. అటు భక్తులరద్దీనియంత్రణ ఏర్పాట్ల విషయంలో ట్రావెన్ కోర్‌దేవస్థానం బోర్డు, పోలీసులమధ్య కోల్డ్‌వార్‌నడుతోసంది. దీనితో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నివేదికల ప్రకారం పోలీసులు అమలుచేసిన పవిత్ర పుంగావనం ప్రాజెక్టుస్థానంలో పవిత్రం శబరిమల అనే కొత్తప్రాజెక్టుతో టిబిడి తీసుకున్న నిర్ణయంపోలీసులను నిరాశకు గురిచేసింద.ఇ త్రివేణి సమీపంలోని పంబా వద్ద ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటుచేసిన తర్వాత టిడిబి పోలీసులతో వాగ్వాదానికి దిగింది. ప్రస్తుతం పదినెట్టంబాడిలో భక్తులకు దర్శన సౌలభ్యంకోసం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌నేతృత్వంలో పదిమందిపోలీసుల బృందం విధులునిర్వహిస్తోంది. నిమిషానికి 90 మంది యాత్రీకులను అనుమతించాలని భావించినప్పటికీ భారీ రద్దీ నెలకున్న తర్వాతకూడా నిమిషానికి 70 కంటే తక్కువమందిని మాత్రమే అనుమతిస్తున్నారు. అయితే పోలీసులు మాత్రం పదునెట్టాంబడి నుంచి సాధారణరోజుల్లో నిమిషానికి 60 మందిని అనుమతించామని, రద్దీసమయంలో 80 మందిని విడిచిపెడుతున్నామని అంటున్నారు. అంతేకాదు వర్చువల్ క్యూబుకింగ్ టికెట్‌లను కుదించాలనిపోలీసులు డిమాండ్‌చేస్తున్నారు. టిడిబిరోజుకు 1.2 లక్షల టికెట్లు మంజూరుచేస్తోంది. ఒక వేళ రోజూ లక్షమందికిపైగాభక్తులు వస్తే వాహనాలకు పార్కింగ్ సమస్య మారుతుందనిపోలీసుల అంచనా. అనూహ్యంగా భక్తులరద్దీపెరగడంతో టిడిబి, పోలీసులకు కేరళ హైకోర్టు కీలక సూచనలుచేసింది. దర్శనసమయాన్ని మరో గంటపొడిగించాలని ప్రతిపాదించింది. దీనితో రద్దీ ఎక్కువ ఉన్న రోజుల్లో రాత్రి 11.30 గంటలవరకూ దర్శనానికి అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. శబరిమలకు వెళ్లే మార్గాల్లో వాహనాల రాకపోకల నిర్వహణఖు సంబంధించి కూడా చర్యలు తీసుకోవాలని తెలిపింది. వాహనాల రాకపోకలకు ఎక్కువ సమయం అడ్డుగా ఉన్నపుడు మోటారు సైకిళ్లపై పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని జిల్లాపోలీస్ చీఫ్‌ను కోర్టు ఆదేశించింది.

# దశలవారీగా రూ.2వేల కరెన్సీనోట్లను రద్దుచేయాలి

### చిన్న నోట్లే నకిలీ కట్టడికి మెరుగైన మార్గం

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశవ్యాప్తంగా రెండువేల రూపాయల కరెన్సీనోట్లకు తీవ్ర కొరత ఎదురవుతున్నందున దశలవారీగా వాటిని రద్దుచేయడమే మంచిదని రాజ్యసభలో పలువురు ఎంపిలు ప్రస్తావించారు. రాజ్యసభలో జీరో అవర్‌లో 2000 నోట్లను రద్దుచేసేముందు ఎవరివద్దనైనా ఉన్న నోట్లు కనీసం రెండేళ్లపాటు ఉంచుకునేందుకు గడువు ఇవ్వాలని ఈసమయంలోనే వాటిని బ్యాంకుల్లో డిపాజిట్‌చేసుకుని లేదా వాటిస్థానంలో చిన్న డినామినేషన్ నోట్లు తీసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. గడచిన మూడేళ్లలో రెండువేల కరెన్సీ నోట్ల ముద్రణ నిలిచిపోయిందని, వాటి చెలామణీలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. రూ.500, రూ.వెయ్యినోట్ల స్థానంలో పెద్దనోట్ల రద్దు సమయంలో రెండువేల రూపాయల నోట్లను రిజర్వు బ్యాంకు ప్రవేశపెట్టిందన్నారు. రెండువేల నోట్ల రూపాయలను బ్లాక్‌మార్కెట్ కూడా చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని అవసరమున్నవారు విధిగా గత్యంతరంలేక కొనుగోలుచేయాల్సి వస్తోందని



రాజ్యసభ బిజెపి ఎంపి సుశీల్‌మోడీ అన్నారు. అలాగే ఉగ్రఫైనాన్సింగ్, మనీలాండరింగ్, అవినీతి కార్యకలాపాలకు కూడా వీటిని వినియోగిస్తున్నట్లు తేలిందని ఆయన సభఛైర్మన్ దృష్టికి తెచ్చారు. పెద్ద కరెన్సీనోట్లను దశలవారీగా రద్దుచేయడమే మంచిదని, బ్రిటన్, చైనా, అమెరికా, జర్మనీ, జపాన్ దేశాల్లోకూడా వందకుమించిన కరెన్సీనోట్లను చెలామణీలో ఉంచడంలేదని మోడీ గుర్తుచేసారు. అమెరికాలో వందడాలర్లనోటు అత్యధిక కరెన్సీ నోటుగా చెలామణి అవుతుంటే చైనాలో 100 యువాన్లు, కెనడాలో 100సిఎడిగాను, యూరోపియన్ యూనియన్‌లో 200 యూరోస్‌నోటును చెలామణి చేస్తున్నారు. ఇక పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో ఐదువేల కరెన్సీనోట్లను అత్యధిక డినామినేషన్ ఉన్న నోట్లుగాచెలామణిచేస్తున్నట్లు తేలింది. మోడీ మాట్లాడుతూ యూరోపియన్ యూనియన్ 500 యూరోనోట్లను 2018లోను, సింగపూర్‌లో పదివేల డాలర్లనోట్లను కూడా రద్దుచేసింది. డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు, మనీలాండరింగ్; ఉగ్రఫైనాన్స్, పన్నుల ఎగవేతను అరికట్టేందుకు ఈచర్యలు చేపట్టాయని అన్నారు. ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలుపెరిగిపోవడంతో భారీ మొత్తాలు సెటిల్ చేయడానికి కూడా ఉపకరిస్తున్నాయని అన్నారు. అందువల్లనే ఇపుడు రెండువేల నోట్లను రద్దు చేయాలని, దశలవారీగా చేపట్టాలని దీనివల్ల ప్రజలు తమవద్ద ఉన్న సహేతుకమైన నగదును తక్కువ డినామినేషన్ నోట్లుగా మార్చుకునేందుకు వీలవుతుందని అన్నారు.

# ర్యాగింగ్ కేసుకోసం స్టూడెంట్‌గా మారిన లేడీకానిస్టేబుల్

**ఇండోర్, డిసెంబరు 12:** మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కేసును సాల్వ్ చేయడానికి విద్యార్థినిగా మారిందో కానిస్టేబుల్, 3 నెలల పాటు భుజాన ఓ బ్యాగ్ వేసుకుని క్యాంపస్‌లో తిరిగింది. క్యాంటీన్‌లో మిగతా విద్యార్థులతో కబుర్లు చెప్పింది. ఏ ఒక్కరికీ కించిత్ అనుమానం రాకుండా ప్రవర్తించింది. ఆధారాల్లేకపోవడంతో 5 నెలలుగా ముందుకు కదలని ఓ కేసును కొలిక్కి తెచ్చింది. నిందితులు పదకొండు మంది సీనియర్ స్టూడెంట్లకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సంపాదించి, ఉన్నతాధికారులకు అందించింది. ర్యాగింగ్ కేసులో విచారించాలి. స్టేషన్‌కు రమ్మంటూ నోటీసులు అందుకున్న ఆ తొమ్మిది మంది స్టూడెంట్లు ఖంగుతిన్నారు. సినిమా స్టోరీని తలపించే ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగింది. ఇండోర్‌లోని ఎంజిఎం మెడికల్ కాలేజీలో సీనియర్ల ర్యాగింగ్ శృతిమించుతోందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. సీనియర్లు తాము ఉండే ప్రాంతానికి పిలిచి మరీ అభ్యంతరకరంగా ర్యాగింగ్‌కు చేస్తున్నారని జూనియర్లు ఆరోపించారు. అయితే పోలీసు కేసు పెడితే తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయోనని భయపడి,మిన్నకుండిపోతున్నారు. తమ పేరు బయటకు రాకుండా ర్యాగింగ్ వివరాలను, గూగుల్ మ్యాప్ లొకేషన్‌లను పోలీసులకు పంపించి చర్యలు తీసుకోవాలని ప్రాధేయపడ్డారు.

ఇలాంటి ఓ కేసును ఛేదించడానికి పోలీసులు అండర్ కవర్ ఆపరేషన్ చేపట్టారు. డిపార్ట్‌మెంట్‌లో కొత్తగా జాయిన్ అయిన షాలిని చౌహాన్, సంజయ్, రింకూలతో పాటు మరికొందరిని ఉన్నతాధికారులు ఈ ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా 24 యేళ్ల షాలిని విద్యార్థినిలాగా మారిపోయింది. భుజాన బ్యాగ్, అందులో పుస్తకాలు, ముఖాన చిరునవ్వుతో ఎంజిఎం క్యాంపస్‌లో అడుగు పెట్టింది. రోజుకు నాలుగైదు గంటలు క్యాంటీన్‌లో గడుపుతూ విద్యార్థులతో మాట్లాడింది. అనుమానితులు 11 మంది సీనియర్ స్టూడెంట్ల కదలికలను, వారి చర్యలను నిత్యం ఓ కంట కనిపెట్టింది. బికామ్ గ్రాడ్యుయేట్ అయిన షాలిని ఈ ఆపరేషన్ కోసం నర్సింగ్ స్టూడెంట్‌గా నటించాల్సి వచ్చింది.

ఈ ఆపరేషన్‌లో మిగతా వాళ్లు ఎప్పటికప్పుడు అందించే సమాచారంతో, నెట్‌లో సేకరించిన సమాచారం కలిపి తోటి వాళ్లతో మాట్లాడుతూ కవర్ చేసింది. మూడు నెలల పలు క్యాంపస్‌లో తిరిగినా షాలినీని ఎవ్వరూ అనుమానించలేదు. ఆమె నర్సింగ్ స్టూడెంట్ కాదని ఒక్కరికీ అనుమానమే రాలేదంటూ ఎంతబాగా నటించిందో అర్థం చేసుకోవచ్చు.

## రూ.8.77 లక్షల కోట్లకు పెరిగిన ప్రత్యక్ష పన్నుల వసూళ్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశవ్యాప్తంగా నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు గడచిన నెలరోజులుగా గణనీయంగా పెరిగాయి. నవంబరునెలాఖరునాటికి 8.77 లక్షలకోట్లకు చేరినట్లు తేలింది. గత ఏడాది ఇదే కాలంతోపోలిస్తే 24.3శాతంపెరిగాయి. బడ్జెట్ టార్గెట్‌లో మూడింట రెండొంతుల వసూళ్లు జరిగినట్లు కేంద్రం చెపుతోంది. ఇక రీఫండ్‌లపరంగా చూస్తే ఏడులక్షలకోట్లు దాటాయి. ఈఏడాది సెప్టెంబరు 17వ తేదీనాటికి భారీగా రీఫండ్‌లిచ్చినట్లు తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 23.3శాతంపెరిగాయని ఆఆర్థికశాఖ ప్రకటించింది. అయితే అక్టోబరు నాటికి వృద్ధిమాత్రం మందగించింది. 16.3శాతంగా నమోదయింది. నికర పన్నులవసూళ్లు 7.45లక్షల కోట్లుగా ఉన్న సమయంలోనే వృద్ధి మందగించింది. ప్రత్యక్షపన్నులవసూళ్లలో గణనీయంగా వృద్ధినమోదయింది. 2022:23 ఆర్థికసంవత్సరానికి సంబంధించి 24.26శాతంగా నికరవసూళ్లపెరిగాయని ఆర్థికశాఖ ట్వీట్‌చేసింది. బడ్జెట్ అంచనాల్లో రూపొందించిన 61.79శాతం సాధించినట్లు తెలిపింది. రీఫండ్స్‌కూడా వేగంగా క్లియర్‌చేస్తున్నట్లు చెప్పిన ఆర్థికశాఖ నవంబరు నాటికి 66.92శాతం జారీచేసామని వివరించింది. ఏప్రిల్‌నుంచి నవంబరు 22 వరకూ 2.15 లక్షలకోట్లు రీఫండ్స్ ఇచ్చినట్లు వివరించింది. పన్నురిటర్నులు ప్రాసెసింగ్ అనేది 26 రోజులనుంచి 16 రోజులకు తగ్గించగలిగారు. ఇక పరిశీలన కూడా 120 రోజులనుంచి 30 రోజులకు తగ్గించారు. నవంబరు 30 నాటికి 96.5 శాతం రిటర్నులు దాఖలుచేసినట్లు తేలింది. వీటన్నింటినీ ఈవెరిఫై చేసినట్లు తెలిపారు.

## 14న తమిళనాడు కేబినెట్ పునర్వ్యవస్థీకరణ



**చెన్నై, డిసెంబరు 12:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడు డిఎంకె యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని సర్వత్రా చర్చల్లో ఉంది. ఈనెల 14న జరుగుతున్న రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనుంది. ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధికి కేబినెట్‌లో స్థానం కల్పిస్తారని వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారపార్టీకానీ, దయానిధి కాని స్పందించకపోవడంతో నిజమేనని ధృడపడుతోంది. పునర్వ్యవస్థీకరణలో భాగంగానే తనయు డిని మంత్రవర్గంలోకి తీసుకుని యువజనసంక్షేమ క్రీడాశాఖబాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆశాఖ మంత్రిగా మెయ్య నాథన్ శివ కొనసాగుతున్నారు. ఉదయనిధి స్టాలిన్ ప్రస్తుతంచెన్నైలోని చెపాక్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి మరిన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 12 ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారిదర్శనానికి వెళ్లే ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తుల, ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేజోన్ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.ఆదిలాబాద్ నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07139 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15న గురువారం రాత్రి 9:30 గంటలకు ఆదిలాబాద్ నుంచి బయల్దేరి, శనివారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లం చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసు మార్గ మధ్యలో కొసాయ్, కిన్వాట్, ధనోరా, సహస్రకుండ్, హిమాయత్ నగర్, హడ్గావ్‌రోడ్, భోకర్, ముద్ఖేడ్, ఉమ్రి, దర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, అక్కన్న పేట, మైదారం, మేడ్చల్, బోలారం, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సెరం, మల్ఖాయిడ్ రడ్, యాద్గిర్, రాయచూరు, మంత్రాలయం, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, కొండాపురం, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప,రాజంపేట, కోడూరు, రేణిగుంట, కాట్పాడి,జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్,అలువ,ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చెంగనసేరి,తిరువళ్ల, చెంగనూరు, మవెలికెర, కన్యాకులం, సస్థకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. కొల్లం నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 07140 ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు నెల 17న శనివారం మధ్యాహ్నం 3:00గంటలకు కొల్లం నుంచి బయల్దేరి సోమవారం తెల్లవారు జామున 4:50 గంటలకు నిజామాబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైలు సస్థకోట,కన్యాకులం, మవెలికర, చెంగనూరు, తిరువళ్ల, చెంగనసేరి, కొట్టాయం, ఎర్నాకులం టౌన్; అలువ, త్రిశూర్, పాల్ఘట్, కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పేట, కాట్పాడి, రేణిగుంట,కోడూరు,రాజంపేట, కడప, కమలాపురం, ఎర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం, రాయచూరు, యాద్గిర్, మల్ఖెడ్ రోడ్, సేరం, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, బేగంపేట, సికింద్రాబాద్, బోలారం, మెడ్చల్, మైదారం, అక్కన్నపేట, కామారెడ్డి రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది.

**నర్సాపూర్-కొట్టాయం-నర్సాపూర్ ప్రత్యేక రైలు సర్వీసులు:** నర్సాపూర్‌నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07143 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 22న గురువారం రాత్రి 9:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి శనివారం తెల్లవారుజామున 5:30 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07144 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 24న శనివారం ఉదయం 9:30 గంటలకు కొట్టాయం నుంచి బయల్దేరి ఆదివారం రాత్రి 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు, పాలకొల్లు, భీమవరం, భీమవరం టౌన్, ఆకువీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుటూరు, నర్సరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, నంద్యాల, బనగానపల్లె, ప్రొద్దుటూరు, ఎర్రగుట్ల, కమలాపురం, కడప, నందలూరు, రాజంపేట, కోడూరు, రేణిగుట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్; అలువ,ఎర్నాకులం, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.



## యుఎన్ఎస్‌సి నిజమైన వైవిధ్యతను కనబర్చడం లేదు: భారత్

**జెనీవా:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యుఎన్ఎస్‌సి) నిజమైన వైవిధ్యతను కనబర్చడం లేదని భారత్ ఆక్షేపించింది. ఐక్యరాజ్యసమితి కూడా సంస్కరణలకు దూరంగా ఉండిపోయిందని తాజాగా పేర్కొంది. ఉగ్రవాదం, మహమ్మారుల విజృంభణ, సాంకేతికతల దుర్వినియోగం తదితర సవాళ్లతోపాటు భౌగోళిక రాజకీయ రంగంలో ఆధిపత్య పోరు వంటివి తీవ్రతరమవుతోన్న వేళ శాంతి స్థాపనకు బలమైన వేదిక, బహుముఖ ప్రతిస్పందన అవసరమని పిలుపునిచ్చింది. నెలవారీ రొటేటింగ్ విధానంలో 15 సభ్యదేశాల యుఎన్ఎస్‌సికి ప్రస్తుతం భారత్ అధ్యక్షత వహిస్తోంది. ఈ క్రమంలోనే డిసెంబరు 14, 15వ తేదీల్లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్ అధ్యక్షతన ఐక్యరాజ్య సమితిలో కీలక కార్యక్రమాలు నిర్వహించనుంది. బహుముఖవాదం, అగ్రవాదం కట్టడిపై ప్రధానంగా దృష్టిసారించనుంది. దీనికి సంబంధించిన విషయాలపై భద్రతా మండలిలో చర్చలు నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో సమావేశాలకు ముందు భారత్ ఈ మేరకు ఓ కాన్సెప్ట్ నోట్‌ను విడుదల చేసింది. దీన్ని భద్రతా మండలి పత్రంగా పంపిణీ చేయాలని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్‌కు సూచించింది. ఇప్పుడు ప్రపంచం 77యేళ్ల క్రితం మాదిరిగా లేదు. మొదట్లో 55 సభ్య దేశాలు ఉండగా, ఇప్పుడు మూడు రెట్లు పెరిగాయి. ప్రపంచశాంతి, భద్రతలకు బాధ్యత వహించే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కూర్పు చివరిసారి 1965లో చేపట్టారు. ఇది ఐక్యరాజ్యసమితి విస్తృత సభ్యత్వపు నిజమైన వైవిధ్యాన్ని ప్రతిబింబించడం లేదు అని కాన్సెప్ట్ నోట్‌లో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి సంస్కరణల ఫ్రేమ్‌వర్క్‌పై సభ్య దేశాల నుంచి అనేక ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, ఈ విషయంలో పురోగతి లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ వంటి అభివృద్ధి చెందుతోన్న దేశాలకు శాశ్వత స్థానం లేకపోతే దాని విశ్వసనీయత ప్రమాదంలో పడుతుందని ఉద్ఘాటించింది.

## 11నెలల కనిష్టానికి రిటైల్‌ద్రవ్యోల్బణం
### నవంబరునెలలో 5.88% నమోదు

**ముంబయి,డిసెంబరు 12:** దేశంలో రిటైల్‌ద్రవ్యోల్బణం 11 నెలల కనిష్టానికి చేరింది. నవంబరునెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.88శాతంగా ఉందని కేంద్రంప్రకటించింది. గడచిన 11నెలల్లో మొదటిసారి ఆర్‌బిఐ అంచనాలకు అనుగుణంగా ద్రవ్యోల్బణం నమోదయింది. ఆర్‌బిఐ నాలుగుశాతంగా ఉండాలని రెండుశాతం ఆటూ ఇటూగా కూడా ఉండవచ్చని అంచనావేసింది. ఇక వనిఇయోగధరల సూచీ ఆధారిత రిటైల్‌ద్రవ్యోల్బణం అక్టోబరులో 6.77శాతంగా ఉంది. గత ఏడాది నవంబరులో 4.91శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలను బట్టిచూస్తే నవంబరులో 4.67శాతంగా ఉంది. అంతకుముందునెలలో 7.01శాతంగా ఉందని తేలింది. రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణంపెరిగితే ఆరుశాతంఅని వేసిన అంచనాలు జనవరి నెలకు చూస్తే అత్యంత తక్కువస్థాయికి చేరింది. 11నెలల కనిష్టానికి నమోదయింది. 2021 డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.66శాతంగా ఉంది. రిజర్వుబ్యాంకు గత వారంలోనే ద్రవ్యోల్బణం అధ్వాన్నంగా ఉంటుందని వెల్లడించింది.



ధరలపెరుగుదల అధికంగా ఉన్నందున ద్రవ్యోల్బణంపెరుగుతుందని వెల్లడించింది. అందువల్లనే రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణం ఆధారంగానే మానిటరీ పాలసీ విధానంపై ఫోకస్‌పెట్టింది. గతవారంలోనే ఆర్‌బిఐ ప్యానెల్ 35 బేసిస్ పాయింట్లను పెంచింది. 6.25శాతంగా వెల్లడించింది. గత మేనెలనుంచి ఇప్పటివరకూ 2.25బేసిస్‌పాయింట్లను పెంచింది. భారత పారిశ్రామిక ఉత్పత్తి 4శాతం నమోదయింది. ఉత్పత్తి రంగంలో వృద్ధి మందగించడం, మైనింగ్, విద్యుత్ ఉత్పత్తి రంగాలు మందకొడిగా వృద్ధినమోదుచేయడమే ఇందుకుకారణమని తేల్చింది. పారిశ్రామిక ఉత్పత్తిసూచీగత ఏడాది అక్టోబరులో 4.2 శాతంగా ఉంది. ఎన్ఎస్ఒ విడుదలచేసిన గణాంకాలనుచూస్తే అక్టోబరులో 5.6శాతం క్షీణించిందని తెలుస్తోంది. గనులశాఖ ఉత్పత్తి తక్కువ స్థాయిలో అంటే 2.5శాతంగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి 1.2శాతంగా వృద్ధిని నమోదు చేసినట్లు ఎన్ఎస్ఒ వెల్లడించింది.

## ప్రపంచదేశాల్లో 65.39 కోట్లకు చేరిన వైరస్ బాధితులు
### 66.59 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 65.39 కోట్లమందికి కరోనాసోకి 66.59 లక్షలమందిచనిపోయారు. మరో 37,543 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 62.93కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.79 కోట్లకుపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.04 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.68 లక్షలమంది మృతిచెందారు. మరో 7767 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.99 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.69 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.51కిపైగా నమోదుకాగా మరో 32.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.17 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.03లక్షలమంది చనిపోయారు. మరో 9633 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 86.44 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.57 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.37 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.34కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 9,87,035 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 2,58,239 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.40 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.19ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.33 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,651 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,35,776 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

# మురికివాడల పునరుద్ధరణకు తరలింపే అవరోధం

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద మురికివాడల పునరాభివృద్ధిలో భాగంగా కాంక్రీటు ఇళ్ళు నిర్మాణానికి కేవలం 3.52 శాతం ఇళ్ళ కేటాయింపులే జరిగాయి. ఈ పథకంలోని ఇతర అంశాలతో పోలిస్తే మురికివాడల పునరాభివృద్ధి ఎందుకు వెనుకబడింది అని సోమవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైయస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి పట్టణ, గృహనిర్మాణశాఖ మంత్రిని ప్రశ్నించారు. దీనికి మంత్రి హర్దీప్ సింగ్‌పూరి జవాబిస్తూ ప్రధాన మంత్రి అవాస్‌యోజన పథకంలో నాలుగు విభాగాల కింద పేదలకు గృహ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఈ నాలుగు విభాగాలు వీటి డిమాండ్‌కు అనుగుణంగానే ముందుకు సాగుతున్నాయి. ఇందులో బీఎల్‌సీ విభాగంలో కొత్తగా పెళ్లయిన దంపతులు సొంత ఇళ్లు కావాలనుకుంటే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటినుంచి గృహనిర్మాణ ప్రక్రియ మొదలవుతుంది. సీఎల్‌ఎస్‌ఎస్ విభాగం మాత్రం చురుగ్గా ముందుకు సాగుతోంది. అందుకు కారణం అది అత్యంత సరళతరమైనది కావడమే. సొంత ఇళ్ళు కావాలనుకునే యువ దంపతులు ముందుగా ఒక ఇంటిని గుర్తించి దాని కొనుగోలుకు బ్యాంక్ రుణం పొందాలి. ఈ రుణంలో ప్రభుత్వం రాయితీ ఇస్తుందని మంత్రి చెప్పారు. ఇక మురికివాడల పునరుద్ధరణ విభాగంలో అక్కడ భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకూ నిర్వాసితులను తాత్కాలికంగా వేరే చోటికి తరలించాల్సి ఉంటుంది. మురికివాడల పునరుద్ధరణకు ఇదే అవరోధంగా మారిందని చెప్పారు. మురికివాడల పునరుద్ధరణ కింద ఇప్పటికే దేశంలో ఇప్పటికీ 210 క్లస్టర్లను గుర్తించామని తెలిపారు.

## 2జీ ఇథనాల్ రిఫైనరీలకు ఆర్థికసాయం

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రుల జవాబు



పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను మిశ్రమం చేయాలన్న లక్ష్య సాధనలో 2జీ ఇథనాల్ కీలకం కానున్నట్టు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. అందుకోసం 2జీ బయో ఇథనాల్ రిఫైనరీల ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని రాజ్యసభలో సోమవారం వైయస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు రాతపూర్వకంగా బదులిస్తూ చెప్పారు. ప్రభుత్వ ఆయిల్ రంగ సంస్థ ప్రశ్నకు రాతపూర్వకంగా బదులిస్తూ చెప్పారు. ప్రభుత్వ ఆయిల్ రంగ సంస్థలు ఈ ఏడాది నవంబర్ 15 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి 16.19 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను కొనుగోలు చేసినట్టు చెప్పారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి గడచిన 5 సంవత్సరాల్లో 385.92 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు. 2025 నాటికి పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని సాధించేందుకు రెండోతరం ఇథనాల్ ఉత్పత్తిని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ప్రధాన మంత్రి జేఐ-వన్‌యోజన పథకం కింద సెల్లులోసిక్, లింగో సెల్లులోసిక్ బయోమాస్ నుంచి అలాగే పెట్రో కెమికల్ మార్గం ద్వారా 2జీ ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు 2జీ ఇథనాల్ బయో రిఫైనరీస్‌ను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని తలపెట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఈ రిఫైనరీలకు తగినవిధంగా ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్రం నోటిఫికేషన్ కూడా విడుదల చేసినట్టు తెలిపారు. వరిదుబ్బు, ఇతరపంట వ్యర్థాల ఆధారిత 2జీ ఇథనాల్ బయోరిఫైనరీలు, పంజాబ్, హర్యానా, ఒడిశా, అస్సాం, రాష్ట్రాల్లో ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. హర్యానాలోని పానిపట్‌లోని నెలకొల్పిన బయో రిఫైనరీని జాతికి అందితం చేసినట్టు తెలిపారు. బయోమాస్ సేకరణ కోసం ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థలు వివిధ రాష్ట్రాలు, రైతులు, ఇతర భాగస్వాములతో సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు.

**ఏపీలో లక్షా 90వేల వీధి వర్తకులకు స్వానిధి రుణాలు:** ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకూ 1,90,433 మంది వీధి వర్తకులకు రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. మొదట తీసుకున్న రుణం సక్రమంగా చెల్లించిన వారికి రెండవ దఫారుణం కింద 20వేల రుపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. మూడవ దశ కింద 251 మందికి 50 వేల రూపాయలురుణం అందించినట్టు మంత్రి తెలిపారు. వడ్డీ వడ్డీ సబ్సిడీ కింద 3 కోట్ల రూపాయలు, క్యాష్ బ్యాక్ కింద కోటి 65 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు 4నాటికి సీఎం స్వానిధి పథకం కింద రుణాల కోసం ఏపీ నుంచి 4 లక్షల దరఖాస్తులు అందగా అందులో 67,404 దరఖాస్తులు అర్హత లేనివిగా గుర్తించి తిరస్కరించినట్టు తెలిపారు. 16,118 దరఖాస్తులు మంజూరు దశలో ఉన్నాయని, 29,853 మంది బ్యాంకులకు అందుబాటులోలేని కారణంగా రుణాల పంపిణీ పెండింగ్‌లో ఉన్నట్టు మంత్రి వివరించారు. కోవిడ్ కారణంగా కుదేలైన వీధి వర్తకులు తిరిగి వారి వ్యాపార కార్యకలాపాలను కొనసాగించుకునేందుకు వర్కింగ్ కాపిటల్‌కింద 10వేల రూపాయలు రుణం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వానిధి పథకాన్ని 2020 జూన్ 1న ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. తీసుకున్న రుణం సకాలంలో చెల్లించిన వారికి రెండవ దఫా రుణం కింద 20వేలు, మూడవ దశ కింద 50 వేల రూపా యలు ఇచ్చినట్టు పేర్కొన్నారు. సకాలంలో రుణం చెల్లించిన వారికి తీసుకున్న తీసుకున్న రుణానికి 7శాతం వడ్డీ రాయితీ, డిజిటల్ చెల్లింపులు చేసిన వారికి క్యాష్ బ్యాక్ కింద ఏడాదికి 1200 రూపాయలు చెల్లించినట్టు మంత్రి పేర్కొన్నారు.



ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం శనగపాడులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ భవనాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

## సిఎం జగన్ పాలనలో వృద్ధి చెందుతున్న వ్యవసాయ, సహకార రంగాలు

### మంత్రి మేరుగు నాగార్జున

**జగ్గయ్యపేట/పెనుగంచిప్రోలు, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి పరిపాలనలో వ్యవసాయం, సహకార రంగాలు ఎంతో వృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం శనగపాడులో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ భవనాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం మినీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నాగార్జున, విప్ ఉదయభాను పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విత్తనం మొదలు విక్రయం వరకు అన్ని రకాల సేవలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంచేసి వ్యవసాయం దండుగ అన్నారని, రైతలకు ఎలాంటి మేలు చేయలేకపోయారని ఆరోపించారు. నేడు అలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందించటంతోపాటు గిట్టుబాటు ధరను కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు లేదా పచ్చచొక్కాలు వేసుకున్న వారికి మాత్రమే అందించేవారని, నేడు అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ ఎలాంటి రాజకీయ ప్రమేయాలకు తావులేకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యవైద్య వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లో రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిపిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబు ఓర్వలేక పలు మీడియా సంస్థలను అడ్డుపెట్టుకుని తప్పుడు కథనాలు రాయిస్తున్నారని, రాష్ట్ర ప్రజలు ఈ అసత్యకథనాలను నమ్మవద్దని కోరారు.

కాగా పాస్టర్ ఉదయశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక సమాజానికి శాంతి సంతోషాలను కలుగచేస్తుందని అన్నారు. నేడు బైబుల్ ఆధారంగానే రాష్ట్రంలో పరిపాలన నడుస్తుందని, దివంగత సిఎం డాక్టర్ వైఎస్ఆర్ కూడా ఉదయాన్నే లేచి బైబిల్‌తో ప్రార్థన మొదలు పెట్టిన తర్వాతనే ప్రజాపరిపాలన కొనసాగించేవారన్నారు. అలాగే ఆయన మరణాంతరం విజయమ్మ ఈ బైబిల్‌నే ఒక శక్తిగా మలుచుకుని ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కేక్‌కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు బత్తుల రామారావు, చేని కుమారి, వూట్ల నాగమణి, మార్కపూడి గాంధీ, కీసర లోకేష్, కాకాని స్రవంతి, పారుపల్లి నాగేశ్వరరావు, వేల్పుల పద్మకుమారి రవికుమార్, వూట్ల నాగేశ్వరరావు, కాకాని హరి, పాతూరి నాగరాజు, బలంతా రాజారత్నం, అంగడాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో ఉద్యోగాలకు వయోపరిమితిలో సడలింపు ఇవ్వాలి

### నారా లోకేష్ డిమాండ్



**మంగళగిరి, డిసెంబరు 12, ప్రభాత వార్త :** రాష్ట్ర పోలీసు శాఖలో నియామకాలకు వయోపరిమితిని సడలించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం డిమాండ్ చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ రిక్రూట్‌మెంట్ కోసం ఉద్యోగ నోటిఫికేషన్‌లో పేర్కొన్న షరతులతో చాలా మంది అభ్యర్థులు అనర్హులుగా మారతారని పోలీస్ రిక్రూ ట్‌మెంట్ బోర్డు చైర్‌పర్సన్‌కు రాసిన లేఖలో లోకేష్ అభిప్రాయ పడ్డారు. 2018లో టిడిపి హాయంలోనే చివరిసారిగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని, ప్రతి ఏటా ఉద్యోగాల క్యాలెండర్ ఇస్తామని చెప్పి అధికారంలోనికి వచ్చిన వైసీపీ మూడున్నరేళ్ళ తర్వాత ఈ నోటిపికేషన్ జారీ చేసిందని లోకేష్ లేఖలో పేర్కొన్నారు. దాదాపు నాలుగేళ్ళ తర్వాత విడుదల చేసిన నోటిఫికేషన్‌తో నిరుద్యోగ యువత సంతోషంగా ఉన్నారని, నోటిపికేషన్‌లో నిర్ణయించిన వయోపరిమితితో వారు పూర్తిగా నిరాశకు గురయ్యారని ఆయన అన్నారు. పోలీస్ విభాగంలో ఉద్యోగం వస్తుందనే ఆశతో గత మూడేళ్ళుగా యువత కోచింగ్ తీసుకుంటున్నారని నోటిఫికేషన్‌లో విధించిన వయోపరిమితి తమను పూర్తిగా నిరాశపరిచిందని వారిలో చాలామంది వయో పరి మితిని దాటారని అన్నారు. ఉద్యోగాలకు అర్హులయ్యేలా వయోపరి మితిని సడలించాల్సిన అవసరం ఉందని నారా లోకేష్ అన్నారు.

## ఇద్దరు గోవా బడా డ్రగ్స్‌స్మగ్లర్లపై పిడి అమలు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** గోవాకు చెందిన ఇద్దరు బడా డ్రగ్స్ స్మగ్లర్లపై ఎట్టకేలకు పిడి అమలు చేశారు. ఇటీవలే అరెస్టయి షరతులతో కూడిన బెయి లుపై వున్న వీరిపై పిడి అమలు చేయడంతో పాటు ఏడాది పాటు చంచల్‌గూడ జైల్లో నిర్భంధంలో వుండేలా చేస్తూ కొత్వాల్ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో మొదటి వాడు ఎడ్విన్ న్యూన్స్ (45). గోవాలోని అంజునా బీచ్ వద్ద రెస్టారెంట్లతో పాటు హోటళ్లు కలిగిన ఎడ్విన్ చాలా కాలంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో ఆరితేరాడు. దేశ, విదేశాల నుంచి గంజాయితో పాటు సింథటిక్ డ్రగ్స్‌ను, ఇతర మాదక ద్రవ్యాలను తక్కువ ధరకు పెద్ద మొత్తంలో ఖరీదు చేసి వాటిని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేయడంలో ఇతనిది అందెవేసిన చెయ్యి. రాష్ఠంలో ఇతనికి వందల సంఖ్యలో కస్టమర్లు వుండగా దేశ వ్యాప్తంగా బలమైన నెట్‌వర్క్ కలిగివున్నాడు. కాగా రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై కఠిన చర్యలకు సర్కారు శ్రీకారం చుట్టడంతో ఎడ్విన్ లాంటి బడా స్మగర్ల ఆటలు సాగడం లేదు. ఈ క్రమంలో ఎడ్విన్ అనుచరులు కొందరు హైదరాబాద్‌లో దొరికిపోవడంతో ఎడ్విన్ కోసం పోలీసులు గోవాలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి ఇటీవలే అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఎడ్విన్ అరెస్టు తరువాత గోవాలో అతను అక్రమంగా నిర్మించిన హోటళ్లు, రెస్టారెంట్లను అక్కడి సర్కారు కూల్చి వేసింది. కాగా ఎడ్విన్ నెల రోజుల క్రితం అనూహ్యంగా హైకోర్టు ను ంచి బెయిలు పొంది చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. అప్పటికీ అతను అరెస్టయి పది రోజులు కూడా కాకపోవడంతో ఈ అంశం సంచలనం రేపింది. ఎడ్వి న్‌కు బెయిలు లభించడం పోలీసుల పనితీరుపై విమర్శలు వచ్చాయి. అయితే విడుదల సందర్భంగా హైకోర్టు విధించిన షరతుల కారణంగా ఎడ్విన్ హైదరాబాద్‌ను దాటిపోలేక పోయాడు. దీంతో ఇతనిపై ఇదివరకు వున్న కేసుల నేపథ్యంలో పిడి అమలు చేసి చంచల్‌గూడ జైలుకు పంపుతూ కొత్వాల్ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇతను ఏడాది పాటు జైల్లో వుండాల్సి వుంటుంది. కాగా మరో ఘటనలో ఎడ్విన్ ముఖ్య అనుచరుడుగా వున్న ప్రితీష్ నారాయణ్ బోర్కర్ అలియాస్ బాబు ఊరఫ్ కలి (36)పైనా పిడి అమలు చేస్తూ కమిషనర్ ఆన ంద్ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర గోవాలోని అంజునా బీచ్‌కు చెందిన ఇతగాడు మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో ఎడ్విన్‌కు కుడి భుజంగా వుండేవాడు. ఇతనిపై దేశ వ్యాప్త ంగా అనేక చోట్ల మాదకద్రవ్యాల స్మగ్లింగ్ కేసులున్నాయి. ఎడ్విన్ కంటే ముందు ప్రితీష్ హైదరాబాద్‌లోని లాలాగూడలో అరెస్టయ్యాడు. ఇతని అనుచరులు కూడా మా దకద్రవ్యాలతో అప్పట్లో దొరికిపోయారు.

ఇతను ఓవైపు ఎడ్విన్‌కు అనుచరుడుగా వుంటూనే సొంతంగా తన వ్యాపారాన్ని హైదరా బాద్‌లో చేయసాగాడు. ప్రితీష్‌కు రాష్ట్రంలో 700 మంది వరకు కస్టమర్లు వుండగా ఇందులో జంట నగరాలలో 170 మంది వరకు నమ్మకమైన కస్టమర్లు వున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతను కూడా ఇ టీవలే బెయిలుపై విడుదల కాగా షరతుల కారణంగా ఇక్కడే వుండిపోయాడు. ఇతనిపై వున్న కేసుల తీవ్రత నేపథ్యంలో పిడి అమలు చేసి చంచల్‌గూడ జైలుకు తర లించారు. దీంతో ఇతను ఏడాది పాటు జైల్లో వుండాల్సి వుంటుంది.

## తెలంగాణకు పన్నుల వాటా చెల్లింపుల్లో కేంద్రం వివక్ష

### లోక్‌సభలో ప్రశ్నించిన బిఆర్‌ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాటా మేరకు విడుదల చేయాల్సిన నిధులను విడుదల చేయకుండా వివక్ష చూపుతోందని లోక్‌సభలో బిఆర్‌ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా కేంద్రానికి పన్నులు, పన్నులేతర మార్గాల ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి రూ.30,48,044 కోట్ల ఆదాయం లభిస్తోందని, కానీ రాష్ట్రాల వాటా మేరకు తెలంగాణకు చెల్లింపులు చేయకుండా కేంద్రం తీవ్ర వివక్షత చూపిస్తుందని నామా నాగేశ్వరరావు ఆరోపించారు. సోమవారం లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నామా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంతో సహా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లభిస్తున్న ఆదాయం, తిరిగి చెల్లింపులకు సంబంధించిన సమగ్ర వివరాలను సభలో వెల్లడించాలని ఎంపీ నామా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్రానికి వివిధ రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో రూ.30,50,044 కోట్ల రాబడి సమకూరగా, అందులో రాష్ట్రాలకు ఇచ్చింది కేవలం రూ,8,82,903.79 కోట్లు మాత్రమేనని, మిగతా మొత్తం ఏమైందని కేంద్రాన్ని నిలదీశారు. రూ.22 లక్షల కోట్లు కేంద్రం వద్ద ఉంచుకొని, రాష్ట్రాలకు భిక్ష వేసినట్లు చేతులు విదిలిస్తుందని దుయ్యబట్టారు.

రాష్ట్రాలకు కేంద్రం పన్నుల వాటాకు ఎగనామం పెడుతుందని మండిపడ్డారు. రాష్ట్రాల వారీగా వసూలైన ఆదాయం డేటా అడిగితే తమ వద్ద లేదని కేంద్రం చేతులెత్తేసిందని ఆరోపించారు. రాష్ట్రాలకు తిరిగి చెల్లింపుల్లో విపరీతమైన కోత విధిస్తూ, వివక్ష చూపిస్తున్నారని నామా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.18,720.54 కోట్లను పంపిణీ చేయడం జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారని, కానీ రాష్ట్రం నుంచి ఎంత వసూలు చేశారో చెప్పమంటే మాత్రం తమ వద్ద అందుకు సంబంధించిన డేటా లేదనడం సమంజసంగా లేదని నామా పేర్కొన్నారు. కేంద్రం వసూలు చేసిన దానికి, ఇచ్చిన దానికి పొంతనే లేదని, కేంద్రం గణాంకాలే వివక్షతను స్పష్టం చేస్తున్నాయని నామా పేర్కొన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## పిసిసి కొత్త కమిటీపై భట్టి విక్రమార్క అసంతృప్తి



పార్టీకి పిసిసి చీఫ్, సిఎల్పీ నాయకుడు ఇద్దరూ ముఖ్యమే

నూతన కమిటీల కోసం తనను ఎందుకు సంప్రదించలేదో తెలియదు

కాంగ్రెస్ కమిటీలపై కొనసాగుతున్న అసంతృప్తుల సెగ

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఏఐసిసి ప్రకటించిన కమిటీలపై పలువురు అసంతృప్తి ఉన్నట్లు తనను కలిసి చెబుతున్నారని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క వెల్లడించారు. కమిటీ కూర్పుకు సంబంధించి తనను సంప్రదించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీ ఏర్పాటుకు నన్ను ఎందుకు పిలువలేదో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌ని అడిగితే తెలుస్తుందన్నారు. పిసిసి అధ్యక్షులు, సిఎల్‌పి నేత, పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను అందరిని కూర్చో బెట్టి అందరి అభిప్రాయాలు తీసుకుని కమిటీ వేస్తే బాగుండేదన్నారు. కమిటీకి సంబందించి నన్ను అడిగితే చెప్పాల్సిన విషయాలు చెప్పేవాడినని, ప్రకటించిన నూతన నియామక ప్రక్రియలో తాను లేనని వెల్లడించారు. పార్టీకి పిసిసి చీఫ్, సిఎల్‌పి నేత ఇద్దరు ముఖ్యమే, కానీ ఈ విషయంలో నన్ను ఎందుకు భాగస్వామ్యం చేయలేదో తెలియదన్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, మాజీ మంత్రి గీతారెడ్డి, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డితో పాటు ఉస్మానియా విద్యార్థి సంఘం నేతలు ఆయనను కలిశారు. దాదాపు రెండు గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో అనేక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ పార్టీలో చాలా రోజులుగా పనిచేస్తున్నా అవకాశం రాలేదని తన దగ్గరికి వచ్చి బాధపడుతున్నారని తెలిపారు. సిఎల్‌పి నేతను కాబట్టే నా దగ్గరికి వచ్చి పార్టీలో ఉన్న సీనియర్ లీడర్లు కమిటిపై తమ అభిప్రాయాలు నాకు చెబుతున్నారన్నారు. వాటిని క్రోడీకరించి అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లానన్నారు. నూతన పిసిసి కమిటీలో చోటు దక్కని వారు మర్యాద పూర్వకంగా వచ్చి కలిసి వెళుతున్నారన్నారు. ప్రకటించిన పిసిసి కమిటీలో పార్టీ పదవులు రాని కొందరు అసంతృప్తి ఉందని నా దగ్గరికి వస్తున్నారని, వారు చెప్తున్న అన్ని విషయాలను వింటున్నాను అన్నారు. పార్టీలో చాలా రోజులుగా పని చేస్తున్న వారికి అవకాశం రాలేదని బాధపడుతున్నారన్నారు. ప్రకటించిన పిసిసి నూతన కమిటిలో బలహీన వర్గాల నాయకులు తమకు అవకాశం రాలేదని, నా దగ్గరికి వచ్చి ఆవేదన చెందుతున్నారని, వారి ఆవేదనను వింటున్నానని, మరికొంత మంది సీనియర్ బలహీన వర్గాల నాయకులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందన్నారు. కొంత మంది ఓయూ నాయకులు కలిసి తమకి ప్రాధాన్యత ఇవ్వలేదని, అధిష్టానానికి తమ అసంతృప్తి తెలియజేయాలని కోరారు. పిసిసి నూతన కమిటీలో నియామకంలో ఈ సారి ఎలాంటి ముందస్తు సంప్రదింపులు జరగకుండానే కమిటీని అనౌన్స్ చేశారన్నారు.



## హుండీల లెక్కింపు

### భక్తులకు అన్నదానం ప్యాకెట్లకు బదులుగా నిత్య అన్నదానం నిర్వహించండి: దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం భవానీ దీక్ష విరమణ సందర్భంగా వచ్చే భక్తులకు అన్నదానం ప్యాకెట్లకు బదులుగా నిత్య అన్నదానం నిర్వహించమని ఆలయ ఇవోకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాలు అందచేశారు.

**దుర్గమ్మ హుండీలు లెక్కింపు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో సోమవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో స్వీయ పర్యవేక్షణలో 45 హుండీలు లెక్కించగా 20 రోజులకు గాను రూ.3,32,54,847లు నగదుగాను, 909 గ్రాములు బంగారం రూపంగాను, 8 కేజీల 672 గ్రాములు వెండిరూపంగాను, ఆన్‌లైన్ హుండీద్వారా రూ.76,480/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో





సిఎం ఓఎస్‌డి జివిడి కృష్ణమోహన్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలకు ప్రసాదం అందిస్తున్న దృశ్యం

కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్ధ సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్‌డి జివిడి కృష్ణమోహన్‌లు రాగా, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## మైత్రీ మూవీ మేకర్స్ సంస్థపై జిఎస్‌టి సోదాలు

### ఏకకాలంలో 15 చోట్ల కేంద్ర జిఎస్టీ సోదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ సంస్థపై కేంద్ర జిఎస్‌టి అధికారులు దాడులు చేశారు. ఏకకాలంలో 15 చోట్ల జిఎస్టీ అధికారులు సోదాలు చేశారు. హైదరాబాద్‌లో సోమవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు, సిబ్బందికి సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలలో కేంద్ర జిఎస్టీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిర్మాతలు నవీన్ యర్నేని, రవిశంకర్ ఇళ్లు, కార్యాలయంలో కేంద్ర జిఎస్టీ సోదాలు చేస్తోంది. లావాదేవీలు, ఆదాయ పన్ను చెల్లింపులపై ఆరా తీస్తున్నారు. అగ్ర హీరోలు, భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్ వరుస సినిమాలను నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణాలకు సంబంధించిన చెల్లింపులు, తదితర అంశాలపై వివిధ పత్రాలను కేంద్ర జిఎస్టీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ గతంలో శ్రీమంతుడు, జనతా గ్యారేజ్, రంగస్థలం, సర్కారు వారి పాట, పుష్ప ది రైజ్ చిత్రాలను నిర్మించింది. ప్రస్తుతం ఆ సంస్థే వాల్తేరు వీరయ్య, వీర సింహారెడ్డి సినిమా లను నిర్మిస్తోంది. సంక్రాంతికి ఆ రెండు సినిమాలు విడుదల కానున్నాయి. తాజాగా ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రారంభించింది. అల్లు అర్జున్‌తో పుష్ప చిత్రాన్ని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సోమవారం నుంచి పుష్ప-2 చిత్రీకరణ మొదలు పెట్టింది.

## పవన్‌కల్యాణ్ వారాహికి రవాణా శాఖ లైన్‌క్లియర్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కల్యాణ్ ప్రచార రథం వారాహి వాహనానికి సంబంధించి తెలంగాణ రవాణా శాఖ లైన్ క్లియర్ చేసింది. వారాహి వాహనానికి రిజిస్ట్రేషన్ ఇప్పటికే పూర్తయిందని రవాణా శాఖ వెల్లడించింది. ఈ వాహనానికి అన్ని అనుమ తులు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పాపారావు వెల్లడించారు. వారాహి వాహనం రంగు ఎమరాల్డ్ గ్రీన్ అని ఆయన స్పష్టం చేశారు. వాహనం బాడీ తయారీకి సంబం ధించిన సర్టిఫికెట్‌ను పరిశీలించా మని, అనీన నిబంధనలకు అనుగుణం గానే ఉన్నాయన్నారు. వాహనం రిజిస్ట్రే షన్ కోసం చట్ట ప్రకారం ఎటువంటి అభ్యంతరాలు లేకపోవ డంతో వారాహి వాహనం రిజిస్ట్రే షన్ చేసినట్లు చెప్పారు. వారాహి వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ టిఎస్ 13 ఇఎక్స్ 8384 అని కూడా వెల్లడించారు.

## రైల్వే శాఖలోని 3.16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్ డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3లక్షల 15వేల 823 వివిధ కేట గిరీల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయిన పల్లి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాజ్యసభలో ప్రశ్నోత్త రాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు మల్లిఖార్జున ఖర్గే అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ రాత పూర్వకంగా సమాధానమిస్తూ రైల్వే శాఖలో ఉన్న ఖాళీ ఉద్యోగాల జాబితాను విడుదల చేశారని వినోద్ తెలిపారు. ఆజాబితా ప్రకారం సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో కూడా 17,134 వివిధ కేటగిరీల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన వివరించారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన నలుగురు బిజెపి ఎంపీలు ఖాళీగా ఉన్న రైల్వే ఉద్యోగాల భర్తీ కోసం ఎందుకు పట్టించుకోవడం లేదని వినోద్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్స్ జారీచేస్తూ ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేసిన విషయాన్ని వినోద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైల్వే శాఖతో పాటు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కృషి చేయాలన్నారు.

# దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేసిన బిజెపి సర్కారు



- రూపాయి విలువ భారీగా పతనమైంది
- లోకసభలో ఎంపి, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఎనిమిది సంవత్సరాలుగా మోడి పాలనలో భారీగా కరెన్సీ విలువ రికార్డు స్థాయిలో పడిపోయిం దన్నారు. లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో రూపాయి విలువ పతనంపై ప్రశ్నించారు. డాలర్తఓ పోల్చితే రూపాయి పతకాన్ని అరికట్టడానికి కేంద్రం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలుపాలని కోరారు. గతంలో రూపాయి విలువ 69కి పడిపోయినప్పుడు గుజరాత్ సిఎంగా ఉన్న మోడి రూపాయి ఐసియులతో పడిపోయిందని అన్నారని, కానీ ఇప్పుడు రూ.82ను దాటిపోయిందన్నారు. బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని విమర్శించారు. గత మూడు సంవత్సరాలలో మొత్తం స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తూ ఫారెక్సు ఇన్‌ఫోలను పెంచడానికి ఆర్‌బిఐ తీసుకున్న చర్యల వివరాలు తెలుపాలన్నారు. ఈ యేడాది మొత్తం రూపాయి పతనం కొనసాగుతనే ఉందని, 2021 డిసెంబరు నుంచి రూపాయి విలువ క్షిణించడం మినహా బలపడింది లేదన్నారు.

బిజెపి అధికారం చేపట్టిన 2014 నుంచి ఇప్పటి వరకు రూపాయి విలువ భారీగా పతనం చెందిందన్నారు. ఈ ఎనిమిది సంవత్సరాలలో ప్రపంచ ప్రధాన కరెన్సీల కంటే భారత్ కరెన్సీ పతనమే ఎక్కువగా ఉందన్నారు. ఈ యేడాది ఇప్పటి వరకు 11.75 శాతం దేశీయ కరెన్సీ పతనమయిందన్నారు. ఒకే యేడాదిలో ఇంతగా క్షణించడం ఇదే తొలిసారి అన్నారు. ప్రభుత్వ విధానాలు అటు ప్రత్యక్షంగా, ఇటు పరోక్షంగానూ రూపాయి విలువను దిగజారుస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని విమర్శించారు. రూపాయి పతనంతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, వస్తు సేవలకు ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసే వస్తువులకు ఎక్కువ ధర చెల్లించాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరు భారత ఆర్థిక వ్యవస్థపై ఇన్వెస్టర్ల నమ్మకాలు సన్నగిల్లేలా చేసిందన్నారు. స్వాతంత్ర్యం తరువాత నుంచి 2014 వరకుకేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు దేశం కోసం చేసిన అప్పులు రూ.55,87,149 కోట్లు అయితే 2014 నుంచి ఇప్పటి వరకు ఈ ఎనిమిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం చేసిన అప్పులు రూ.80,00,744 కోట్లు అన్నారు. 67 సంవత్సరాలలో దేశాన్ని పాలించిన ప్రభుత్వాలన్ని కలిపి చేసిన అప్పుల కంటే కేవలం ఎనిమిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం చేసిన అప్పులే ఎక్కువ అంటూ మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందన్నారు. ఓవైపురూపాయి విలువ రోజురోజుకు పడిపోతున్న మోడి ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందని ఎద్దేవా చేశారు. భారత్ మార్కెట్‌లపై నమ్మకాలు సన్నగిల్లుతున్నా, ఇన్వెస్టర్లకు విశ్వాసం కలిగించేందుకు మోది సర్కార్ ఒక్క విధానపరమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు.



## పిఆర్సీ, డిఎ బకాయిలపై
## జనవరి 7 నుండి ఆర్టీసి కార్మికుల మౌనపాదయాత్ర

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నికల కోడ్ ముగిసి నెల రోజులు దాటిపోయినా వేతన సవరణ, డీఏ బకాయిల చెల్లింపు విషయంలో ఆర్టీసీ యాజమాన్య వైఖరిని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేయాలని కార్మిక సంఘాల జేఏసి నిర్ణయించింది. మునుగోడు నియోజకర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య నిర్వహించిన అత్య వసర సమావేశంలో దీనికి సంబంధించి కార్యాచరణను రూపొందించింది. ఇందులో భాగంగా మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ నుండి హైదరాబాద్‌కు మౌన ప్రదర్శనతో పాదయాత్ర చేయాలని నిర్ణయించింది. ఇందుకు గాను జనవరి 7వ తేదీన పాదయాత్రను ప్రారంబించి 3 రోజులు కొనసాగించిన తదుపరి 9వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ముగించనుంది. ఈ మౌన పాదయాత్రకు మద్దతు కోరుతూ ఆర్టీసీలోని అన్ని కార్మిక సంఘాలకూ లేఖలు రాయనుంది. ఈ పాదయాత్రలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికులు వీక్లీ ఆఫ్, స్పెషల్ ఆఫ్, ఇన్ కమింగ్ అయిన వారు పాల్గొనాలని సమావేశం కోరింది. ఈ సందర్భంగా మునుగోడు ఆర్టీసీ కార్మికుల సమాఖ్య ఛైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ కార్మికుల సమాఖ్య నాయకులతో వివిధ దఫాలుగా చర్చలు జరిపిందన్నారు. ప్రధానంగా 2017 ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన వేతన సవరణ గురించి మునుగోడు ఎన్నికల కోడ్ నుండి మినహాయింపుకై అనుమతి కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసిందని, అయితే కోడ్ పూర్తి అయినా ఇంత వరకూ తిరిగి దాని గూర్చి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఆర్టీసీ కార్మికులకు రెండు వేతన సవరణలు చేయాల్సి ఉందని చెబుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2018 జూలై 1 నుండి 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి పే స్కేల్ చేసిందని చెప్పారు. అయితే ఆర్టీసీ కార్మికులకు అమలు చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ అత్యవసర సమావేశంలో కన్వీనర్ ఎంవి చారి, ముఖ్య సలహాదారు బిజెఎం రెడ్డి, వైస్ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, సలహాదారు అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల ప్రాతిపదికన బిసి కులగణన చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా బిసి ప్రాతిపదికన బిసి కులగణన చేయాలని కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిసి ప్రధాని వస్తే బిసిలకు మంచి రోజులు వస్తాయని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదన్నారు. సోనియా గాంధీ పార్లమెంటులో ఓబిసి బిల్లు పెట్టి రిజర్వేషన్లు తీసుకుని వచ్చిందన్నారు. ఎనిమిది సంవత్సరాల తరువాత ప్రధాని మోడికి ఆర్థిక పరిస్థితి బాగాలేదని గుర్తుకు వచ్చిందన్నారు. ప్రజలకు హామీల మీద హామీలు ఇస్తున్నారు. దానికి డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని హామి ఇచ్చాడు. ఈ లెక్కల ప్రకారం ఎనిమిది సంవత్సరాలకు 16కోట్ల ఉద్యోగాలు ఇచ్చాడా? అంటూ ప్రశ్నించారు. విశాఖ స్టీలు ఫ్యాక్టరీని కూడా ప్రైవేటు పరంచేయాలని చూస్తున్నాడ న్నారు. తిరుపతి దేవస్థానం సన్నిధిలో ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పాడని, కానీ అమలు లేదన్నారు. ఇప్పుడు దేశ ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పున్నాడన్నారు.

## తెగుళ్ల బారిన పసుపు పంట

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** పసుపు పంటపై తెగుళ్లు విజృంభిస్తున్నాయి. మర్రాకు తెగులు, దుంప తెగులు వంటివి వ్యాపించడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో 64 వేల ఎకరాల్లో పసుపు పంటను సాగు చేశారు. పంట చేలల్లో నీరు నిలవడంతో తదుపరి రోజుల్లో మొక్కలు దుంప తెగులు సోకింది. ఈ దుంపకుళ్లు కారణంగా పసుపు మొక్కలు కింది భాగాన కొమ్ము పిలకలు నీటిలో ముగిగిపోయాయి. ఈ విధంగా పసుపు చేలల్లో దాదాపు 60 శాతం పంట దుంపకుళ్లు సోకినట్లు రైతులు వాపోతున్నారు. దీనికి తగినట్లుగా పసుపు చేలకు మర్రాకు తెగులు వ్యాపిస్తోంది. వీటి కారణంగా దుంప తెగులు సోకిన పసుపు కొమ్ముల్లో ఎదుగుదల లోపం ఏర్పడి దిగుబడి తగ్గిపోయింది. సాధారణంగా ఎకరానికి 20 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. అయితే దుంప తెగులు కారణంగా ఎకరానికి 7 క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఎకరం పసుపు సాగు చేయడానికి దాదాపు 1.20 లక్షల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. తెగుళ్లకు తోడు ప్రస్తుతం క్వింటాల్ ధర 6 వేల రూపాయల లోపు పలుకుతోందని అంటున్నారు. ఒకవైపు తెగుళ్లతో దిగుబడి తగ్గిపోగా, మరోవైపు ధరలు లేకపోవడంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఫాంహౌస్ కుట్ర కేసు..
## నందకుమార్ బెయిల్ పిటిషన్‌పై విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయి బెయిలు పొంది మరో కేసులో మళ్లీ అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న హైదరాబాద్ వాసి నందకుమార్ సోమవారం నాడు నాంపల్లి కోర్టులో బెయిలు పిటిషన్ దాఖలు చేశాడు. బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన మూడు చీటింగ్ కేసులపై బెయిలు ఇవ్వాలని అతను దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు దీనిపై పోలీసులకు తాఖీదులు జా రీ చేయడంతో పాటు విచారణను వాయిదా వేసింది. మరోవైపు ఫాం హౌస్ కుట్ర కేసులో నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహయాజులు సోమవారం నాడు బంజారాహిల్స్ పోలీసుల ఎదుట హాజరయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసుల ఎదుట హాజరై సంతకాలు చేసిన తరువాత వారు తమ న్యాయవాదులతో కలిసి వెళ్లి పోయారు.

## దగ్గు నివారణకు ఆయుర్వేద ఔషధం

### వాసా తులసి ప్లస్ పేరుతో లీహెల్త్ ఔషధం

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** దగ్గు నివారణకు కొత్త ఆయుర్వేద ఔషధం మార్కెట్‌లోకి వచ్చింది. వైద్యపరంగా నిరూపితమైన సహజ పదార్థాలతో ఔషధాన్ని తయారుచేశారు. వాసా తులసి ప్లస్ పేరుతో ఈ ఔషధాన్ని లీ హెల్త్ డొమెయిన్ ఫార్మా కంపెనీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. వైద్యపరంగా నిరూపితమైన సహజ పదార్థాలైన వాము పువ్వుతోపాటు ప్రిమ్‌రోజ్, తాలీస పత్రం, వస, తులసి, శొంఠి, దుష్టపుతీగ, అతిమధురం, పిప్పళ్లు, దాల్చినచెక్క, లవంగం, నల్లమిరియాలు, పుదీనాతో ఈ దగ్గు ఔషధాన్ని రూపొందించినట్టు లీ హెల్త్ డొమెయిన్ డైరెక్టర్ లీలారాణి మీడియాకు తెలిపారు. కఫాన్ని తొలగించడానికి వస, వాము సాయపడనున్నాయి. శ్వాస తీసుకోవడంలో ఉన్న ఇబ్బందులను వాసా తులసి ప్లస్ తొలగిస్తుంది. వీటితోపాటు అస్తమా, దగ్గు-జలుబు, కోరింత దగ్గు, ఈసినోఫీలియా, గొంతు నొప్పి, బొంగురు గొంతు, సైనసైటిస్ వంటి సమస్యల నుంచి కూడా ఈ ఔషధం ఉపశమనం కలిగించనున్నట్టు చెప్పారు. ప్రస్తుతం ఈ ఔషధం అన్ని ముందుల దుకాణాల్లోనూ.. లీహెల్త్ డొమెయిన్ వెబ్‌సైట్‌లోనూ, అమెజాన్‌లో లభిస్తున్నట్టు తెలిపారు.

# బహుజనుల ఐక్యతతోనే రాజ్యాధికారం

- బిఎస్పీ స్టేట్ చీఫ్ ప్రవీణ్‌కుమార్

**బెజ్జంకి, డిసెంబరు 12, ప్రభాతవార్త:** బహుజనుల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమ వుతుందని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బిఎస్పీ పార్టీ చేపట్టిన రెండోదశ పాదయాత్రలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రేగులపల్లి, గుగ్గిళ్ల, తోటపల్లి, వడ్లూరు, బేగంపేట, బెజ్జంకి గ్రామాల్లో బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పాదయాత్ర చేపట్టి ఆయా గ్రామాల్లో బిఎస్పీ పార్టీ జెండాలను అవిష్క రించారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. గుగ్గిళ్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ లేక పిల్లలు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తోటపల్లి రిజర్వా యర్ నిర్మాణం కోసం సేకరించిన 1600 ఎకరాల భూమిలో తిరిగి రీడిజైన్ పేరుతో కేవలం 150 ఎకరాల్లో మాత్రమే రిజర్వా యర్‌ను నిర్మించి మిగిలిన భూమిని రైతు లకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తు న్నారని వాపోయారు. మిగులు భూమిలో 130 ఎకరాలను ఓ ప్రైవేటు సంస్థకు పట్టా చేయించినప్పుడు అదేవిధంగా రైతుల భూమి రైతులకు తిరిగి పట్టా చేయిం చాల న్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాల హయాంలో భూమిలేని నిరుపేదలకు భూపంపిణీ పథకం ద్వారా అందజేసిన భూములను రాష్ట్ర సర్కారు స్వాధీనం చేసుకొని అమ్ముకుంటూ రియల్ వ్యాపారం చేస్తున్నదన్నారు. ఇతర రాష్ట్రాల్లో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల రిజ ర్వేషన్‌ను అమలు చేస్తుంటే రాష్ట్రంలో మాత్రం అమలు చేయడం లేదని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో 27శాతం నుంచి 50శాతం వరకు రిజర్వేషన్ పెంచేలా తీర్మానించాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు ప్రజాధనాన్ని దోచుకుంటుందన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న అర్ఎస్ ప్రవీణ్‌కుమార్

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ అవేమి పట్టనట్లు మతవిద్వేశాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ముత్తన్నపేటలో అసైన్డ్ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

### బిఎస్పీ జెండా గద్దె ధ్వంసంపై ఆగ్రహం

బిఎస్పీ పార్టీ అధ్యక్షుడు అర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పర్యటనకు ముందు తోటపల్లి గ్రామంలో నిర్మించిన బిఎస్పీ జెండాగద్దెను రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని స్థానిక నాయకులు తెలపడంతో ముందుగా ధ్వంసమైన జెండా గద్దెను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పద న్నారు. కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నాయ కులు నల్లాల శ్రీనివాస్, బోనగిరి ప్రభాకర్, అక్కనపల్లి శిరీష, జున్ను, నిషాని, సురేష్, స్వరూప, అయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారిగా పెంపుడు జంతువులకు క్రెమటోరియాలు

### జిహెచ్‌ఎంసి అన్ని సర్కిళ్ల పరిధిలో 6 కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి పరిధిలో స్వచ్ఛంద సంస్థ సహకారంతో రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా పెంపుడు జంతువుల క్రిమటోరియాలను ఏర్పాటుచేస్తుంది. ఫుతుల్లాగూడంలో దీన్ని ఏర్పాటు చేశారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు జిహెచ్‌ఎంసి పరిధిలో ఐదు పెంపుడు జంతువుల క్రిమిటోరియాలను ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఫీపుల్స్ ఫర్ అనిమల్స్ సహకారంతో పెంపుడు జంతువుల శ్మశాన వాటికను మంత్రి ప్రారంభోత్సవం చేశారు. జిహెచ్ఎంసి పరిధిలోని మిగితా జోన్‌లలో ఒక్కోక్కటి చొప్పున ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిండంతో ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఫతుల్లాగూడలో ఫీపుల్స్ ఫర్ అనిమల్స్ రూ.51.25లక్షలతో అవసరమైన యంత్రాలను కొనుగోలు చేయగా, జిహెచ్‌ఎంసి ద్వారా మరో రూ.33.50 లక్షల వ్యయంతో సదుపాయాలతో కల్పించారు. దీంతో అక్కడ అన్ని వసతులతో పెంపుడు జంతువుల శ్మశాన వాటిక సిద్ధం చేశారు. ఈ కేంద్రాన్ని స్వచ్ఛంద సంస్థ, నామమాత్రపు రుసుమును పెంపుడు జంతువులను ఎల్‌పిపిజి గ్యాస్‌తో భస్మీకరణ చేస్తారు. కాలుష్య నియంత్రణ మండలి నియమనిబంధనల మేరకు ఎలాంటి కాలుష్యం లేకుండా జిరో ఉద్గారాలతో శాస్త్రీయ పద్ధతిలో పెంపుడు జంతువులను కోసం గౌరవ ప్రదమైన అంత్యక్రియలు జరపనున్నారు. ఫతుల్లాగూడతో పాటు చుడీబజార్, అంబర్‌పేట, మహదేవ్‌పూర్, కెపిహెచ్‌బి కాలనీలలో ఏర్పాటు చేసిన యానిమల్ కేర్ సెంటర్‌లో పెంపుడు జంతువుల క్రిమటోరియంలు ఏర్పాటు చేస్తారు. శేరిలింగంపల్లి జోన్, నల్లగండ్ల, చార్మినార్ జోన్‌లో కాటేదాన్‌లో నూతనంగా యానిమల్ కేర్ సెంటర్ నిర్మాణం చేసేందుకు స్థల సేకరణ పూర్తిచేశారు. కేంద్ర ప్రభుత్వ యానిమల్ వెల్ఫేర్ బోర్డు సూచనలతో పాటు జిహెచ్‌ఎంసి నిబందనల ప్రకారంగా పెంపుడు జంతువుల క్రిమటో రియంలను ఏర్పాటు చేయనున్నారు. ఫతుల్లాగూడ పీపుల్స్ ఫర్ యానిమల్స్ స్వచ్ఛంద సంస్థ సహకారం చేయగా, నూతనంగా ఏర్పాటుచేసే ఈ కేంద్రాలను భస్మీకరణ చేసే యంత్రాలు, జిహెచ్‌ఎంసి నిధులతో ఏర్పాటుచేస్తారు. వాటి నిర్వహణ మాత్రం స్వచ్ఛంద సంస్థలు చేస్తాయి. ఈ సంస్థలు జిహెచ్‌ఎంసి నిర్ణ యించిన ధరకే పెంపుడు జంతువులను అంత్యక్రియలు జరుపుతారు. స్వ చ్ఛందసంస్థల రికార్డు, ఎల్‌పిజి గ్యాస్, భద్రపరిచేందుకు ఫ్రిడ్జ్‌లు అవసరమైన సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఇతరత్రా ఖర్చులు స్వచ్ఛంద సంస్థ భరించాల్సి ఉంటుంది.

# సింగరేణి బొగ్గు తెలంగాణ హక్కు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గు తెలంగాణ హక్కు అని ప్రకృతి వనరులను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామని మాజీ ఎంపి పొన్నంప్రభాకర్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసినమీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగు బొగ్గు గనులను కేంద్రం ప్రైవేటీకరణ చేస్తుందని టిఆర్ఎస్ ఆరోపిస్తుందన్నారు. వాస్తవంగా సింగరేణిలో ఏ నిర్ణయం తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం ఉండాలన్నారు. తాడిచెర్ల గనుల ప్రైవేటీకరణ రద్దుచేసి సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. తాడిచెర్ల బొగ్గు గనులను జెన్‌కో ద్వారా ఏఎంఆర్ కంపెనీకి కట్టబెట్టారన్నారు. ఎఎంఆర్ కంపెనీకి గుట్టుచప్పుడు కాకుండా 30 సంవత్సరాల పాటు అప్పజెప్పారన్నారు. కెసిఆర్ కుటుంబసభ్యుల భాగస్వామ్యం ఉందని, ఇది వేల కోట్ల కుంభకోణం అన్నారు. ఇందులో అవినీతి జరినట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. మరి 49 శాతం వాటా ఉన్న కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. ఈ అంశంపై సిబిఐడి, ఈడికి, బొగ్గు మంత్రిత్వ శాఖకు లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

> ప్రకృతి వనరులను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం..
> కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటం చేస్తాం: మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

20వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారన్నారు. కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ బొగ్గు గనుల కేటాయింపులపై దర్యాప్తు సంస్థలతో విచారణకు ఆదేశించాలన్నారు. రోశయ్య సిఎంగా ఉన్నప్పుడు ప్రైవేటీకరణ వద్దు అన్నవాళ్లు ఇప్పుడు ఎలా ఇస్తారని ప్రశ్నిం చారు. తాడిచెర్ల గనుల కేటాయింపును రద్దు చేయాలని, ఆ అధికారం కేంద్రానికి ఉందన్నారు. తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ అవినీతి గురించి మాట్లాడే బిజెపి, బొగ్గు గనుల కేటాయిం పులో అవినీతిపై కమలం నేతలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ఒక్కటేనని ఈ ఉదంతంతో మరోసారి అర్థమవయిందన్నారు. ప్రకృతి వనరులను దోచుకుంటుంటే చూస్తు ఊరుకోమని, కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామని, సింగరేణి బొగ్గు, తెలంగాణ హక్కు అన్నారు.

### మక్కలపై నేతల కన్ను..
## వెయ్యి కోట్ల కుంభకోణం

### నేతల అవినీతిపై విచారణ జరిపించాలి: మాజీ విప్ ఈరవర్తి అనిల్

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆకలితో ఉన్న కోడి మక్కలు తింటుందని, ఆ ఫీడ్‌ను దొరక్కుండా చేసి కుంభకోణం రాష్ట్రంలో జరుగుతుందని, ఇది చాలా బాధకరం అని మాజీ విప్ ఈరవర్తి అనిల్ అన్నారు. కోడి తినే తిండిని కూడా గులాబి నేతలు మింగేస్తున్నారంటూ మండిపడ్డారు. టిఆర్ఎస్ నేత ఎంపి రంజింత్‌రెడ్డి, బిజెపి నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావులు ఈ కుంభకోణానికి తెర తీశారన్నారు. మార్క్‌ఫెడ్ అధికారులతో కుమ్మక్కై పెద్ద నాయకుల కంపెనీలకు సబ్సిడీలతో మక్కలు వెళ్తున్నాయన్నారు. దాని వల్ల చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారన్నారు. సన్న,చిన్న కారు రైతులకు సబ్సిడీ ఇవ్వకుండా బడాయ నేతలకు రాయితీలు వెళ్తున్నాయరు. లాలూప్రసాద్ యాదవ్ దాణా కుంభకోణం తరహాలో రాష్ట్రంలో నేతల అవినీతి జరుగుతుందన్నారు. ఈ అంశంపై సిబిఐ విచారణ చేయాలన్నారు వెయ్యికోట్ల రూపాయల వరకు కుంభకోణం జరిగినట్లు అంచనా అన్నారు. రంజిత్‌రెడ్డి, ఈటల రాజేందర్ పౌల్ట్రీ వ్యాపార భాగస్వాములు అన్నారు. విచారణ జరపకపోతే ఈటలకు కూడా సంబంధం ఉన్నట్లుగా భావించవచ్చునన్నారు. బిజెపి,టిఆర్ఎస్ ఒక్కటే నని ఈ ఘటనతో మరోసారి రుజువు అయిందన్నారు. బిఆర్ఎస్ రూపంలో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చి బిజెపికి అధికారం కట్టబెటాలని సిఎం కెసిఆర్ చూస్తున్నారన్నారు. ఈ విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మొదట్నుంచి చెప్తూనే ఉన్నారన్నారు.




## నేటి నుంచి ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు

- మధ్యాహ్నం బహిరంగ సభ.. సాయంత్రం ప్రతినిధుల సభ
- ఒయు ఠాగూర్ ఆడిటోరియంలో మహాసభలు

**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఆ నేటి(మంగళవారం) నుంచి ఈ నెల 16 వరకు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జాతీయ మహాసభలు హైదరా బాద్‌లో జరగ నున్నాయి. ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం విద్యార్థులతో నెక్లెస్ రోడ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రతినిధుల సభ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం జరిగే బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారు. ప్రతినిధుల సభను తమిళనాడు హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రు ప్రారంభిస్తారు. 16న ఎస్ఎఫ్ఐ జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి సారి హైదారబాద్ నగరంలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కూడా 2004లో హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ కళాభవన్‌లో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను నిర్వహించారు. మహాసభలను అందరికి విద్య, అందరికి ఉపాధి.. ఐక్యంగా అందరూ అనే నినాదంతో నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సెంట్రలైజేషన్(సీ), కమర్షలైజేషన్(సీ), కమ్యూనలైజేషన్(సీ) అపూ త్రీ సీ తో ముందుకు సాగుతోందన్నారు. 750 మంది దేశీయ ప్రతినిధులతోపాటు 7 దేశాల విదేశీ ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. మహాసభల్లో జాతీయ విద్యా విధానం-2020 వ్యతిరేకించడమే కాకుండా ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని రూపొందించనున్నట్టు జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్ తెలిపారు. మహాసభల్లో రూపొందించిన ప్రత్యామ్నా విద్యా విధానాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. దేశంలో నాణ్యమైన విద్య అందిరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగాన్ని కేంద్రం నిర్లక్ష్యానికి గురిచేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే జాతీయ విద్యా విధానం-2020ని రూపొందించిందని మండిపడ్డారు. విద్యను కేంద్రీకరణ చేయడానికి కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టురట్టు



పట్టుబడిన డ్రగ్స్‌ను చూపిస్తున్న కమిషనర్ మహేష్‌భగవత్

- రూ.10 కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేసిన రాచకొండ పోలీసులు
- కొరియర్ ద్వారా విదేశాలకు మాదకద్రవ్యాల సరఫరా

**హైదరాబాద్ (నాచారం, నేరేడ్‌మెట్), డిసెంబరు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. పెళ్లి బృందం ముసుగులో డ్రగ్స్ రవాణా చేస్తున్న ముఠా రాచకొండ పోలీసులకు చిక్కింది. చైన్నైకి చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుంచి 8.5 కిలోల మత్తు మందైన సుడోఎఫిడ్రిన్ స్వాదీనం చేసుకున్నారు. చెన్నై నుంచి హైదరాబాద్ పెళ్లి వస్త్రాలు తెస్తున్నట్లుగా డ్రామా ఆడుతూ పెళ్లి వస్త్రాల మాటున డ్రగ్స్‌ను కొరియర్ ద్వార నగరానికి తీసుకొస్తుంది ఈ ముఠా. ఇది పసిగట్టిన నాచారం పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు గుట్టుగా సాగుతున్న ఈ దందాను రట్టు చేశారు.

ఈ మేరకు సోమవారం రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ ఈ కేసుకు సంభందించి వివరాలను వెల్లడించారు. చెన్నై ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖాసీం, రసూలుద్దీన్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. మాదకద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో మధురై చెన్నై ప్రాంతాలకు డ్రగ్స్‌ను తరలించిన ఈ ముఠా చెన్నైలో డీఆర్ఐ అధికారుల పటిష్ఠ చర్యలతో కొత్తమార్గాలను ఎంచుకున్నారు. హైదరాబాద్‌ధ, పుణేకు బస్సుల్లో వెళ్లి అక్కడి నుంచి విమానాశ్రయాలకు తరలిస్తారు. అక్కడి నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు ఎగుమతి చేస్తున్నారు.

విమానాశ్రయాల్లో తనిఖీ కేంద్రం వద్ద పొడిపదార్థాలు గుర్తించే అవకాశం లేకపోవటంతో దీనిని ఆసరగా చేసుకొని వస్త్రాల పెట్టెలో డ్రగ్స్‌ను తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఖాసీం, రసూలుద్దీన్ చెన్నై నుంచి బస్సులో వచ్చి హైదరాబాద్ నాచారంలో ఉన్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు వారిని పట్టుకున్నారు.

### నూతన సంవత్సర వేడుకల కోసం సరఫరా

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ సారి డ్రగ్స్ పంపేందుకు ప్రణాళికను రచించినట్లు ముఠాలోని మహ్మమద్ ఖాసీం వెల్లడించినట్లు పోలీసులు చెప్పారు. ఈ తరహాలో హైదరాబాద్ నుంచి 8 సార్లు పుణే నుంచి 7 సార్లు విదేశాలకు డ్రగ్స్ తరలించినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో మధురైలో వీరు పోలీసులకు పట్టుబడటంతో హైదరాబాద్ నుంచి నఃలీ గుర్తింపు కార్డులతో దందాను సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అధికారి సుధీర్ బాబు, మల్కాజిగిరి డీసీపీ రక్షితా కె. మూర్తి, ఎస్ఓటీ డీసీసీ కె.మురళీధర్, ఏసీపీ నరేష్‌రెడ్డి, నాచారం ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు ఎస్ఓటీ పోలీసులు పాల్గొన్నారు.

# స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్




నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మల్దకల్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా స్వామివారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్, నజుముల్లా, కార్యదర్శి తిమ్మప్ప, ఉప్పరి కృష్ణ, గోపాల్, హనుమేష్, రామాంజనేయులు, రంగస్వామి, నాగేష్, రమేష్, తిమ్మప్ప, లక్ష్మన్న, ఆశన్న, నేతన్‌లతో పాటు గట్టు మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, ఆలూర్ వెంకట్ రాములు, ఉలిగెప్ప మోహన్, జమ్మన్న, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమనగౌడ్, ఎల్లేష్, ధరూర్ మండల నాయకులు గోవిందు, మునెప్ప, రంగస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ బృందం

**నారాయణపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళబృందం, షీటీం, ఆంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళలపై వేదింపులు, లీడర్‌షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకున్న దశలో చదువుకోవాలని, చిన్న చిన్న కారణాలతో బడి మానేసి పనులకు వెళ్లరాదని, తోటి విద్యార్థులు ఎవరైనా బడి మానేసి పనులకు వెళ్లిన, బాలకార్మికులుగా పనిచేసిన పోలీస్ వారికి తెలియజేయాలని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశలో చదువుకోవాలని తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబర్చాలని, ఆటలు ఆడడం వల్ల శారీరక ధారుఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్‌బెల్టు ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపర్చాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషక ఆహారం అందించాలి



అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు గుడ్డు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకటరమణ

**ఖిల్లాఘణపురం, డిసెంబర్12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ క్యామ వెంకటరమణ సోమవారం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులకు, మహిళలకు పోషకాహారం అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. మహిళలకు గుడ్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందించే పోషక పదార్థాలను లబ్దిదారులకు చేరే విధంగా చూడాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు అక్షరాలు నేర్పాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని నమోదు చేయడంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మహిథలు పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా ముత్యాలు ఎన్నిక



**పదర, డిసెంబరు 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గంగా ఎన్నికైన బాలుస అరుణ శ్రీనివాసులు వీరితో పాటు డైరెక్టర్లు సోమవారం గువ్వల బాలరాజ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్‌గా పదర మండలానికి చెందిన తగుల ముత్యాలు యాదవ్, మూడుమిళ్ల గ్రామానికి చెందిన కృష్ణలు ఎన్నికయ్యారు. వీరికి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వనపర్తి మున్సిపాలిటీ ట్యాక్స్ వసూళ్లలో జరిగిన అవినీతిపై విచారించండి

*అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్‌కు వినతిపత్రం ఇచ్చిన బీఎస్పీ నాయకులు*

**వనపర్తి టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాల నుండి ట్యాక్స్‌ల వసూళ్లలో జరిగిన అక్రమాలు, అవినీతిలో మున్సిఆపలిటీ అధికారుల హస్తమున్నట్లు అనుమానాలు ఉన్నందున పై అవినీతి పై లోతుగా సమగ్ర విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని నగదును చట్టపరంగా రికవరీ చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఇన్ని అక్రమాలు జరిగినా చూస్తూ నిర్లక్ష్యం వహించిన తన అసమర్థతను చాటుకున్న మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ ను అనర్హుడిగా ప్రకటించాలని, బాద్యులైన వారందరిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీఎస్పీ పార్టీ ఇన్చార్జ్ గణపురం కృష్ణ, జిల్లా అధ్యక్షులు నాగనమోనీ చెన్నరాములు ముదిరాజ్, ఉపాధ్యక్షులు చింతకుంట చిరంజీవి, జిల్లా నాయకులు బహుజన రమేష్ పాల్గొన్నారు.



# సాగునీటి రాకతో పెరిగిన ఉపాధి అవకాశాలు

◆ఊరూర దర్శనమిస్తున్న ధాన్యపు రాశులు ◆వ్యవసాయాన్ని పండుగలా మార్చిన కేసీఆర్ ప్రభుత్వం ◆రైతు ఆగ్రోస్ రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపు తో రాష్ట్రంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణంతో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు పెరిగి వలసల జిల్లాకే ఇతర జిల్లాల నుండి ఉపాధి కోసం కూలీలు వలస వస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం కొత్తకోట మండలం ముమ్మళ్లపల్లి శివారులో వ్యాపారి విశ్వనాదం వెంకటరమణ శెట్టి నూతనంగా ఏర్పాటు చేసిన రైతు ఆగ్రోస్ ఇండస్ట్రీస్ (రైస్‌మిల్) ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి విశ్వనాదం లక్ష్మి, ఎంపీపీ గుంత మౌనిక, బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీరు రాకతో రాష్ట్రంలోని ఏ గ్రామంలో చూసినా ధాన్యపు రాశులు కనిపిస్తున్నాయని ఒకప్పుడు వ్యవసాయం దండుగ అన్నవారే కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయాన్ని పండగలా చేసామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరి ధాన్యం పెద్దఎత్తున దిగుబడి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని దాంతో రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లుల ఏర్పాటు కూడా పెరిగి మహిళలు, హమాలీలకు, నిర్మాణరంగ కూలీలకు ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున పెరిగాయని పేద, మధ్యతరగతి వ్యక్తులు కూడా యువ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని రైస్ మిల్ నిర్వాహకులు విశ్వనాదం వెంకటరమణ ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, డీసీసీబ డైరెక్టర్ వంశీధర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీను, సింగిల్‌విండో చైర్మెన్ వాసుదేవా రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు హనుమంతు యాదవ్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



రైతు ఆగ్రోస్ రైస్ మిల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆర్యవైశ్య సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు విశ్వనాదం లక్ష్మి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విశ్వనాదం వెంకటరమణ కుటుంబ సభ్యులు

# పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

●రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉద్యమనేత కేసీఆర్ ఉండడం తెలంగాణ ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమని పేద ప్రజల పక్షపాతిగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముమ్మళ్లపల్లి దగ్గర రైతు ఆగ్రోస్ రైస్‌మిల్ ను ప్రారంభించేందుకు వచ్చిన ఆయన రైస్ మిల్ ప్రారంభించిన అనంతరం నియోజకవర్గంలోని 25మంది లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం లబ్దిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో కూడా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలిపివేయకుండా కొనసాగించిన మహానేత కేసీఆర్ అని రైతు భీమా, రైతు బంధు వంటి పథకాలను ప్రారంభించి దేశానికే సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అండగా నిలుస్తుందని పేద ఆడపిల్లల పెళ్లిల్ల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేసి ఆడపిల్లల పెళ్లిలు తల్లిదండ్రులకు భారం కాకుండా పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టాడని ఆయన అన్నారు. కొత్తకోట మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థిని మాధురి మెడికల్ కళాశాలలో సీటు రావడం జరిగింది. పేదరికంలోఉన్న మాధురికి ఎమ్మెల్యే తన సొంతంగా రూ. 25 వేలు విద్యార్థినికి అందజేశారు. మాధూరి తండ్రి ఆంజనేయులు ఇటీవలె అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఎంపీపీ గుంత మౌనిక విద్యార్థిని పరిసింథతిని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకురావడంతో ఉన్నత చదువుల కోసం రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక తదితరులు ఉన్నారు.



విద్యార్థిని మాధూరికి రూ.25వేల ఆర్థిక సాయం చేస్తూ చెక్కును అందజేస్తున్న ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

మున్సిపాలిటీల పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి : జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్12 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపాలిటీ ఇంజనీరింగ్, శానిటరీ, మిషన్ భగీరథ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ మున్సిపాలిటీల పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మున్సిపల్ పరిధిలో వసూలు చేయాల్సిన ఆస్థి పన్ను, విద్యుత్, నల్ల పన్నులను బిల్ కలెక్టర్ ద్వారా త్వరగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్సులు పెంచాలని ఆయన తెలిపారు. నర్సరీలలో ఏర్పాటు చేసిన సంచులను త్వరగా నింపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, పంచాయితీ రాజ్ అధికారులు, మిషన్ భగీరథ ఏఈలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

## అందరి సహకారంతో అలంపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా

● అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ● మండలంలో సుడిగాలి పర్యటన చేసిన అలంపూర్ ఎమ్మెల్యే

**ఇటిక్యాల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులను మంజూరు చేయించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం గ్రామాల ప్రజలకు వివరించారు. సోమవారం మండల పరిధిలోని సాతర్ల, ఉదండాపూర్, షాబాద్, వేముల గ్రామాలలో ఎమ్మెల్యే అబ్రహాం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలతో రైతు వేదికలలో సమావేశమై సాతర్ల సర్పంచ్ జయచంద్రారెడ్డి, షాబాద్ ఎంపిటిసి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలతో సమావేశమై గ్రామాలలోని పెండింగ్ పనులను, చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఉమ్మడి రాష్ట్రంలో అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై గత పాలకులు దృష్టి సారించలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, అర్హులైన వారందరికి వివిధ రకాల పింఛన్లు ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామాలలో దళిత బంధు, సొంతింటి స్థలమున్న వారికి రూ. 3 లక్షలతో ఇల్లు కట్టుకునేందుకు అర్హులైన వారి జాబితాను స్థానిక గ్రామాల ప్రజా ప్రతినిధులు వారి జాబితాను ఎంపిక చేయాలని ఆదేశించారు. దేశ సంపదనుఅన్ని రకాల వనరులను కొల్లగొడుతున్న కారణంగా బిజెపిపార్టీని ఎదుర్కొనేందుకుగాను ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్తున్నట్లు గ్రామాల ప్రజలకు వివరించారు. తెలంగాణ ఖ్యాతిని, దేశవ్యాప్తంగా ప్రజలకు వినిపించేందుకు దేశ రాజధానిల గులాబీ జెండా ఎగురవేసేందుకు దేశ రాజధానిల గులాబీ జెండాఎగురవేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నారని అందుకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపిటిసి కేశన్న, నాయకులు తిరుమలరెడ్డి, తిరుపతిరెడ్డి, నడిఎన్న, దానం సోలన్న, పరమేష్‌గౌడ్, సూరి, వెంకన్న, ఖాజా, దావీదు, మన్యం తదితరులు పాల్గొన్నారు.



సాతర్లలో ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్ జయచంద్రారెడ్డి

## అవార్డు గ్రహీతలకు ఆహ్వాన పత్రికలు

జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ ఖాజ కుతుబుద్దిన్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ఉత్తమ సేవలకు గాను బంగారు పతకాలు, సేవా పతకాలు సాధించిన జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈఓలకు ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజా కుతుబుద్దిన్ ఆహ్వాన పత్రికలను అందజేశారు. 2019 20, 2020 21, 2021 22 వార్షిక సంవత్సరానికి గాను ఉత్తమ సేవలు అందించిన వనపర్తి జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అపూర్వ రావు, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డిలకు నాలుగు బంగారు పతకాలు, నాలుగు సేవా పతకాలు లభించడం జరిగిందని, ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈనెల 15వ తేదీన హైదరాబాద్, రాజ్‌భవన్, దర్బార్‌హాల్‌లో గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగ బంగారు పతకాలు, సేవా పురస్కారాలు అందిచడం జరుగుతుందని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలను అందజేస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజాకుతుబుద్దిన్

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత



అక్రమంగా బియ్యం తరలిస్తున్న బొలేరో వాహనాన్ని పట్టుకున్న పోలీస్‌లు

**అయిజ, డిసెంబరు 12 ప్రభాతవార్త:** అయిజ పట్టణ సమీపంలోని చౌరస్తా మీదుగా అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం వాహనాన్ని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాయిచూర్, మేడికొండ రోడ్ చౌరస్తాలోవాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తులు బొలేరో వాహనంలో సుమారు 50 సంచుల 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. వాహన డ్రైవర్ బోయ నర్సింహులు పరారీలో ఉండగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న యజమానిఎరకల శివప్పను అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఎర్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రాజాపూర్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** టిపిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను నియమించడం పట్ల రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు నసీర్‌బేగ్, గోవర్ధన్‌రెడ్డి, జడ్చర్ల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటూ వారిని గుర్తిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

## పందుల స్వైర విహారం

**ఖిల్లాఘణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు భోజనం చేస్తుండగా పాఠశాల ఆవరణలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి కస్తూర్బా విద్యాలయం పాఠశాలలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రహారీ గోడల చుట్టూ పందులు విహరిస్తూ విద్యార్థులను భయాందోళనలకు గురి చేసే విధంగా సంచరిస్తున్న వాటిని పట్టించుకునే నాదుడే కరువయ్యాడని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలను పందులు నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కావడంతో ఓపెన్ డ్రైనేజ్ ఉన్న ప్రాంతాల్లో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ దుర్గం దాన్ని వెదజల్లుతున్నాయి. కూరగాయలను సాగు చేసే రైతులు నష్టపోతున్నామని పలుమార్లు అధికారుల దృష్టికీ తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. పందుల యాజమానులు ప్రత్యేక షెడ్లే ఏర్పాటు చేసుకుని పందులుపెంచుకోవాలని సూచించిన పట్టించుకోవడంలేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పందులు ఇండ్లలోకీ చొరబడి వస్తువులను నిందరవందర చేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్ల చిన్నారులను గాయపరిచిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. పందు సంరక్షణ ప్రత్యేకప్రాంతాల్లో జాగ్రత్తలు పాటిస్తూ పెంపకం చేస్తే బాగుంటుందని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టల్‌లో పందులు లేకుండా చర్యలు చేపట్టాలనివిద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పందులు

# కృత్రిమ మేధతో టాప్ సిఇఓగా..



**సాంకేతిక రంగంలో ఇప్పుడు అమ్మాయిల హవా పెరుగుతోంది. కానీ ఆ ఆలోచనే కష్టమైన సమయంలో ఈ రంగంలోకి అడుగుపెట్టారు వీణా గుండవెల్లి. అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాదు.. కృత్రిమ మేధ (ఎఐ) విభాగంలో ప్రపంచంలోనే టాప్ సిఇఓల్లో ఒకరయ్యారు. ఈ హైదరాబాదీ ప్రయాణాన్ని తెలుసుకుందాం.**

అమ్మ శ్యామల, నాన్న శ్రీరాములు మెకానికల్ ఇంజినీర్. మెదక్‌లోని చిన్న ఊరి నుంచి హైదరాబాద్ వచ్చి హెచ్ఎంటిలో డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. ఆ కాలంలోనే అనేక దేశాలు చుట్టొచ్చారు. నేను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ చేయడానికీ.. టెక్నాలజీలో కొత్త ఉత్పత్తులు అందించాలన్న కోరికకీ ఆయనే స్ఫూర్తి. కాలిఫోర్నియాలో కంప్యూటర్ ఇంజినీరింగ్ చేసి, ప్రముఖ సంస్థల్లో పనిచేశా. సిలికాన్ వ్యాలీలో యాహూ, గూగుల్ ప్రారంభమవుతోంటే నాకూ ఏ స్టార్టప్‌పై ఆసక్తి కలిగింది. అలా 1998లో సోలెక్స్ టెక్నాలజీస్ ప్రారంభించా. అదో డేటా మేనేజ్‌మెంట్ సంస్థ. దానికిప్పుడు డైరెక్టర్‌ని. ప్రతి సంస్థకూ వేలు, లక్షల్లో కస్టమర్లు ఉంటారు. బోలెడన్ని లావాదేవీలు, వాటన్నింటినీ సరి చూసుకోవడం సంస్థలకు పెద్ద తలనొప్పి, దాన్ని సులభతరం చేసేలా 2009లో ఫిన్‌టెక్ సంస్థ 'ఇమాజియా' ప్రారంభించా. ఆటోమేషన్ సేవల కోసమని సిరి, గూగుల్ అసిస్టెంట్‌లా 'జియా'ను రూపొందించాం. ఇది మనుషుల్లా మాట్లాడటం, లావాదేవీలను గుర్తుచేయడం వంటివి చేస్తుంది. దీనికి ఆంత్రప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్, ఇన్నవేటర్, ట్రయల్ బ్రేజర్.. వంటి ఎన్నో అవార్డులు అందుకున్నా. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అత్యుత్తమ సిఇఓల్లో ఒకరిగానూ నిలిచా.

**సమాజం కోసం...** అనుభవం నలుగురికీ సాయపడితేనే సార్థకత. అందుకే సమాజ సేవపైనా దృష్టిపెట్టా. సాయం కోసం అర్థించేవారు కొందరు. సాయం చేయాలనున్నా మార్గం తెలియని వారింకొందరు వీళ్లను అనుసంధానించేలా 'టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్'ను తీసుకొచ్చా. దీని ద్వారా రక్తం అవసరమైనా, ఉన్నత చదువులకు సాయం కావాలన్నా.. చిన్న, పెద్ద ఏ సాయమైనా పొందొచ్చు. చేయొచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించేలా 'టాల్ గివింగ్' పేరిట మొబైల్ అప్లికేషన్‌నూ తీసుకొచ్చాం. వ్యాపారంలో ఒడుదొడుకులు చూసి.. ఓ స్థాయికి చేరే సరికి చాలా అనుభవం వస్తుంది. దాన్ని రాబోయే తరాలకూ అందిస్తేనే ప్రయోజనం. లక్షల ఆలోచనలకు ఊపిరి పోసినట్లు అవుతుందనుకొని 'టాల్‌స్కాట్స్ ఇన్నొవేషన్ ప్రోగ్రామ్' రూపొందించాం. లక్షల ఆలోచనలకు ఊపిరి పోసినట్లు అవుతుందనుకొని 'టాల్‌స్కాట్స్ ఇన్నొవేషన్ ప్రోగ్రామ్' రూపొందించాం. ఈ లీడర్‌షిప్ ప్రోగ్రామ్.. వారి ఆలోచనను బిజినెస్‌గా రూపొందించడానికి అవసరమైన అన్ని విభాగాల్లో సాయం చేస్తుంది. టాప్ ఆలోచనలకు అవార్డులూ ఇస్తాం. యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో ప్రొఫెసర్ల సలహాలతో ఈ ప్రోగ్రామ్ డిజైన్ చేశాం. ఇదీ గ్లోబల్ యూత్ ప్రోగ్రామే. మా వారు సాయి గుండవెల్లి.. సోలెక్స్‌ను నిర్వహిస్తున్నారు. అబ్బాయి తేజ్ కంప్యూటర్స్ చదివి బ్లాక్‌చెయిన్ కంపెనీలో పనిచేస్తూ టచ్ ఎ లైఫ్ బాధ్యతలూ చూసుకుంటున్నారు. అమ్మాయి త్రిష కంప్యూటర్స్ ఇంజినీరింగ్ చదువుతోంది. వ్యాపారమన్నాక ఎన్నో ఎత్తుపల్లాలు! ఫిన్‌టెక్ ఉన్నప్పుడు నిరాశపరచినవారే ఎక్కువ. అయితే కుటుంబం నాకెప్పుడూ అండగా ఉంది. దీనికి తోడు పెరుగుతున్న వ్యాపారాలకు తగ్గట్టుగా లావాదేవీలుండాలన్న ఆలోచనను నమ్మి మొదలుపెట్టా. ఇప్పుడీ స్థాయిలో ఉన్నా. అయితే దీనివెనుక ఎన్నో ఏళ్ల శ్రమ, ఓర్పు అవసరమయ్యాయి. మీరైనా అంతే! నచ్చిన ఆలోచన గురించి లోతుగా తెలుసుకోండి. నిపుణుల సాయం తీసుకోండి. ఒకసారి సబ్జెక్టుపై పట్టిస్తే ఏం చేయాలో మీకే తెలుస్తుంది. మిమ్మల్ని మీరు నమ్మండి. ఆడవాళ్లకు సాధ్యం కాదని ఎవరన్నా వినొద్దు. చేయగలను అనిపించింది. ముందుకెళ్లిపోండి. అప్పుడు ఆటోమేటిక్‌గా దారులూ తెరుచుకుంటాయి. ❑



**మన ముఖానికి అందం తెచ్చే వాటిలో జుట్టు కీలకమైనది. మగాళ్ల కంటే లేడీస్‌కి జుట్టు ఎక్కువగా ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. ఎంత ఎక్కువ జుట్టు ఉంటే ఎంత ఎక్కువ ఆనందం ఉంటుంది. అందువల్ల జుట్టును కాపాడుకోవడం ఎలాగో తెలుసుకుందాం.**

# ఎంతకు చుండ్రు తగ్గట్లేదా?

ఈ భూమిపై మనిషి పుట్టినప్పటి నుంచీ ఉన్న సమస్యల్లో ఒకటి చుండ్రు. తలలో జుట్టు నుంచీ పొడి లాంటిది రాలుతూ ఉంటుంది. అది అప్పుడప్పుడూ దురద కూడా తెప్పిస్తుంది. దాన్ని లైట్ తీసుకుంటే డేంజరే. జుట్టు ఊడిపోవడానికి అది దారితీస్తుంది. ఇంతకీ ఆ చుండ్రు ఎందుకొస్తుందంటే తలలో పేలు ఉండటం వల్లే. ఒక్క పేను ఉన్నా చాలు. అది జుట్టును సర్వనాశనం చేస్తుంది. ఎప్పుడో రాలిపోయే జుట్టును.. ఇప్పుడే రాలిపోయేలా చేస్తుంది. బట్టతల, ఇతర సమస్యలకు దారితీస్తుంది. అంతేకాదు. మన జుట్టులోంచీ ఇతరుల జుట్టులోకి కూడా పేలు ఈజీగా వెళ్లగలవు. వాటికి చెక్ పెట్టేందుకు మనం ఆయుర్వే దాన్ని ఫాలో అవ్వొచ్చు. ఎలాగో తెలుసుకుంది.

**కర్పూరం :** తలలో పేలను తరిమి తరిమి కొట్టేందుకు అద్భుతమైన ప్రయోగం కర్పూరం వాడకం. ఏం చెయ్యాలంటే మీరు వాడే షాంపూలో కాస్త కర్పూరం కూడా కలపండి. అలాగే మీరు వాడే కొబ్బరి నూనెలో కూడా కర్పూరం కలిపి తలకు రాసుకోండి. ఏదో కొత్త పదార్థం దొరికింది అనుకొని పేలు కర్పూరాన్ని తింటాయి. అతే చచ్చిపోతాయి. ఎందుకంటే క్రిములనూ, సూక్ష్మజీవుల్నీ సర్వనాశనం చేయగలిగే శక్తి కర్పూరానికి ఉంది.

**వేప :** ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదంలో తప్పనిసరి ప్రొడక్ట్ ఏదైనా ఉందా అంటే అది వేప అని చెప్పుకోవచ్చు. వేపలో సూక్ష్మజీవుల్ని చంపేసే యాంటీ – ఇన్ఫ్లమేటరీ గుణాలు బోలెడన్ని ఉన్నాయి. వేప నూనె లేదా వేప పేస్ట్ ఏదైనా సేకరించండి. లేదా వేపాకుల్ని గుజ్జులా చేసి పిండితే రసం వస్తుందిగా .. దాన్ని సేకరించుకోండి. దాన్నితలకు బాగా పట్టించండి.ఓ పావు గంట అలా జుట్టును నివారించండి. ఆ తర్వాత చుండ్రుతోపాటూ.. పేలూ పోతాయి. ❑

# ఇంట్లోనే పనీర్ ..

పనీర్‌ని ఇష్టపడని వారు ఎవరుంటారు? తినాలనిపించినప్పుడల్లా.. సూపర్ ఆర్కెట్‌కి పరుగుపెట్టడమే కష్టం.అదే ఇంట్లోనే చేసుకొనే అవకాశం ఉంటే ఇంట్లోనే పనీర్‌ని చేసుకోవడానికి వీలుగా పాత్రలు, వస్త్రాలు వస్తున్నాయి విరిగిన పాలను ఈ పాత్రలో వేసి మూత బిగించేస్తే సరి. అధికం గా ఉన్న నీళ్ల ఆ పాత్రకున్న చిల్లుల నుంచి బయటకు పోయి చక్కని ఆకృతిలో పనీర్ సిద్ధమవుతుంది. పాత్రలే కాదు పనీర్‌లో నీటిని వడకట్టేందుకు బ్లీచ్ చేయని వస్త్రాలు కూడా మార్కెట్‌లో దొరుకుతున్నాయి. ❑



# ఈ విటమిన్లతో అందం

**ముఖం మెరుపులీనాలన్నా.. శరీర చర్మం తళుక్కుమనాలన్నా.. ఈ అయిదు విటమిన్లు నిత్యావసరం అంటున్నారు నిపుణులు వీటిని రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడితే.. అందమైన చర్మం మీ సొంతమని చెబుతున్నాడు.**



**విటమిన్ ఎ :** యాంటీ ఆక్సిడెంట్ గుణాలు నిండుగా ఉండే విటమిన్ ఎ చర్మ కాంతికి దోహదపడు తుంది. ఇందు లోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు చర్మంపై మచ్చలను తగ్గిస్తాయి. సూర్యకిరణాల నుంచి రక్షించే గుణాలు ఇందులో ఉండటంతో సన్ స్క్రీన్ లోషన్స్ తయారీ లోనూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు. పాలు, గుడ్లు, గింజ ధాన్యాలు, ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలను తీసుకుంటే సహజసిద్ధంగా విటమిన్ ఎను పొందొచ్చు.

**విటమిన్ సి...** చర్మం పై అద్భుతాలు చేస్తుంది 'సి'. మచ్చలు, పిగ్మంటేషన్‌ను తగ్గిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి సాగే గుణాన్ని అందించి, ఆరోగ్యంగా మార్చే శక్తి ఇందులో ఉంది. నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లు, కాలీఫ్లవర్, బ్రొకోలీ వంటి కూరగాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. వీటిని రోజూ ఆహారంలో ఉండేలా చూసుకుంటే చాలు. చర్మం మెరుపు లీనుతుంది.

**విటమిన్ డి ..** ఎముకలు బలంగా ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడే 'డి', చర్మాన్నీ.. ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయపుటెండలో సహజసిద్ధంగా లభించే ఇది ముందుగానే వచ్చే వృద్ధాప్యాన్ని దరికి చేరనివ్వదు. ముఖంపై గీతలు, ముడతలను దూరం చేసి, ముఖారవిందాన్ని మెరిసేలా చేస్తుంది. ఎండ కన్నెరగకుండా నాలుగ్గోడల మధ్యే ఉద్యోగం చేసే వారు వైద్యులను సంప్రదించి సప్లిమెంట్స్ తీసుకుంటే చర్మానికి సంబంధించిన అనారోగ్యాలకు దూరంగా ఉండొచ్చు.

**విటమిన్ ఇ ...** చర్మాన్ని తేమగా, మృదువుగా మెరిసేలా చేసే గుణాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. సూర్యకిరణాల ప్రభావం చర్మంపై పడకుండా ఇది సంరక్షిస్తుంది. చర్మాన్ని పొడారకుండా కాపాడుతుంది. వెజిటబుల్ ఆయిల్, ఆకు పచ్చని కూరగాయలు, విత్తనాలు గింజలను ఆహారంలో తీసుకోవడం ద్వారా దీన్ని పొందొచ్చు. మృదువైన చర్మం సొంతమవుతుంది.

**విటమిన్ కె....** బరువు తగ్గినప్పుడు, ప్రసవం తర్వాత ఏర్పడే స్ట్రెచ్ మార్కులు, మచ్చలు, పిగ్మంటేషన్, కంటికింద వలయాలు వంటివాటికి ఇది సహజ ఔషధం లాంటిది. చర్మంపై ఏర్పడే గాయాలు, పుండ్లు, వాపులు వంటి వాటికీ ఇది ఔషధంలా పని చేస్తుంది. మొలకెత్తిన పెసలు, శనగల్లో, అలాగే ఆకుకూరలు, చేప, గుడ్లు వంటివాటిలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. వీటిని దైనందిన ఆహారంలో చేర్చు కుంటే చర్మం ఆరోగ్యవంతంగా మారుతుంది. ❑



# పిల్లలకు తెలుసుకోవాలనే జిజ్ఞాస..

**పిల్లల ప్రశ్నలకు సమాధానం తెలియకపోతే, తెలుసుకొన్న తర్వాతే చెప్పాలంటున్నారు నిపుణులు. అలాగే కొన్ని నమ్మకాలను**

అనుసరించాలంటూ పిల్లలను బలవంతం చేయకూడదు. వీలైతే వాటిలోని శాస్త్రీయతపై అవగాహన కలిగించాలి. చిన్నారులకు కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉంటుంది. తెల్లకాగితం లాంటి వారి మనసులపై ఏది రాస్తే అదే శాశ్వతంగా నిలిచి పోతుంది. వారి సందేహాలకు తెలియదనడానికి మొహమాటపడి తోచింది చెప్పద్దు. పూర్తి సమాచారం తెలుసుకుని చెబుతానని చెప్పడంలో తప్పు కానీ చిన్నతనం కానీ లేవు. కానీ దాన్ని మరవకుండా తెలుసుకొని పిల్లలకు వివరిస్తే చాలు. వారి సందేహం తీరుతుంది. సరైన సమాధానం ఆ చిన్నారి మనసులో పదిలమవుతుంది. అవమానించొద్దు. ఏదైనా అడిగినప్పుడు ఇది కూడా తెలీదా అని చిన్నబుచ్చకూడదు. వెటకారం చేయొద్దు. అలా చేస్తే మరొకసారి ప్రశ్నించడానికి వెనుకడుగేస్తారు. తమకేదీ తెలియదనే ఆలోచన మొదలై, అది న్యూనతకు దారి తీస్తుంది. చిన్నారులతో సంభాషణ ఎప్పుడు ఆరోగ్యకరంగా ఉండాలి. వారిలో ఉత్సాహాన్ని నింపి ప్రతి విషయం తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచాలి. అందుకోసం.. మీరు ఎప్పటికప్పుడు కొత్త అంశాలు, వింతలు, విశేషాలు వంటివి చెబుతూ ఉండాలి. అప్పుడే.. తల్లిదండ్రులు మాట్లాడే ప్రతి మాట గురించీ వారి చిట్టి మెదడు ఆలోచిస్తుంది.

**ఊహాగానాలు..** ఏదైనా వారికి స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పాలి. ఫలానాది మంచి అలవాటు, ఇలాగే చేయాలి అంటూ మూఢ నమ్మకంలా చెప్పి అనుసరించాల్సిందే అని బలవంత పెట్టకూడదు. శాస్త్రీయత జోడించి అవగాహన కలిగించాలి. ప్రయోజనాలనూ వివరించాలి. పెద్ద వాళ్ల ప్రవర్తనే పిల్లలను సరైన మార్గంలో నడిపిస్తుంది. మనం చెప్పిన దాంట్లో నిజం లేదని పిల్లలు తెలుసుకొంటే వేదనకు గురవుతారు. మరోసారి నిజం చెప్పినా నమ్మరు. మరెవరిపైనా నమ్మకం ఉంచరు. అందుకే నిజాల్ని మాత్రమే చెప్పడం మంచిది. ❑

## చెలి చిట్కా

భోజనమయ్యాక పొట్టంతా నిండుగా ఉన్నట్లు అనిపిస్తే ఒక చూయింగ్ గమ్ నమలండి. ఉపశమనాన్ని ఇస్తుంది. ❑



# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేస్తే ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),**
**396, డిబిఆర్ మిల్స్‌రోడ్,**
**లోయర్‌ట్యాంక్‌బండ్,**
**హైదరాబాద్- 500080.**
**మెయిల్ :**
**cheli@vaartha.com**

# వంట త్వరగా పూర్తవ్వాలంటే..

రోజూ చేసే పనే అయినా.. వంట అనగానే నీరసించి పోతాం. 'ఏది తప్పినా ఇది మాత్రం తప్పదు' అంటూ అసహ నానికి గురయ్యే వారూ లేకపోలేదు. అయితే అదో పెద్ద పనిలా భావించకుండా వంట త్వరగా పూర్తి కావాలంటే కొన్ని ప్రాథమిక కిటుకులు తెలిసుండాలంటున్నారు నిపుణులు. తద్వారా సమయం ఆదా అవడతోపాటు శ్రమ తగ్గి కాస్త విశ్రాంతి కూడా దొరుకుతుంది. మరి, ఇంతకీ ఆ కిటుకులేంటో తెలుసుకుందాం..

◆ చపాతీలు అప్పటికప్పుడు చేసుకోవాలంటే పెద్ద పని. అదే మరుసటి రోజుకు సరిపడా చేసుకుందామంటే చల్లారిపోయి తినాలనిపించదు. పైగా గట్టిపడతాయి. కూడా! పోనీ పిండైనా తడిపి పెట్టుకుందామనుకుంటే అది నల్లబడుతుంది. ఇలాంటప్పుడు ఒకేసారి ఎక్కువ మొత్తంలో సెమీ-కుక్డ్ రోటీస్ తయారుచేసి పెట్టుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చపాతీ తయారుచేసుకొని పూర్తిగా కాల్చకుండా ఇరువైపులా పది సెకన్ల పాటు కల్చుకొని గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. వీటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు పూర్తిగా కాల్చుకొని వేడివేడిగా లాగించేయవచ్చు. ఒకవేళ వీటిని ఫ్రిజ్‌లో పెట్టినా గది ఉష్ణోగ్రతకు వచ్చాకే కాల్చుకోవడం మంచిది.

◆ కొత్తిమీర, పుదీనా, మెంతి..వంటివి కట్‌చేసుకొని పెట్టుకునే సమయం ఉండచ్చు.. ఉండకపోవచ్చు! ఇలాంట ప్పుడు.. మట్టి ఉన్నంత వరకు వాటి కాడలు చటిచేసి.. ఓ గ్లాస్ నీటిలో ఆ కాడలు మునిగేలా ఉంచి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. లేదంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెర్బ్ సేవర్స్‌ని కూడా వినియోగించుకో వచ్చు. తద్వారా అవి కొన్ని రోజులపాటు తాజాగా ఉంటాయి.

◆ కొన్ని వంటకాల్ని తయారుచేసే క్రమంలో టొమాటోపై ఉండే తొక్క తొలగిస్తుంటాం. ఈ పని ఈజీగా పూర్తవ్వాలంటే టొమాటోల్ని ముందు పావుగంట పాటు మరిగే నీళ్లలో మేసి.. ఆ తర్వా ఐస్ నీళ్లలో పూర్తిగా చల్లారేంత వరకు వేసి ఉంచితే సరిపోతుంది.



◆ జ్యూసులు, స్మూతీస్ చేసుకోవాలనుకున్న ప్రతిసారీ పండ్లను ముక్కలుగా కట్ చేసుకోవడం కుదరకపోవచ్చు. అందుకే ముందే ఏ పండుకా పండు ముక్కలు చేసుకొని.. వాటిని సెపరేట్‌గా ఫుడ్ బ్యాగ్‌లో వేసి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. అవసరమున్నప్పుడు తాజాగా ఉపాయెగించుకోవచ్చు. ◆. మాంసంతో చేసే కొన్ని రకాల వంటకాల కోసం వాటిని సన్నటి స్లైసుల్లా చేసుకోవడం సహజమే ఈ క్రమంలో ఇవి జారిపోకుండా, చక్కగా కట్ కావాలంటే వాటిని ఓ అరగంట పాటు ఫ్రీజర్‌లో ఉంచితే సరిపోతుంది. ◆ కాస్త ఎక్కువ సేపు ఉడికిన గుడ్లపై పెంకులు తొలగించడం కష్టమే! అలాంటప్పుడు గుడ్లను ఉడికించేటప్పుడే ఆ నీటిలో కొద్ది బేకింగ్ సోడా లేదంటే వెనిగర్ వేస్తే పెంకులు తీయడం సులువతుంది. ◆వారానికి లేదంటే మూడు రోజులకు సరిపడా దోసె/ఇడ్లీ పిండ తయారుచేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటాం. అయితే ఈ మొత్తం పిండిలో ఉప్పు కలపకుండానే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి అప్పుడు అది తాజాగా ఉంటుంది. రోజూ కావాల్సినంత పిండి తీసుకొని తగినంత ఉప్పు ఇతర పదార్థాలు కలుపుకొని ఉపయోగించుకోవాలి. ❑

# జయగురుదత్త..

ఆధ్యాత్మికం

అత్రి, అనసూయలు ఋషి దంపతులు. రూక్ష పర్వతం మీద తపస్సు చేసేవారు. అత్రి ఇంద్రియాలను, మనస్సును నిగ్రహించి తపస్సు చేశాడు. త్రిమూర్తులు ప్రత్యక్షమై వారి కళలతో కుమారుడు పుట్టునట్లు అత్రికి వరమిచ్చారు. అలా జని ్మంచినవాడే దత్తాత్రేయుడు. ఇప్పటి నేపాల్ ప్రాంతంలోని చిత్రకూటం వద్ద 'అనసూయా పహాడ్' అని ఉంది. అత్రి పుత్రునిగా దత్తాత్రేయుడు జని ్మంచినదానికి గుర్తుగా యిప్పటికీ అక్కడ ఒక దత్త చెందిన మందిరముంది. దత్తాత్రేయుడు 'వాతరశన' అను ఋషి సాంప్రదాయానికి చెందినవాడని, మౌనప్రియుడని, పరిశుద్ధ హృదయుడని భాగవతం చెబుతుంది. దత్తాత్రేయుడు ఎక్కువగా కావేరీ లోయలలో తిరుగుతూ, సహ్యాద్రి పర్వతంలో ఆశ్రమాన్ని నెలకొల్పి అక్కడ యోగ నిష్ఠలో నిమగ్నులయ్యారని మార్కాండేయ పురాణం చెబుతుంది. గోరక్షనాథునికి 'అవధూతగీత', 'శ్రీగురుగీత'అను దత్తాత్రేయుడే స్వయంగా బోధించినట్టు స్వామి సమర్ధ రామాదాసు తన 'దాసబోధ'లో వ్రాశారు. ప్రహ్లాదునికి దత్తాత్రేయుడు యోగమునుపదేశించారు. కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయున్ని భక్తితో కొలిచాడు. 'నేనుస్త్రీలోలుడను, నన్నేల కొలుస్తావు' అని దత్తాత్రేయుడు అడిగాడు, అంతేకాక తన శరీరంనుంచి ఒక అగ్ని జ్వాలను పంపి కార్తవీర్యార్జునుని బాహువులు కాలిపోయేట్టు చేశాడు. అయినా కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయుని వీడక భక్తితో సేవించాడు. ఆ భక్తికి మెచ్చి వెయ్యి చేతులను వరంగా అతనికి ఇచ్చాడు దత్తాత్రేయుడు. పరశురామునికి, మదాలస కుమారుడైన అలర్కునికి కూడా జ్ఞాన బోధ చేశాడు దత్తాత్రేయుడు.

దత్తాత్రేయుని లీలలు ఎన్నెనో! యదు మహారాజుకు దిగంబ రుడై దర్శనమిచ్చి జ్ఞానాన్ని బోధించాడు. భక్తుల భక్తిని పరీక్షించటానికి వారి ఎదుట సరస్సులో మునిగి, తర్వాత ఒక వనితను తోడ్కొని మద్యం సేవిస్తూ బయటికి వచ్చాడు. మరొక్కసారి బ్రహ్మణులు రాగా తనపై ఉన్న స్త్రీని ముద్దాడుతూ మద్య, మాంసి, సంగీతాలతో ప్రొద్దుపుచ్చాడు దత్తాత్రేయుడు. ఆయన పతితుడని వారు వెళ్ళి పోయారు. చెదరని భక్తి శ్రద్ధలున్నవారికి అపారకృపను పంచాడు దత్తాత్రేయుడు. లోకమంతా నా గురువు అనిన దత్తాత్రేయుడు లోకానికంతా గురవయ్యాడు. ఆధారాలు : 1. శ్రీగురుచరిత్ర–ఎక్కిన రాలభరద్వాజ 2. పూర్వగాథాలహరి.

- రాచమడుగు శ్రీనివాసులు.

## సొంతగడ్డపై పాక్‌కెప్టెన్‌కు

# తప్పని నిరసన



**ముల్తాన్(పాక్):** నిలకడగా ఆడుతున్న క్రికెటర్లలో పాకిస్థాన్‌క్రికెట్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఒకడు. సెంచరీలపై సెంచరీలు చేస్తూ ఊపుమీదున్న బాబర్‌ను పాకిస్థాన్ ఫ్యాన్స్ విరాట్‌కోహ్లీతో పోలుస్తారు. ఈ కేలండర్ ఇయర్‌లో రెండువేలకుపైగా పరుగులుచేసిన ఆటగాడు బాబర్‌మాత్రమే కావడం గమనార్హం. కాగా ఇంగ్లండ్‌తోజరిగిన రెండో టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ దారుణంగా విఫలం అయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 75 పరుగులుచేసి పాక్ పరువుకాపాడిన బాబర్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం ఒకపరుగుకే ఔట్ అయి నిరాశపరిచాడు. రెండు ఇన్నింగ్స్‌లోనూ ఓలి రాబిన్సన్ బౌలింగ్‌లోనే బాబర్ ఔట్ కావడం గమనార్హం. కీలకమ్యాచ్‌లో బాబర్ విఫలం కావడంతో పాకిస్థాన్ ఫ్యాన్స్ ఆగ్రహంతో రగిలిపోయారు. 18.5 ఓవర్‌లో బాబర్ ఆజమ్ ఔట్ అయి పెవిలియన్‌చేరుతుండగాజింబాబర్, జింబాబర్ అంటూ ఫ్యాన్స్ నినాదాలుచేసారు. ఘంటేకాకింగ్ అంటూ ముల్తాన్‌స్టేడియంలోని ప్రేక్షకులు తమ కెప్టెన్‌ను ఎగతాళిచేసారు. సొంతగడ్డపైనే స్టార్‌క్రికెటర్‌పట్ల ఆగ్రహం వ్యక్తం కావడం అందరినీ విస్మయపరిచింది. పాక్‌క్రికెటర్లు మాజీలు బాబర్ ఆజమ్‌కు అండగా నిలుస్తున్నారు. పాక్‌క్రికెట్‌కు ఆతడు చేసిన సేవలు గుర్తుచేస్తూ ట్వీట్లుపెడుతూ బాబర్‌కు అండగా నిలుస్తున్నారు. దీనితో ఇపుడు బాబర్‌పేరు ట్విట్టర్‌లో ట్రెండ్‌అయింది. ఇంగ్లండ్ అభిమానులుకూడా బాబర్ ఆజమ్‌కు స్టాండింగ్ ఒవేషన్ ఇస్తుండగా పాక్‌ఫ్యాన్స్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం గమనార్హం.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ జోస్ బట్లర్

**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డును ఇంగ్లండ్‌పరిమిత ఓవర్ల కెప్టెన్ జోస్ బట్లర్ ఎగరేసుకుపోయాడు. ఈ అవార్డుకోసం సహచరుడు ఆదిల్‌రషీద్, పాకిస్థాన్ పేసర్ షాహీన్ ఆఫ్రిదిలనుంచి పోటీ ఎదుర్కొన్న జోస్ అత్యధికశాతం ఓటింగ్‌తో ఈ అవార్డును సొంతంచేసుకున్నాడు. అక్టోబరు, నవంబరునెలల్లోజరిగిన టి20 ప్రపంచకప్ 2022లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఇంగ్లండ్‌ను జగజ్జేతగా నిలిపిన బట్లర్ తొలిసారి ఈ ఐసిసి అవార్డును అందుకున్నాడు. వరల్డ్‌కప్ సెమీస్‌లో టీమిండియాపై ఆడిన మెరుపు ఇన్నింగ్స్‌ను 49 బంతుల్లో 80 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఐసిసి ఇదే పరిగణనలోనికి తీసుకుని జోస్‌ను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికచేసింది. మరోవైపు ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ ఫిమేల్ అవార్డును పాకిస్థాన్ ఓపెనర్ సిద్రా అమీన్ గెలుచుకుంది. అమీన్ నవంబరులో ఐర్లాండ్‌లోజరిగిన వన్డేసిరీస్‌లో విశేషంగా రాణించి అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డుకు సెప్టెంబరు, అక్టోబరునెలల్లోకూడా పాకిస్థాన్ ఆటగాళ్లు ఎంపికకావడం విశేషం. సెప్టెంబరులో పాక్ ఓపెనింగ్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ ఈ అవార్డును గెలుచుకోగా అక్టోబరులో పాక్ మహిళాక్రికెటర్ నిదా ధార్ ఈ అవార్డు సాధించింది.

## వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో

# ఫైనల్‌కు చేరేది ఆ నాలుగుజట్లే




**న్యూఢిల్లీ:** ముల్తాన్ టెస్టులో ఓటమితో వచ్చే ఏడాదిజరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కు అర్హత సాధించే ఛాన్స్‌ను పాకిస్థాన్ నష్టపోయింది. మరోవైపు బంగ్లాదేశ్‌తో టెస్ట్‌సిరీస్ ఆ తర్వాత సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్‌ద్వారా భారత్ తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌ప్రారంభానికిముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరే ఛాన్స్ పాకిస్థాన్‌కు ఉండేది. కానీ వరుసగా రెండు టెస్టుల్లో ఓటమి పాలవడంతో ఆజట్టు అవకాశాలు మూసుకుపోయాయి. కరాచిలో చివరిటెస్ట్ ఆడాల్సి ఉన్నప్పటికీ ఇప్పటకే టెస్ట్ సిరీస్ కోల్పోయిన పాక్ డబ్ల్యుటిసి ఫైనల్‌రేసునుంచి కూడా నిష్క్రమించింది ఇప్పటికే ఇంగ్లండ్‌కూడా ఈ రేసునుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. డబ్ల్యుటిసి ఫైనల్‌రేసులో ఆస్ట్రేలియా ముందువరుసలో ఉంది. వెస్టిండీస్‌తోజరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో 2:0తేడాతో గెలిచిన ఆసీస్ ఈనెల 17నుంచి దక్షిణాఫ్రికాతో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చిలో భారత గడ్డపై నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తలపడుతుంది. డబ్ల్యుటిసి ఫైనల్ ఛాన్స్ పాక్ చేజార్చుకోడంతో ఇపుడు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్‌లు మాత్రమే రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియా ఇంకా ఏడు టెస్టులు ఆడాల్సి ఉండగా అందులో మూడు మ్యాచ్‌లు గెలిస్తేచాలు ఫైనల్ చేరుకుంటుంది. రెండు టెస్టులు గెలిచి ఒకటి డ్రాగా ముగించినప్పటికీ ఆ జట్టుఫైనల్ చేరుతుంది. దక్షిణాఫ్రికా ఇంకా ఐదు టెస్టులు ఆడాలి. మూడు విజయాలుసాధిస్తే ఫైనల్‌చేరేఛాన్స్ ఉంటుంది. 2021లోభారత్‌ను 2:1తేడాతోఓడించిన దక్షిణాఫ్రికా న్యూజిలాండ్‌తోసిరీస్‌ను 1:1తో సమంచేసింది. బంగ్లాదేశ్‌పై 2:0తేడాతో విక్టరీసాధించింది. కానీ ఇంగ్లండ్‌చేతిలో ఓటమిపాలయింది దక్షిణాఫ్రికా డిసెంబరుజనవరి నెలల్లో ఆస్ట్రేలియా గడ్డమీద మూడు టెస్టులు ఆడనుండగా ఫిబ్రవరి మార్చినెలల్లో వెస్టిండీస్‌తో సొంతగడ్డపై రెండు టెస్టులు ఆడనుంది. శ్రీలంక ఫైనల్‌కు అర్హత సాధించడమనేది వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్‌లో న్యూజిలాండ్‌లో ఆడే రెండు టెస్టులసిరీస్ ఫలితం మీద ఆధారపడి ఉంటుంది. కివీస్‌పై 2:0తేడాతో గెలిస్తే ఆజట్టుఫైనల్‌రేసులో ఉంటుంది. ఇక భారత్ విషయానికి వస్తే గత ఏడాది దక్షిణాఫ్రికా ఇంగ్లండ్‌చేతుల్లో ఓటమి పాలవడం రెండోసారి వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌చేరే అవకాశాలను ప్రభావితంచేసింది. భారత్ ఈనెల 14నుంచి బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో తలపడుతుంది. భారత్ మరో ఆరుటెస్టులు ఆడాల్సి ఉండగా ఐదు టెస్టుల్లో గెలిస్తే ఫైనల్‌చేరే ఛాన్స్ వస్తుంది.




# రిషబ్‌పంత్ ఇక డౌటే!

**న్యూఢిల్లీ:** భావికెప్టెన్‌గా వార్తల్లో నిలిచి అనతికాలంలోనే భారత క్రికెటర్‌కు దక్కనంత హైప్ సాధించి చివరకు కెరీర్ చరమాంకానికి చేరున్న రిషబ్‌పంత్‌ను త్వరలోనే జట్టునుంచి తప్పించనున్నారన్న వాదన వస్తోంది. తాజాగా పంత్‌ను బంగ్లాదేశ్‌తో టెస్ట్‌సిరీస్‌లో వైస్‌కెప్టెన్సీనుంచి తప్పించడం ఈప్రచారానికి బలంచేకూరుస్తోంది. బంగ్లాతో వన్డేసిరీస్‌కు పంత్ ఫిట్‌గానే ఉన్నా గాయం నెపంతో బిసిసిఐ కావాలనే పంత్‌ను పక్కకుపెట్టిందన్న ప్రచారంకూడా జరుగుతుంది. ప్రస్తుతం పంత్‌ను వైస్‌కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించిన బిసిసిఐ ముందుముందు ఆతడిని జట్టులోనుంచి పూర్తిగా తొలగిస్తుందని క్రికెట్‌వర్గాల్లో జోరుగా టాక్‌నడుస్తోంది. బంగ్లాతో చివరి వన్డేవరకూ పంత్‌కు సంజూశాంసన్‌నుంచి మాత్రమే పోటీ ఉండేది. బంగ్లాతో మూడో వన్డేలో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్ మెరుపుడబుల్‌సెంచరీతో చెలరేగి పంత్‌కూసాలు కదిలించాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో సంజూ, ఇషాన్‌లనుంచి ముప్పుఎదుర్కొంటున్న పంత్ తనకు మంచి ట్రాక్‌రికార్డుకలిగిన టెస్ట్‌ల్లోసైతం తనస్థానం ప్రమాదంలో పడేసుకున్నాడు.

# నువ్వేనాకు ఆల్‌టైమ్‌గ్రేట్ ఛాంపియన్

## రొనాల్డోపై కోహ్లీ ఉద్వేగభరిత ట్వీట్

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్2022నుంచి పోర్చుగల్ నిష్క్రమించిన నేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ భావోద్వేగానికి గురయ్యాడు. తన ఆరాధ్య ప్లేయర్‌క్రిస్టియానో రొనాల్డో ప్రపంచకప్ ల ఏకుండానే కెరీరహుగించాల్సి రావడంపై ట్విట్టర్‌లో స్పందించాడు. టైటిల్ గెలవకపోయినా రోనాల్డోయే తన ఆల్‌టైమ్‌గ్రేట్‌ఛాంపియన్ అని అన్నాడు. ఈ టైటిళ్లు ఆటగాళ్ల గొప్పతనాన్ని, ఘనతలను తగ్గించలేవని అన్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లో పసికూన మొరాకోపై 1:0తో బలమైన పోర్చుగల్‌కు చెక్‌పెట్టి సెమీస్‌కు దూసుకుపోయింది. ఈఓటమితో ఖంగుతిన్న రొనాల్డో కన్నీటిపర్యంతమయ్యాడు. కెరీర్‌లో చివరివరల్డ్‌కప్ ఆడిన రొనాల్డోప్రపంచకప్‌టైటిల్ ముద్దాడాలన్న కలను నెరవేర్చుకోలేకపోయాడు. రొనాల్డో కన్నీరుపెట్టడం ప్రపంచవ్యాప్తంగా ఆతని ఫ్యాన్స్‌ను కలవరపరిచింది. వెక్కివెక్కి ఏడ్చిన రొనాల్డోను చూసినవారు తట్టుకోలేకపోయారు. ఆతనికి మద్దతుగా సోషల్‌మీడియా పోస్టులు పెట్టారు. ఈ క్రమంలోనే రొనాల్డోను తన రోల్‌మోడల్‌గా భావించే కోహ్లీ కూడా సోషల్‌మీడియాలో ఉద్వేగంగా స్పందించారు. ఏటైటిల్ నీవిలువను తగ్గించలేదు. క్రీడల్లో నువ్వుసాధించిన ఘనతలు చెరపలేదు. క్రీభాభిమానులపై ఉన్న నీప్రభావం ఏ ట్రోఫీ కూడా వివరించలేదు. నీ ఆటతో మమ్మల్ని అలరించడమే నీకు దేవుడిచ్చిన గొప్పవరం. నువ్వే నా ఆల్‌టైమ్‌గ్రేట్ చాంపియన్ అంటూ ట్వీట్ చేసాడు.






**ముంబయి:** డివైపాటిల్ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతోజరిగిన రెండో టి20లో భారత అమ్మాయిలు అదరగొట్టారు. స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ టైగా

# సూపర్ ఓవర్‌లో భారత్ విక్టరీ

## రెండో టి20లో ఆస్ట్రేలియా బోల్తా

ముగియగా సూపర్ ఓవర్‌లో భారత్ విజయం సాధించింది. దీనితో ఐదు టి20ల సిరీస్‌ను 1:1తో సమంచేసింది. ఈ మ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 187 పరుగులుచేసింది. కెప్టెన్ హీలీ 25 పరుగులుచేయగా మూనీ 54 బంతుల్లో 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. తహిల్లా మెక్‌గ్రాట్ 51 బంతుల్లో 70 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి అర్ధశతకాలతో రాణించారు. మూనీ, మెక్‌గ్రాత్ రెండో వికెట్‌కు అజేయంగా 158 పరుగులుజోడించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్ స్మృతి మందన్నా 49 బంతుల్లో 79 పరుగులుచేసింది.

షెఫాలీవర్మ 23 బంతుల్లో 34, తొలివికెట్‌కు 8.4 ఓవర్లలో 76 పరుగులజోడించి మంచి బోణీ ఇచ్చారు. హ్మాన్‌ప్రీత్‌కౌర్ 21 పర్వాలేదనిపించగా రిచాఘోష్ 13 బంతుల్లో 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. దేవికావైద్య ఐదు బంతుల్లో 11 పరుగులుచేసి దూకుడుగా ఆడటంతో టీమిండియాకూడా 20 ఓవర్లలో ఐదు వికెట్లునష్టపోయి 187 పరుగులుచేసింది. దీనితో మ్యాచ్ టైగా ముగిసింది. సూపర్ ఓవర్లో రిచాఘోష్, స్మృతి మంధన్నా బరిలోకి రాగా తొలి బంతికి సిక్స్‌బాదిన రీచా తర్వాతి బంతికి ఔటైంది. మూడోబంతికి హర్మన్‌ప్రీత్‌కౌర్ సింగిల్ తీయడంతో తొలిమూడు డబంతుల్లో ఏడుపరుగులే వచ్చాయి. తర్వాత వరుసగా నాలుగు, ఆరు బాదిన మందన్నా చివరి బంతికి మూడు పరుగులుతీయడంతో భారత్ ఒక వికెట్‌నష్టానికి 20 పరుగులుచేసింది. బదులుగా ఆస్ట్రేలియా ఒక వికెట్‌నష్టపోయి 16 పరుగులుమాత్రమేచేయడంతో టీమిండియా విజయం సాధించింది. బ్యాటింగ్‌లో అదరగొట్టిన స్మృతి మందన్నాకు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. ఈమ్యాచ్‌లో బౌలర్లు రాణించినా ఫీల్డింగ్ తప్పులతో భారత అఅమ్మాయిలు ఎక్కువ పరుగులు ఇచ్చారు. ఫీల్డింగ్‌లో మెరుగుపడాలని మ్యాచ్ తర్వాత కౌర్ వెల్లడించింది. మ్యాచ్‌తర్వాత స్మృతి మంధాన మాట్లాడుతూ 25 బంతుల్లో 45 పరుగులుచేయాల్సివస్తే గెలుస్తామని ఏడాదిక్రితం అనుకోలేదన్నది. కానీ ఏడాదిలో భారత మహిళల క్రికెట్ ఎంతోమెరుగైందన్న మందన్నా జట్టులోరీచా దీప్తిశర్మ, దేవికా వైద్యల్లాటి దూకుడుగా ఆడే ఆటగాళ్లున్నారని తెలిపింది. భారత్ ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ వీక్షించేందుకు స్టేడియంలోకి ఉచితంగా ప్రేక్షకులను అనుమతిస్తుండటంతో తొలి టి20 మ్యాచ్‌కు 25 వేలమంది రాగా రెండో టి20కి 47వేలమంది వచ్చారు.

# మార్కెట్లోకి నానో ఎలక్ట్రిక్ కారు!

**ముంబై, డిసెంబరు 12:** భారత ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా కలల కారు నానో గురించి మనందరికి తెలిసిందే. 2008లో రూ.లక్ష రూపాయల ధరతో కారును సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకు రావడం అప్పట్లో సంచలనంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత చౌకైన కారు కూడా ఇదే కావడం విశేషం. అయితే ప్రస్తుతం ఈ కారు మనుగడలో లేదు. 2018 నుంచి టాటా మోటార్స్ కంపెనీ తయారీని కూడా నిలిపివేసింది. ఈ క్రమంలోనే టాటా కంపెనీ నానో మార్కెట్లోకి తీసుకువచ్చిన దాదాపు 14 యేళ్ల తర్వాత ఇప్పుడు సరికొత్త ఫీచర్లతో అందుబాటులోకి రానుందని, అది కూడా ఎలక్ట్రిక్ మోడల్స్ విడుదల చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. టాటా కంపెనీ, ఎలక్ట్రిక్ మోడల్ టాటా నానో కార్లను మార్కెట్లోకి విడుదల చేస్తుందని మార్కెట్ వార్గలు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడంతో పాటు డిమాండ్



ఉన్న నేపథ్యంలో నానోను ఈ సారి ఎలక్ట్రిక్ వెర్షన్‌లో తీసుకొచ్చేందుకు టాటా గ్రూప్ ప్రణాళిక చేస్తోంది. టాటా మోటార్స్ డ్రీమ్ ఆటోమొబైల్ ప్రాజెక్ట్ అయిన టాటా నానో, అప్‌డేట్ ఫీచర్లు, డిజైన్ మార్పు మార్కెట్లోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. 2025 నాటికి మార్కెట్‌లో 10 రకాల ఫీచర్లతో టాటా నానోలను విడుదల చేయడమే లక్ష్యంతో కంపెనీ ముందు కెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే 2025 నాటికి భారతదేశంలో నానో మరో శకం ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. మార్కెట్లో పెరుగుతున్న ఎలక్ట్రిక్ కార్ల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని, టాటా గ్రూప్ సన్నాహాలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

# నిలకడగా బులియన్ మార్కెట్

**ముంబై, డిసెంబర్ 12:** బులియన్ మార్కెట్లో ఇటీవల బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా పెరుగుతున్న పసిడి, వెండి ధరలకు బ్రేక్ పడింది. సోమవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఒక్కోసారి రేట్లు పెరిగితే, మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,900గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.54,450గా ఉంది. దేశీయంగా కిలో వెండి ధర రూ.68,100గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,050, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,590 ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.49,900, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,440లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.50,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,150గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,440గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,490గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,440గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,440గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,900లుగా ఉండగా 24 కారెట్ల ధర రూ.54,440గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర బంగారం ధర రూ.49,900లుగా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.54,440గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.68,100గా ఉంది. ముంబైలో కిలో వెండి ధర రూ.68,100, చెన్నైలో కిలో వెండి ధర రూ.73వేలు, బెంగళూరులో రూ.73వేలు, హైదరాబాద్‌లో కిలై వెండి ధర రూ.73వేలు, విజయవాడలో 73వేల రూపాయలు, విశాఖపట్నంలో 73వేల రూపాయలుగా కొనసాగుతోంది.



# గూగుల్ క్రోమ్‌లో కొత్త ఫీచర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** గూగుల్ క్రోమ్ ఒక కొత్త ఫీచర్ తీసుకొచ్చింది. ఇకపై క్రోమ్ బ్రౌజర్ నుంచి సైట్లను సందర్శించే సమయంలో పాస్‌వర్డ్ ఇవ్వాల్సిన అవసరం లేకపోవడమే ఈ కొత్త సదుపాయం. ఇందుకు వీలుగా గూగుల్ పాస్ కీస్‌ను ప్రవేశపెట్టింది. పాస్ కీ అన్నది ప్రతి యూజర్‌కు ప్రత్యేకమైన ఐడెంటిటీతో కూడుకుని ఉంటుంది. ఇవి వ్యక్తిగత కంప్యూటర్లు, ఫోన్లు లేదా యుఎస్ బీ సెక్యూరిటీ డివైజ్‌లలోనే స్టోర్ అవుతాయి. అంటే ఆన్‌లైన్‌లో ఎక్కడా స్టోర్ కావు. పాస్‌కీస్ ఇలా స్టోర్ అవ్వడం వల్ల ఇక ఆ తర్వాత నుంచి వివిధ వెబ్‌సైట్లు, యాప్‌లలో పాస్‌వర్డ్ అవసరం లేకుండా లాగిన్ అయిపోవచ్చు. దీంతో ప్రతీ పోర్టల్‌కు సంబంధించి యూజర్ పాస్‌వర్డ్లను గుర్తుపెట్టుకోవాల్సిన ఇబ్బంది తప్పిపోతుంది. పాస్ వర్డ్ అన్నది ఒక వ్యక్తికి సంబంధించిన గుర్తింపును ధ్రువీకరించేందుకు, అనధికారికంగా



డేటాను మరొకరు పొందకుండా అడ్డుకునేందుకు ఉపయోగపడుతుంది. పాస్‌వర్డ్ మరొకరికి తెలిస్తే నష్టం జరుగుతుంది. కానీ పాస్ కీస్ మరొకరికి తెలిసే అవకాశం ఉండదు. సర్వర్ బ్రీచ్ అయినకానీ, ఈ పాస్ కీస్ లీక్‌కావు. ఫిషింగ్ దాడుల నుంచి యూజర్లకు రక్షణ ఉంటుందని గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పెట్టింది. ఫింగర్ ప్రింట్ సెన్సార్, ప్యాటర్న్, పిన్ ద్వారా మనం ఫోన్‌లో లాగిన అయినట్లుగా, పాస్ కీస్ సాయంతో ఆన్‌లైన్ పోర్టళ్లలో లాగిన్ అయ్యేందుకు వీలుంటుంది. గూగుల్ క్రోమ్‌లో ఆండ్రాయిడ్, విండోస్ 11, మ్యాక్ ఓఎస్ యూజర్లకు పాస్ కీస్ అందుబాటులో ఉన్నాయి.

# షార్ట్‌లిస్ట్‌లో 7 గ్లోబల్ కంపెనీలు

**ముంబై, డిసెంబరు 12:** బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలపై నియంత్రణను మరింత పకడ్బందీగా అమలుచేసే దిశగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా భారీ డేటాబేస్‌ను విశ్లేషించేందుకు, పర్యవేక్షణకు కృత్రిమ మేథ, మెషిన్‌లెర్నింగ్‌ను వినియోగించుకునే క్రమంలో ఏడు అంతర్జాతీయ కన్సల్టెన్సీలను షార్ట్‌లిస్ట్ చేసింది. ప్రైస్‌వాటర్‌హౌస్ కూపర్స్, మెకిన్సే, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ తదితర సంస్థలు వీటిలో ఉన్నాయి. కన్సల్టెంట్ల నియామకం కోసం ఈ యేడాది సెప్టెంబరులో ఆర్‌బిఐ ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలను ఆహ్వానించింది. స్క్రూటినీ అనంతరం ప్రస్తుతం కొన్నింటిని షార్ట్‌లిస్ట్ చేసింది. బ్యాంకింగ్ రంగ పరిధిలోని




సంస్థల ఆర్థిక స్థితిగతులు, అసెట్ క్వాలిటీ, లిక్విడిటీ తదితర అంశాలను ఆర్‌బిఐ పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే కొన్ని అంశాల్లో ఎఐ, ఎంఎల్‌ను ఉపయోగిస్తోంది. వీటి వినియోగాన్ని మరింతగా విస్తరించేందుకు తాజా ప్రక్రియ చేపట్టింది.

# బ్యాంకు ఆఫ్ బరోడా వడ్డీరేట్ల పెంపు

**ముంబై, డిసెంబరు 12:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటు పెంచడంతో చాలా బ్యాంకులు తమ గృహ రుణాలతో సహా అన్ని రకాల రుణాల వడ్డీరేట్లను పెంచాయి. ఈ క్రమంలో ఇప్పుడు బ్యాంకు ఆఫ్ బరోడా తన ఎంసిఎల్‌ఆర్‌ను పెంచింది. అంటే మార్జిన్ కాస్ట్ ఆఫ్ ఫండ్ బేస్ట్ లెండింగ్ రేట్ పెంచింది. ఈ కొత్త పెంపు తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా ఇప్పుడు ఓవర్‌నైట్ పదవీకాలానికి 7.25 శాతానికి బదులుగా 7.5శాతం వడ్డీని వసూలు చేస్తుంది. అదే సమయంలో ఒక నెల కాలవ్యవధికి వడ్డీని 7.70 శాతం నుంచి 7.95శాతానికి పెంచారు. ఇది కాకుండా, మూడు నెలల కాలవ్యవధిలో ఎంసిఎల్‌ఆర్ 7.75శాతం నుంచి 8.05శాతానికి పెరిగింది. 6 నెలల కాలవ్యవధి గురించి మాట్లాడితే, ఎంసిఎల్‌ఆర్ 7.90శాతం నుంచి 8.15శాతానికి పెంచబడింది. ఒక సంవత్సరం కాలవ్యవధిపై రుణ వడ్డీ 8.05శాతం నుంచి 8.5శాతానికి పెరిగింది. ఎంసిఎల్‌ఆర్ లేదా మార్జిన్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు అనేది బ్యాంకులు కస్టమర్‌కి ఇచ్చే కనీస వడ్డీ. దీనిని 2016లో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టింది. ఇది బ్యాంకులు పోటీ, పాదర్శక వడ్డీరేటుతో రుణాలు ఇవ్వడానికి అంతర్గత వడ్డీరేటు, తద్వారా ఏ బ్యాంకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వదు. ఏదైనా బ్యాంకు ఎంసిఎల్‌ఆర్‌ని పెంచినట్లయితే, రుణంపై వడ్డీరేటు పెరుగుతుంది.




# వాణిజ్యం

## పేటీఎం ప్లాన్‌కు మరో షాక్

**ముంబై, డిసెంబర్ 12:** దేశంలో బిజెపి ప్రభుత్వం నోట్ల డీమానిటైజేషన్ ప్రక్రియను ప్రారంభించడంతో డిజిటల్ చెల్లింపులు ఊపందుకున్నాయి. ఇదే సరైన సమయంగా భావించిన చాలా కంపెనీలు తమ వ్యాపారాలను ప్రారంభించాయి. అప్పుడు పేటిఎం కంపెనీకి సువర్ణ యుగం ప్రారంభమైంది. కానీ ఇప్పుడు దీనిని నమ్మి పెట్టుబడులు పెట్టిన వారి పరిస్థితి అయోమయంలో పడింది. దేశంలో అతిపెద్ద డిజిటల్‌చెల్లింపులదారుగా ఉన్న పేటిఎం షేర్లు మార్కెట్లోకి వచ్చినప్పటి నుంచే చతికిలపడ్డాయి. దీంతో కంపెనీ పడిపోతున్న తన షేర్లను తానే తిరిగి కొనాలని యోచిస్తోంది. అయితేదీనికి ఒక చిక్కుఉంది. అదేంటంటే ఏదైనా కంపెనీ ఐపిఒ ద్వారా ఇన్వెస్టర్ల నుంచి సేకరించిన నిధులను మళ్లీ తన షేర్లను కొనుగోలు చేసేందుకు వినియోగించడం కుదరదు. ఇది నియమాలకు పూర్తిగా వ్యతిరేకమని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ నివేదిక ప్రకారం దాని దగ్గర రూ.9,182 కోట్ల లిక్విడిటీ కలిగిఉంది. ఇవి కంపెనీ దగ్గర అదనంగా ఉన్ననిధులు. వీటికే తన షేర్ల బైబ్యాక్ కార్యక్రమానికి వినియోగించాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. ఇది ఇన్వెస్టర్లకు కూడా లాభదాయకంగా ఉంటుందని మేనేజ్‌మెంట్ విశ్వసిస్తున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటిఎం పేర్కొంది. అయితే ఏ కంపెనీ అయినా ఐటిఒ ద్వారా వచ్చిన మొత్తాన్ని షేర్ బైబ్యాక్ కోసం ఉపయోగించకుండా నిబంధనలు నిరోధిస్తాయని వర్గాలు తెలిపారు. పేటిఎం గతేడాది నవంబర్‌లో ఐపిఒద్వారా రూ.18,300 కోట్లు సమీకరించింది. అయితే మార్కెట్ ప్రతికూలతతో పాటు, గ్లోబల్ టెక్ అమ్మకాల మధ్య 2022 సంవత్సరంలో పేటిఎం కంపెనీ షేర్ల విలువ దాదాపు 60 శాతం క్షీణించింది. దీంతో వేల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి అయింది. కంపెనీ లాభదాయకత, పోటీతత్వం, మార్కెటింగ్ ఉద్యోగుల స్టాక్ ఆప్షన్ ప్లాన్ వంటి ఆర్థిక అంశాల చుట్టూ అనేక ప్రశ్నలు తిరుగుతున్నాయి. ఐపిఒ సమయంలో రూ.2,150గా ఉన్న పేటిఎం షేర్ ధర ప్రస్తుతం ఎన్ఎస్ఇలో రూ.539.60 వద్ద ఉంది. అంటే దాదాపుగా 70 శాతం షేర్ ధర క్షీణించింది. సెప్టెంబరు 2023 చివరి నాటికి కంపెనీ లాభదాయకతను సాధిస్తుందని రెండవ త్రైమాసిక ఫలితాల్లో మళ్లీ పునరుద్ఘాటించింది. ఆదాయం 76శాతం పెరగడం, నష్టాలు త్రైమాసికంలో 11 శాతం తగ్గటంపై కంపెనీ ఆశాజనకంగా ఉంది. 2021-22లో పేటిఎంరూ.2,325కోట్లుగా నమోదైంది. అయితే పేటిఎం రుణాల వ్యాపారం చాలా వేగంగా పెరుగుతోంది. మూడవ త్రైమాసికం మొదటి రెండు నెలల్లో లోన్ వితరణ యేడాది ప్రాతిపదికన 374 శాతం పెరగడం కూడా ఇదే సూచిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.